A-000101

15490

15490

# THE ANDHRA PRAEESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT.

*Sixth day of Fifth Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 2nd August, 1965.

The House met at Half Past Eight of the Clock.

(*Mr. Speaker in the Chair*)

## ORAL ANSWERS TO QUESTIONS

### MANPOWER TARGET

101—

*248 (6079) Q.—*Sri S. Vemayya* [Put by Sri V. Visweswara Rao]:— Will hon. the Chief Minister be pleased to state :

(*a*) what is the target fixed for the utilisation of Manpower in our State during the III Plan period ; and

(*b*) the extent to which the target has been achieved during the first four years of the plan ?

[The Minister for Law deputised the Chief Minister and answered the questions] *Sri P. V. Narasimha Rao* :— (*a*) In the Third Plan, it was proposed to create 10.79 lakhs additional jobs.

(*b*) The recent studies conducted by the Planning Department reveal that about 6.15 lakhs jobs were created in the first four years of the Third Plan.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—10లక్షల 79 వేల ఉద్యోగాలు చూపాలని ఉంటే ఆరు లక్షల మందికి మాత్రమే చూపించారని మంత్రిగారు చెప్పారు. చాలా short fall కనిపిస్తున్నది, కారణం చెబుతారా ? ప్రభుత్వం forecast చేయలేక పోయినదా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—10 లక్షల 79 వేలు అనేది for the whole plan. నాలుగు సంవత్సరాలలోను 6.15 లక్షలు అయినది. మరొక సంవత్సరం

ఉన్నది, ఇప్పుడు overall estimate ప్రకారం 8 లక్షల 79 వేలు jobs create చేయగలమని over all plan target కు రెండులక్షలు తగ్గుతుంది అని అనుకుంటున్నాము. కారణం ఏమిటి అని అడిగారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద 9 లక్షల ఎకరాలు ప్రణాళికా కాలంలో సాగుకువస్తాయని ఇదివరకు భావించడం జరిగింది. వ్యవసాయ రంగంలో మూడు లక్షలపై చిలుకు additional employment వస్తుందని అప్పుడు ఎస్టిమేటు చేయడం జరిగింది. తొమ్మిది లక్షలు ఎకరాలు సాగుకు వచ్చే పరిస్థితి ఇప్పుడు కనపడడం లేదు, అగ్రికల్చరు సెక్టరులో కొంత short fall వస్తుందని ఇప్పుడు అనుకుంటున్నారు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు):—రాష్ట్రంలో ఉండే నిరుద్యోగుల సంఖ్యతో పోలిస్తే ఏశాతం ఉంటుంది?

Sri P. V. Narasimha Rao:—Percentage to the total unemployed-the percentage figure is not with me. These are absolute figures.

శ్రీ ఎమ్. లక్ష్మణస్వామి (కంకిపాడు):—ఇందులో educated unemployed కూడా ఉన్నారా? కృష్ణాజిల్లా పరిషత్తుకు ఈ మధ్య 250 సెకండరీ గ్రేడు ఖాళీలకు వెయ్యి అప్లికేషన్లు వచ్చాయి. వారికి jobs చూపించే ప్రయత్నం ఉన్నదా?

Sri P. V. Narasimha Rao.—The question pertains to the additional jobs that were supposed to be provided under the plan. Percentages and other things, particularly in the Zilla Parshads and other bodies.,...దానిని గురించి వేరే ప్రశ్న వేయవలసిఉంటుంది. State plan లో ఎంత వరకు చేసారనేదానికి చెప్పాను.

శ్రీ ఎన్. ప్రసాదరావు (ఖమ్మం) :—మంత్రిగారు దానిని unemployed కు jobs ఇచ్చే ప్రశ్నగా మార్చారు. ప్రశ్నలో "What is the target fixed for the utilisation of man-power" అని ఉంది, రాష్ట్రంలో ఉన్న man-power ను ఏరూపంలో ఎంత వరకు ఉపయోగించడానికి నిర్ణయించారని అడిగారు, ప్లాన్ ప్రకారం జరిగిన తరువాత కూడా మొత్తం man-power లో lag ఎంత ఉంటుందో తెలియజేస్తారా?

Sri P. V. Narasimha Rao.—The answer has been only given with this understanding that the number of additional jobs were asked for. Utilisation of manpower గురించి ఇతర స్కీములు, వాటి వివరాలు కావలిసి ఉంటుంది అనుకుంటాను. I agree, Sir. That answer that I have received from the Department is not complete. If it is required I can furnish the answer in a day or two.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద మూడు లక్షలు jobs వస్తాయని అనుకున్నామన్నారు. ఈ figures వేసేటప్పుడు వ్యవసాయ రంగాన్ని లెక్కలలోనికి తీసుకుంటున్నారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—తీసుకున్నారు, అందులో short fall వస్తుందనే అనుకుంటున్నారు.

Sri P. V. Narasimha Rao.—Anyway, regarding the utilisation of man power which includes so many other aspects, as I have just submitted, the answer appears to be inexhaustive. If you permit me, Sir, I will supplement it.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) :—Industrial sector లో ఎంత target fix చేసారు? అందులో ఎంత వరకు achieve చేసారు?

Mr. Speaker.—Hon. Member has to put a separate question.

శ్రీ పి. వి. నరసింహారావు :— అగ్రికల్చర్ సెక్టరు పోతే మిగిలినదంతా industrial sector కు సంబంధించినదే. 3.79 లక్షలలో ఒకలక్ష అగ్రికల్చర్ సెక్టరుకు పోతే 2.79 లక్షలు is for the industrial and other sectors. Industrial sector లో కూడా constructional and non-constructional ఉంది. సెంట్రల్ ప్రాజెక్టుల్లో కూడా ఉన్నవి. Developmental and non-developmental ఉన్నది.

*Sri Pillalamarri Venkateswarlu* :—All the details may be given.

శ్రీ పి. వి. నరసింహారావు :— వీటన్నిటిని సేకరించడం కష్టం, individual గా కష్టం అవుతుంది. ప్లాన్ మొదట వేసినపుడు employment ఏ calculation క్రింద ప్లాన్ చేస్తాముంటే—plan expenditure ను బట్టి ఇంత employment దొరుకుతుందని అంచనా వేశారు. It has been clearly stated that under each different sub-head, it will be difficult to get figures just at present.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన utilisation of rural man power స్కీము క్రింద ఎంత absorb చేసారో చెప్పగలరా?

శ్రీ పి. వి. నరసింహారావు :— అదే చెప్పాను. In that respect itself, the answer is inexhaustive. ఆ aspect answer లోనే లేదు. నిన్న Sunday ఉంది. నిన్ననే నాకు ఈ జవాబులు వచ్చాయి. Of course, that is by way of personal explanation.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— Officiating Chief Minister గారికి sufficient information గవర్నమెంటు ఇవ్వలేదా?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఎవరికి అయినా ప్రస్తుతానికి ఉన్నది ఇదే.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Officiating Chief Minister అన్నది ఒప్పుకున్నారన్నమాట. మూడవ ప్లాన్ వేసినపుడు Manpower Committee వేసారు. Details ఇచ్చారు. ప్రత్యేకంగా ఇంతకు ముందున్న వారు, తరువాత రావలసిన వారు లిస్టు ఇచ్చారు. దాని ప్రకారం ఎందువల్ల అందుకోలేక పోయినారు?

*Sri P. V. Narasimha Rao* :—Utilisation of man-power is a special scheme—utilisation of rural man-power. That does not exhaust all the possibility of giving jobs. In fact, apart from that scheme, there are so many other schemes, particularly industrialisation in which more jobs were sought to be created. Therefore, the total number, as I have just

submitted—the break-up is not available at the moment. Perhaps, it will be difficult at this time to get the break-up. Utilization of rural man power అనేది special scheme.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు):— ఇందులో రెండు పాయింట్లు కావాలి. Manpower అంటున్నారు. Does it include woman power also? మూడవ ప్లాన్ టార్గెట్ ఇదివరకు 305 కోట్లు అనుకున్నాము, ఇప్పుడు 550 కోట్లు ఖర్చుచేస్తున్నాం అంటున్నారు. In view of that huge amount, can the short-fall be made up. Can't it be estimated ?

*Sri P. V. Narasimha Rao*:— That may be answered only at the end of the plan, because what the expenditure in the last year of the plan is going to be, we do not know. We have planned for a larger amount and only at the end of the plan when the entire assessment of the plan is made we can find out for this target also or the deficiency in the target has been made up and if so, to what extent. As for the inclusion of the word 'woman-power', the answer is 'Yes'.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల):— ప్లాన్ వేసుకోవడంలో ఎంత capital expenditure పెడితే ఎంత employment వస్తుందని అనుకున్నారు ? ఆ అంకెలున్నాయా ?

శ్రీ పి. వి. నరసింహారావు:— లేవు. Industrial sector లో ఒక standard, agriculture sector లో ఒక standard ఉన్నది. ఆ ప్రకారమే ఇది తయారుచేశారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— పరిశ్రమలలో పనిచేసేవారిని ప్రయివేటు ఇండస్ట్రీస్‌లో కూడా employment exchange ద్వారానే తీసుకుంటున్నారా? Public sector లోనే కాకుండా private sector లో కూడా refer చేస్తున్నారా?

శ్రీ పి. వి. నరసింహారావు:— Private Sector గురించి చెప్పడం కష్టం. వారు Employment Exchanges ద్వారానే చేసుకుంటున్నారని ఖచ్చితంగా చెప్పడం కష్టం. Publice Sector లో Government jobs వరకు తప్పకుండా చెప్పడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ):–మంత్రిగారు చెబుతూ agriculture లో ఒక standard ఉంది. Industry లో ఒక standard ఉంది అన్నారు. ఆ standard ఏమిటో తెలవిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు:— అదే లేదని చెప్పాను. వివరాలు లేవు గాని ప్లానింగులో first principle ఒక మనిషికి employment యివ్వాలంటే ఇన్ని రూపాయలు capital outlay కావాలని ఉదాహరణకు ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్‌లో 400 రూపాయలతో ఒక మనిషికి job యివ్వవచ్చునని ఉంది. అదే హెవీ ఇండస్ట్రీస్‌లో అయితే ఒక job కొరకు 500 రూపాయలు కావాలని లెక్కలు వేయడం జరిగింది. అందుకోసం—It varies from sector to sector and field to field.

*Sri P. Subbayya* (Yerragondapalem): What are the various schemes that have been adopted to utilise man-power and woman-power and what are the funds that are allotted to utilise the man-power and woman power schemes ?

*Sri P.V. Narasimha Rao* :—Apart from other schemes, in the field of expansion of agriculture, a specialised programme of utilising surpuls manpower that is available in rural areas was drawn up and is being implemented by the Panchayat Samithis and Zilla Parishads. Under that scheme, certain special works, roads, etc. are there.

రోడ్లు అవన్నీ వేయడం జరిగింది. ఫలితాలు దానిద్వారా ఎంత జరిగింది అనేదాని గురించి it is too early to say. It is too early to say. Only after some time it can be said, because plans are still under execution.

STEEL BALLOT BOXES

102—

*29 (3599) Q.—*Sri J. Vengal Rao* [Put by Sri A. Vasudeva Rao (Huzurnagar)]:—Will hon. the Chief Minister be pleased to state:

(*a*) whether it is a fact that the Allwyn Steel ballot boxes in the State have been sold at the rate of 63 nP. each to a company in Hyderabad under the G.O. Ms. No. 939, dated 26-8-1963 ;

(*b*) the rate at which the Government had purchased each ballot box from the Allwyn company; and

(*c*) whether the said ballot boxes were sold through auction, if not, the reasons therefor ?

*Sri P.V. Narasimha Rao* :—(*a*) It is a fact that the Allwyn Steel ballot boxes available in the State have been sold to a private Company Messrs. S.H.K. & Indutries, Hyderabad, at a rate of 63 P. per box in the twin cities of Hyderabad and Secunderabad and at 61 p. per box in other centres of the state.

(*b*) The rate at which the Government had purchased each ballot box in 1951 is Rs. 5.19 P. only.

(*c*) The boxes were sold by calling tenders by the Central Stores Purchase Department.

*Sri A. Sarveswara Rao* :—Are the ballot boxes much tampered in the previous elections that they are impossible of being used, and disposed of in such a way ?

*Sri P. V. Narasimha Rao* :—They were found to be defective and the Election Commission has said that these should be discarded, sold out and Godrej boxes should be purchased from Bihar and Orissa.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— Defective అనేదానికి కారణం అంతా deteriorate అయిపోవడం వల్లకాదు. Ballot paper అక్కడ కాగితం పెట్టి

నట్లయితే పైకి లాగేయడానికి వీలైన defects వచ్చాయి loose వల్ల. అంతేగాని box లో deterioration ఏమీలేదు. 5 రూపాయల చిల్లర ఖరీదైనది 63 నయాపైసలకు అమ్మారంటే tenders పిలిచారన్నారు. ఏ పేపర్సులో పబ్లిషు చేశారు? ఎంతమంది టెండరర్సు వచ్చారు?

శ్రీ పి. వి. నరసింహారావు:— నేను deterioration అనలేదు. Defective అనే చెప్పాను. అసలు construction లోనే defect ఉంది కనుక మొదటికే మోసం వచ్చింది. అందుకని ఏమాత్రం వాడడానికి వీలులేదు వెంటనే అమ్మేయవలసినదిగా చెప్పడంవల్ల అమ్మడం జరిగింది. ఇద్దరి టెండర్స్ వచ్చాయి— S. H. K. Industries కు రు. 1,24,444 లు అమ్మినారు.

*Mr. Speaker:*— What was the kind of publicity given in calling for tenders?

*Sri P. V. Narasimha Rao:*— The general procedure that is adopted by the Department—Central Stores Purchase Department—was adopted in this case also. There were two tenderers for Rs. 1,24,000 and Rs. 1,08,000. ఒకాయన రు. 1,24,000 లు యిస్తానన్నారు, ఒకాయన రు. 1,08,000 లు యిస్తానంటే రు. 1,24,0000 టెండరును accept చేయడం జరిగింది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—జనరల్ పద్ధతి అని చెప్పారు. ఏమి పద్ధతో, అది చెప్పండి.

శ్రీ పి. వి. నరసింహారావు:— అమ్మబోతున్నామని టెండర్సు యివ్వవలసినదని పత్రికలలో యిస్తారు. ఏ పత్రికలకు యిచ్చింది వివరాలులేవు. But the procedure as laid down by the Central Stores Purchase Department was adopted.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— సరే. ఏ పత్రికలో వేశారు ఎప్పుడు వేశారు అ భోగట్టా తరవాతనైనా ఈ సెషనులోగా యివ్వండి.

శ్రీ పి. వి. నరసింహారావు:— అలాగే.

*Sri V. Ramachandra Rao (Medchal)*:—Were the boxes found so defective as to affect the election prospects of candidates?

*Sri P. V. Narasimha Rao*:—That was what was apprehended by the Election Commission, and they said that these boxes should not be used for election.

*Sri V. Ramachandra Rao*:—Is it a mere case of apprehension?

*Sri P. V. Narasimha Rao*:—They were first manufactured in 1951. It was found later on that the boxes could be tampered with one way or the other, although it could be done by experts in that line only. Anyway, we were advised that these boxes should not be used and they should be disposed of.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, ప్రభుత్వం పద్ధతిప్రకారమే చేశారన్నారు. గవర్నమెంటు స్టోర్సు డిస్పోజు చేసేటప్పుడు ఎట్లా చేస్తారు? రూల్సు ఏమయినా ఉన్నాయా? అవికూడా తెలియపరుస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు:— తప్పకుండా తెలియపరుస్తాం.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):— వాటిని మైనరు రిపేర్సు చేస్తే పనికివస్తాయేమో ఆల్విను మెటల్ వర్క్సుని కన్సల్టుచేసి use లో పెట్టే విషయం పరిశీలిస్తారా?

శ్రీ పి.వి. నరసింహారావు:— అదంతా పరిశీలించిన తరువాత, అధ్యక్షా!— it has taken about three years— బాగుచేయడానికి వీలవుతుందా లేదా అని పరిశీలించిన తరువాత బాగుచేయడానికి వీలులేదని అమ్మవలసినదని క్రొత్తవి కొనవలసినదని Government of India వారు చెప్పారు. నష్టం 50 % వారు కూడా భరిస్తామని ఖచ్చితంగా చెప్పారు. మనకు ఉపయోగం కావని చెప్పడం వల్ల అమ్మడం జరిగింది.

శ్రీ టి. నరసింహారెడ్డి (జమ్మలమడుగు):— ఆ defect ను ఎప్పుడు కనుక్కున్నారు? ఆ boxes తో ఎన్ని ఎలక్షన్లు జరిగాయి? ఎలక్షన్లు ఫలితాలు తారుమారు ఎన్నింటిలో అయినవి?

శ్రీ పి. వి. నరసింహారావు:— ఈ boxes మూడు ఎలక్షన్లలో యింతవరకు పనికి వచ్చినవి. మొట్టమొదటిసారి అవి అమ్మవలసినవని చెప్పడం 1963 లో జరిగింది. 1963 నుంచి పరిస్థితి అట్లానే ఉంది. అమ్మాలని నిర్ణయం జరిగింది. ఇక ముందు వచ్చే ఎలక్షన్సులో use చేసే పరిస్థితిలేదు. అయితే వాటివల్ల ఎలక్షన్ల ఫలితాలు తారుమారు అయినవని చెప్పడానికి ఆస్కారం ప్రభుత్వానికి కనిపించడంలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— తారుమారైన సంగతి ఎలక్షన్ల ఉదాహరణలున్నాయి. నాకు తెలుసును. కొన్ని చోట్ల ballot boxes వల్ల జరిగింది. 63 పైసలకు అయిదు రూపాయల చిల్లరకు మధ్యఉన్న difference ను, ఆల్విన్ కంపెనీ యొక్క defective construction కారణంగా ఆ కంపెనీ నుండి recover చేయడానికి యత్నం చేశారా?

శ్రీ పి. వి. నరసింహారావు:— అది ఏమీచేసినట్లులేదు. వారికి మనం అప్పుడు యిచ్చిన specification ప్రకారం చేశారుకదా. That aspect I am not aware of, Sir.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— Specification ప్రకారం లేదన్నమాట నిశ్చయం. అందులో పెట్టిన కాగితం నొక్కుకుని ఉండాలి. కాని తీసివేయడానికి వీలుగా ఉంది. Tamper కాకుండా ఉందోలేదో తెలియడంలేదు. అందులో పెట్టిన కాగితం చిరిగిపోకుండా పెట్టె విడిపోతున్నది defective construction వల్ల. అందుచేత difference in cost ఆల్విన్ కంపెనీవద్ద నుంచి recover చేయడం గురించి యిప్పుడైనా ఆలోచిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు:—ఆలోచిస్తాం.

Sri *V.* Ramachander Rao:—Did the Election Commission know about the defect in the ballot boxes only after 1962 General Elections?

Sri P. V. Narasimha Rao:—I think so. It was not found out before that. The Election commission found it out only after 1962.

శ్రీ వంకా సత్యనారాయణ:—అధ్యక్షా, జనగాంలో జరిగిన ఎలక్షనులో కమ్యూనిస్టు వోట్లు కాంగ్రెసు వోట్లుగా లెక్కపెట్టిన తరువాత ఇది ప్రభుత్వ దృష్టికి తెచ్చారా ?

శ్రీ పి. వి. నరసింహారావు:— అదేమీలేదు, ఏదో particular inci:lent తరువాత జరిగింది అనుకోవడం, దేనినిచూసి చెప్పారో తెలియదు ఎలక్షను కమిషను వారు 1962 లో చెప్పడం జరిగింది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—ఇద్దరే టెండర్సు వచ్చారన్నారు. రెండింటిమధ్య difference చాలా తక్కువగా ఉందని చెప్పారు. ఇద్దరే వచ్చినప్పుడు తిరిగి టెండర్సు call for చేశారా ?

శ్రీ పి. వి. నరసింహారావు:—లేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—ఎందువల్ల చేయలేదు. అయిదు రూపాయల చిల్లర విలువగల దానికి 63 పైసలు వచ్చింది. అంత తక్కువ వస్తుందని తెలిసిన responsibl: officer ఎందుకు తిరిగి టెండర్సు పిలువలేదూ ?

శ్రీ పి. వి. నరసింహారావు:—అవసరం అనుకోలేదు. ఉన్నపరిస్థితులలో defective boxes కి అంతకంటె ఎక్కువరాదని అనుకున్నారు. 20 వేల difference ఉంది. కాబట్టి ఎక్కువ ఉన్న వారిని పిలిచారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అంత difference ఉన్నప్పటికీ టెండర్సు పిలిచేబాధ్యతను నెరవేర్చనందున ఆ ఆఫీసరు మీద చర్య తీసుకుని investigation జరుపుతారా ?

శ్రీ పి. వి. నరసింహారావు:—ఇందులో నెరవేర్చనది కనిపించటంలేదు. టెండర్సు పిలిచారు. రెండువచ్చాయి. Difference ఉంది. lowerదానిని తీసుకోలేదు. higher tender తీసుకున్నారు. ఏ పత్రికలో ప్రచురించారని proceduce గురించి శ్రీ విశ్వనాథం గారు అడిగిన భోగట్టా యివ్వడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (రామన్నపేట) :—అధ్యక్షా, defect వుంది కాబట్టి తక్కువకు టెండరు వచ్చింది అమ్మాము అని చెప్పారు. Technical గా defect వుండవచ్చు. రు 5–19 పైసలకు కొని 63 పైసలకు అమ్మారు ఎంత second hand వస్తువయినప్పటికి సగముఖరీదు వస్తుంది. ఇంత తక్కువ ధరకు ఎందుకు అమ్మవలసివచ్చింది.

*Sri P. V. Narsihma Rao* :—At the time these boxes were manufactured, the maximum life of those boxes was estimated to be twenty years. They were manufactured in 1950 for the elections of 1951–52

ఇప్పటికి 15 సంవత్సరాలు దాటిపోయింది ఆ life ప్రకారము చూసినప్పటికి 8 పాళ్లు దాటిపోయింది. ఇప్పుడు రు. 5.లకు 61 పైసలకు చాల భేదము వుంది. అందులో ఎంతో తేడా వుందని సందేహించడానికి అవకాశము లేదు. 20 సం॥ రాల life లో 15 సం॥రాలు దాటిపోయిన తరువాత మొదటికే ఇవి defective గా వున్నవని తెలుసుకొన్న తరువాత మరేమీ unconscionableగా కన్పించడము లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—అధ్యక్షా, స్టీలు బాక్సులకు 20 సం॥రాలే life time అని నేను వినడము ఇదే ప్రథమము. డిపార్టుమెంటు వారు వ్రాసియిచ్చిన జవాబులను మంత్రిగారు swallow చేయకూడదు. What is the scrap value of iorn in 1963. ఈ రెండు కూడ వారిచ్చే స్టేటుమెంటులో వ్రాయిస్తారా?

శ్రీ పి. వి. నరసింహా రావు:—రేకు, దాని durability మీద ఆధారపడి వుంటుంది. స్టీలు అంటే ఎల్లకాలము వుండేది అనికాదు. The box has to be used as a box. Scrap value అనేది వేరు. We have not sold it for scrap.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం) :—అధ్యక్షా, ఎప్పుడైతే పనికి రాదని అనుకొన్నామో, దానిని దుక్క ఇనుము క్రింద పరిగణించి టెండరు చేయాలి. ఈ box కి రు 5/—లకు, 68 పైసలకు తేడావస్తున్నదని చెప్పడము భావ్యము కాదేమో?

శ్రీ పి. వి. నరసింహారావు:—అదే నేనుకూడ మనవిచేశాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా, ఈ defect 1958 లో కనుగొనబడినదని మంత్రిగారు చెప్పారు. కనుగొన్న తరువాత పంచాయతీ ఎన్నికలు జరిగినవి. దానికి ఎందుకు ఉపయోగించబడినది?

శ్రీ పి. వి. నరసింహారావు :—Replace చేయడమంటే. కొన్నివేల boxes తెప్పించడము అవి మనదగ్గర defective అయినప్పటికి వున్నవి. గాద్రెజ్ వారి నుంచి తెప్పించాలంటే బీహారుకు వ్రాస్తే వారువెంటనే ఇన్నివేల boxes supply చేసే స్థితిలోవున్నాము అని చెప్పలేదు. అదితెప్పించడానికి కొంతకాలము పట్టినది. ఇప్పటివరకు రాలేదు. వారితో price గురించి correspondence నడుస్తోంది. ఒరిస్సావారు రు 2.30 పైసలకు quote చేశారు. అంతకన్న తక్కువకు ఇవ్వము అన్నారు. కొత్తగా తీసుకొనబోయే manufacturers తో correspondence నడుస్తోంది. ఈ లోపల ఈ boxes బాగుచేయడానికి, ఈ defect ను తీసివేయడానికి పరిశీలించడం జరిగింది. ఇవన్నీ బహుముఖంగా జరుగుతూవచ్చింది. ఈ లోపల ఎన్నికలు వచ్చినవి. వచ్చినపుడు ఈ boxes use చేయడం జరిగింది.

శ్రీ జి. సి. వెంకన్న:—అధ్యక్షా, ఇద్దరినుంచి టెండర్సువచ్చినవి. వాటిలో ఎక్కువ ఏదయితే వారికి యిచ్చామని చెప్పారో దానిలో మనముకొన్న రేటుకు, అమ్మేరేటుకు చాలా తేడా కన్పించినపుడు సాధారణముగా సమితులలోను, జిల్లా పరిషత్తులలోను రెండవసారి టెండర్సు పిలుస్తున్నప్పుడు గవర్నమెంటు లెవెల్ లో

మరల టెండర్సు call for చేయకపోవడమువల్ల అనుమానముగా వుంది. ఈ విషయములో enquiry conduct చేయిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు:—ఇంతకన్న ముందు ఒకటి జరిగింది. The Director of Commerce and Industries and all the Collectors were consulted for the disposal of these boxes and on the inability expressed by them—మాదగ్గర ఎవరూ కొనేవారులేరని చెప్పినతరువాతనే C. S. P.D. కి వ్రాయడం జరిగింది. అందువల్ల ఇందులో అనుమానాస్పదముగా వున్నట్లు కనిపించడం లేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :— అధ్యక్షా, ఒరిస్సాలో రు 2/-ల పై చిల్లర box ఖరీదు అయినప్పుడు ఇక్కడ రు 5/-ల పైన ఆల్విన్ మెటల్ వర్క్సుకు ఇచ్చారు. దానిని పరిశీలించారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— అది ఎట్లా పరిశీలిస్తాను అధ్యక్షా, That is a transaction which was completed 15 years ago. ఇది 1950లోనో, 1951 లోనో జరిగింది అప్పుడు ఇండియాలో ఎవరూ manufacturers లేరు. ఆ పరిస్థితులలో ఆల్విన్ మెటల్ వర్క్సు-They were the pioneers in the field for so many things like bus bodies etc. బొంబాయివారు ఇక్కడకు వచ్చి చేయించుకొన్నారు. ఇప్పుడు చాలమంది manufacturers వచ్చారు. పోటీగా డబ్బు తక్కువ తీసుకొని supply చేయడానికి సిద్ధముగావున్నారు. ఆ పరిస్థితులకు 1965 పరిస్థితులకు పోలికచేసి ఇప్పటి సందేహాన్ని 15 సంవత్సరాలవెనుక ప్రొజక్టు చేయడము fair గా కన్పించడములేదు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :— అధ్యక్షా, S.H.K. Industries అన్నారు. వీరు ఎవరు? ఇతర కేంద్రాలలో 61 పైసలకు అమ్మాముఅని చెప్పారు. ఆ కేంద్రాలు ఏమిటి ? ఆ కొన్నవారు ఎవరు?

శ్రీ పి. వి. నరసింహారావు :—ప్రతి తాలూకాలోను ఈ బాలట్ బాక్సులు వున్నవి. హైదరాబాదు, సికింద్రాబాదులో వున్నవి 63 పైసల చొప్పున ఇస్తాము. తక్కిన boxes తాలూకాలనుంచి వారే collect చేసుకోవలసి వుంటుందని, collection charges వుంటాయి కాబట్టి 2 పైసల తగ్గించి 61 పైసల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగింది. వీరు ఎవరో, దీని ప్రొప్రయిటర్సు ఎవరో వివరాలు లేవు S.H.K. industries, హైదరాబాదు అని వుంది.

శ్రీ టి వి. యస్. చలపతిరావు (విజయవాడ—సౌత్) :— అధ్యక్షా, Ballot boxes ముఖ్యమైనవి కనుక auction చేసేదానికంటె పనికిరానపుడు destroy చేసే విషయమాలోచిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఎలక్షను పర్పస్‌కి నిజముగా పనికిరావు. కాని వీటిని తీసుకొన్న కంపెనీవారు దేనికి వాడుకోవాలని తీసుకొన్నారో, వారు మాత్రము election కి వాడతారనే పరిస్థితి ఏమీలేదు. ఇంకేమైనా ఉద్దేశ్యాలకు వారు వాడదలచుకొంటే మనము వారినివద్దనే అవసరం కన్పించదు.

శ్రీ టి. బాలకృష్ణయ్య (సత్యవేడు) :—అధ్యక్షా, ఈ ballot boxes ఎన్ని కొన్నారు ? ఎన్ని అమ్మారు? వచ్చే మునిసిపల్ ఎన్నికలకు ballot boxes వున్నవా? లేక తెప్పించుకోవలసివుందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఇప్పుడున్నవి అమ్మడానికి నిర్ణయమై పోయినది. ఇందులో 2 రకాలైన ballot boxes వున్నవి. 2 అంగుళాల slit వున్నవి, 2½ అంగుళాల slit వున్నవి. 2 అంగుళాల slit వున్న ballot boxes దాదాపు అన్నీ తీసుకోనడం జరిగింది ఇంకా కొన్నివందల ballot boxes తీసుకోవలసి వున్నారు. 2½ అంగుళాల slit వున్నవి ఇంతవరకు వారికి ఇవ్వడం జరగలేదు. ఏది ఎలావున్నా, వచ్చే మునిసిపల్ ఎన్నికలు ballot boxes లేవు అని ఆపడం జరగదు అని హామీ ఇస్తున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— అధ్యక్షా, విశ్వనాథంగారు అడిగినట్లు ఈ టెండర్సు call for చేసేనాటికి boxes scrap value ఎంత వుంటుంది? అది scrap గా అమ్మితే మంచిదేమో ఇప్పటికైనా estimate చేస్తారా ?

Sri P. V. Narasimha Rao. —The scrap value was not estimated on that date or on any date.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—అధ్యక్షా, కొన్ని అమ్మవలసిన boxes మనకు వున్నవి. ఈ నాడయినా ఆ పని చేసినట్లయితే ముందు అమ్మబోయే boxes కి ఉపయోగపడుతుంది. ఆలోచిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇప్పుడున్న boxes కి ఒకే లాట్‌లో జరిగింది. అమ్మడానికి మనదగ్గర ఇంక boxes లేవు. కొనబోయేవి defective గా వుంటే చెప్పలేము. But there are no boxs left for selling to any other person or for disposing of in any other manner.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, waste paper basket ఖరీదు ఇంతకన్న ఎక్కువగానే వుంటున్నది. 63 పైసలకు వారికి దానముచేసే బదులు waste paper basket గా ఉపయోగిస్తే ప్రభుత్వానికి కొంత డబ్బు మిగులుతుందేమో ఆలోచిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఈ కంట్రాక్టు అయిపోయింది. వారు తీసుకొంటున్నారు. ఇప్పుడు ఏమి వేరే అభిప్రాయాలు ఆ ballot boxes గురించి వచ్చినా వాటిని అమలుచేసే పరిస్థితి వుండదు.

### PROMOTION OF ATTENDERS

103—

*89 (4783) *Q.—Sri P. V. Krishna Reddy (Nandikotkur)* :—Will hon. the Chief Minister be pleased to state:

(*a*) what are the qualifications prescribed for promotion of Attenders as Lower Division Clerks in the Departments of Secretariat;

(*b*) whether the rules prescribing the qualifications have been observed strictly in promoting the attenders;

(c) if not, why not, and whether a list of candidates together with their qualifications who have been promoted relaxing the rules be placed on the Table of the House; and

(d) whether such promotions have been given in all Departments and if not why?

*Sri P. V. Narasimha Rao*:—(a) The qualifications prescribed for the appointment of Attenders as Lower Division Clerks in the Departments of Secretariat are possession of the minimum general educational qualifications prescribed in the schedule to the general rules for State and Subordinate Services and a minimum satisfactory service of 5 years.

(b) Rules have been strictly followed in all the Departments wherever Attenders have been appointed as Lower Division Clerks on regular basis except in Law, Finance and Planning Departments;

(c) The concerned Secretary of the Department taking into consideration the merits of the individual cases relaxed the rules under the powers vested in him under General Rule 48. The following are the candidates in whose favour the rule relating to qualification was relaxed.

(1) *Planning Department*:—Sri Rasheed Khan — Failed H.S.C. but possessing more than 5 years service as Attender.

(2) *Law Department*:—Sri Gaffoor Baig —S. S. L. C. failed but having 10 years service as attender.

(3) *Finance Department*: 1. Sri Peddiraju.—Passed S. S. L. C. but did not obtain marks prescribed in the schedule to General Rules, but he possesses 5 years service as Attender.

2. Sri Mohammad Ibrahim Khan.—Passed H. S. C. but did not obtain marks prescribed in the schedule to General Rules but possesses 5 years of service as Attender.

These are the 4 cases in which rules were relaxed.

(d) Each Department in the Secretariat is a separate unit for purposes of appointment to the posts of Lower Division Clerks. The Deputy Secretary, incharge of Establishment is the appointing authority in the concerned Department. Powers have been vested in Secretaries to Government to relax rules to the posts of Lower Division Clerks under General Rule 48. In some Departments the appointing authorities have considered that there are no suitable and qualified attenders for appointment as lower Division clerks in relaxation of rules. In some other Departments the requests of some unqualified attenders for appointment as Lower Division Clerks were granted and some of them are being considered. In some Departments the appointing authority exercised his discretion in deserving cases and made appointments in relaxation of rules.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—చివరలో యూనిఫారమ్ సిస్టమ్ ఫాలో కాలేదని చెప్పారు. యూనిఫారమ్ సిస్టమ్ ఫాలో కావాలని రూల్స్ లేవా? ఇక రెండవది, నాలుగు పేర్లు చదివారు. నా ఇన్ఫర్మేషన్ ప్రకారం మూడవ ఫారమ్ ఫాస్ అయినవాడు మూడు సంవత్సరాల సర్వీసువున్న వాడిని హోమ్ డిపార్టుమెంటులో ఆవిధంగా చేశారు. మరొకరు మూడవ ఫారమ్ పాస్ అయి 8 సంవత్సరములు సర్వీసులో వున్నవానిని ఎల్. డి. సి. గా వేశారు. పైనాన్సులో మూడవ ఫారమ్ ఫాస్ అయి 6 సంవత్సరముల సర్వీసు వున్న వానిని చేశారు. రెవెన్యూ డిపార్టుమెంటులో మూడవ ఫారం పాస్ అయిన వారిని చేశారు. క్వాలిఫికేషన్ అడిగితే షెడ్యూల్ లో వ్రాసివుందన్నారు. ఆ క్వాలిఫికేషన్ ఏమిటో చెప్పగలరా?

*Sri P. V. Narasimha Rao* :—Passing of S. S. L. C. with eligibility for College course. That is the minimum qualification. టెంపొరరి ఎప్పాయింట్ మెంట్స్ జరుగుతున్నట్లున్నాయి. దాని లిస్టు నాదగ్గర వుంది. విశ్వనాథంగారు చెప్పిన పేర్లు దానిలో వున్నాయనుకొంటాను. టెంపొరరిగా 7, 8 జరిగినట్లు వున్నాయి. I have got that list also where less than these qualifications were also considered.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—రూల్ 48 క్రింద రిలాక్స్ చేయటానికి, డిస్క్రిషన్ ఉపయోగించటానికి లిమిట్స్ వున్నాయా? మూడవ ఫారం పాస్ అయిన వారిని ఎల్. డి. సి. గా వేసి తరువాత నోటింగ్ బాగాలేదు, స్టాండర్డు లేవంటారా లేక దానికి లిమిట్ వుండాలా?

శ్రీ పి. వి. నరసింహారావు:—టెంపొరరి ఎప్పాయింట్ మెంట్స్ విషయంలో ఇవి వర్తించవు. అయినా డిస్‌ప్రపోర్షినేట్ డిస్క్రెషన్స్ ఉపయోగించినట్లు జరిగితే—I have no objection to go through them once again and review them.

*Sri P. Venkata Krishna Reddy* :—I would like to know whether the candidates appointed can be continued indefinitely and, if so, what are the reasons why the Public Service Commission should not be informed about these appointments.

*Sri P. V. Narasimha Raa* :—I do not think there is any need to inform the Public Service Commission. This discretion is given to the departmental Secretaries and I have no information regarding the Public Service Commission being apprised of the matter.

శ్రీ డి. బాలకృష్ణ:—ఎటెండర్సునుంచి ఎల్. డి. సి. లుగా ప్రమోషన్ ఇచ్చేటప్పుడు డిస్క్రెషన్ ఉపయోగించడంలో కొన్ని అవకతవకలు వస్తున్నవి కనుక రూల్స్ రిలాక్స్‌చేసి ఎటెండర్సు ఎల్. డి. సి. లు కావాలంటే సర్వీస్ కమీషన్ ఎగ్జామినేషన్ పాస్ కావాలని ప్రభుత్వం నిర్ణయిస్తుందా?

శ్రీ పి. వి. నరసింహారావు:—క్వాలిఫికేషన్ వుండేవారితోపాటు తీసుకోడానికి అవకాశం వుంది. సర్విస్ కమీషన్‌ద్వారాకూడా తీసుకోవచ్చు. థర్డ్ క్లాస్, ఫోర్త్ క్లాస్ చదివినవారు ఎల్. డి. సి. అయితే నోటింగ్ మొదలైనవాటి విషయంలోకూడా ఇబ్బంది వచ్చే పరిస్థితి లేకపోలేదు. కాని అటువంటి

ఎక్స్‌ట్రీమ్ కేసు వున్నట్లు నాకు అనిపించలేదు. లిస్టు చూస్తే ఫర్దర్‌గా చెప్ప డానికి వీలుంది. Here the question is in what cases the existing rules were relaxed in favour of the incumbents and why?

శ్రీ పి. సుబ్బయ్య :—హోమ్ డిపార్టుమెంటులో థర్డ్ ఫారం క్వాలిఫికేషన్ వున్నవారిని ఎల్. డి. సి. లుగా వేశారు. ఎనిమిది కేసులు వున్నాయి. చాలా సంవత్సరాలనుండి పని చేస్తున్నవారు ఉన్నారు కాబట్టి అటువంటి వారికి ఎగ్జెమ్షన్ ఇచ్చి పర్మనెంట్ బేసిస్‌మీద వేసుకొనే ప్రిన్సిపల్ అంగీకరిస్తారా?

*Sri P.V. NarasimhaRao:*-Each Department i, treated as a separate unit for these appointments. Based upon the consideration as to what extent the Departmental Secretary is prepared to use the discretion they are bound to vary from Department to Department.

శ్రీ పి. వెంకట కృష్ణారెడ్డి :—ఈ ప్రమోషన్సు విషయంలో ఒక్క జి. ఎ. డి. లో తప్ప మిగిలిన అన్ని డిపార్టుమెంటులో రిలాక్స్ చేశారు. కనుక జి. ఎ. డి. కి కూడ ఇది వర్తింప జేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—రూల్సు రిలాక్స్ చేయవలసిందని ఏ డిపార్టుమెంటుకు చెప్పటం జరగలేదు. మీకు కావాలంటే చేయటానికి అధికారం వుందని చెప్పాము. రూల్ 48 క్రింద చేశారు. మూడు డిపార్టుమెంటులు ఫైనాన్సు, ప్లానింగ్, ఇంకోటి చదివాను. క్వాలిఫైడ్‌వారు లేరని కొన్ని డిపార్టుమెంటులు చెప్పటం జరిగింది. There are others in whose favour the rules can be relaed. There are bound to be rel sations.

## ALLOTMENT OF HOUSES BY THE HOUSING BOARD

104—

*454 (4280) Q.—*Sarvasri P. Rajagopala Naidu (Tavanampalle), V. Visweswara, Rao A. Serveswara Rao, and Sri V. Satyanarayana* :—Will hon. the Chief Minister be pleased to state :

(*a*) whether there is any basis for the allotment of houses to the individuals by the Housing Board on hire-purchase basis ;

(*b*) whether it is a fact that officials are not given priority in the allotment of houses by the Housing Board ;

(*c*) whether the Government is aware that in the matter of allotment of houses by the Housing Board there are cases where more than one house is allotted to a single family in the name of the different persons in the same family ; and

(*d*) if so, the steps taken to avert it ?

*Sri P.V. Narasimha Rao.*—(*a*) Regulations have been framed by the Housing Board for allotment of houses to the applicants on hire purchase system both under Low Income Group Housing and Middle Income Group Housing Schemes.

(*b*) The regulations do not provide for any priority being given to the officials in the allotment of houses.

(*c*) The Board is not allotting houses to an applicant if it is known that the applicant's wife/her husband or minor child has already been allotted a house.

(*d*) Does not arise.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—ఆఫీషియల్స్‌కు ఇచ్చేటప్పుడు ప్రెయారిటీ లేదన్నారు. భార్యకు కాని, పిల్లలకు కాని వుంటే రెండో ఇల్లు ఇవ్వటం లేదన్నారు. అలా వుందో లేదో తెలుసుకోటానికి మెథడ్ ఏమైనా వున్నదా, అలా ఇండ్లు ఇచ్చిన కేసెస్ మీ దృష్టికి ఏమైనా వచ్చాయా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—మొట్టమొదట ఇచ్చే అప్లికేషన్ ఫారమ్ లోనే వుందండి. He has to declare that no house has been allotted either in his name or in his wife's name or in his minor children's name. ఎక్కడైనా అలా తెలుపకపోతే మోసంచేస్తే కేస్ ఆఫ్ ఫ్రాడ్ అవుతుంది. ఇది అఫిషియల్స్‌కు ప్రెయారిటీ లేకపోయినా 70 houses have been allotted to officials out of 152. So a fair percentage has been given to officials even though there was no reservation.

The Chairman, Housing Board, has stated that in two cases—Smt. R. Lakshmamma and Smt. Antoniamma—the allotment has not been made by the Board when it was brought to the notice of the Board that the wife or husband has been already allotted. He has also stated that one case—R. S. Jacob's—has come to notice where it is alleged that both the husband and the wife have been allotted. ఎంక్వయిరీ జరిపినమీదట వారు క్రిస్టియన్ మ్యారేజ్ యాక్టుక్రింద మేము ఒక ఒప్పందానికి వచ్చి డైవర్సు యాక్టుక్రింద డైవర్సు తీసుకోబోతున్నాము. కనుక వేరువేరుగా వున్నాము అని చెప్పటంవల్ల వేరువేరుగా ఇండ్లు ఇచ్చారని చెప్పారు. That is being further enquired into.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—అధ్యక్షా, ఇప్పుడు 'Persons in the same family' అంటే రూల్సులో భార్య, భర్త minor children అని వున్నది. ఆ rules లో ఎవరినైనా ఈ సమిష్టి కుటుంబంలో add చేయడానికి అవకాశం వుంది. ఆ విధంగా చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—అది చేయవచ్చు. అది లేకున్నా బహుశా major son అయినప్పటికి if he is not separated he forms part of the same family.

శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్షా, మిసెస్ జాకొబ్‌గారు విడాకులు పుచ్చుకుంటున్నారు అన్నారు. అది ఇండ్లకోసం పుచ్చుకునే తాత్కాలికమైనా విడాకులేమో enquiry చేశారా ? అసలు ఈ ఇళ్లు ఎవరెవరికి ఇచ్చారో ఒక list, Table మీద పెట్టుతారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—దానికి అభ్యంతరం లేదు. Is it a divorce of convenience to get the house or are they in good faith ? getting divorced, is what is being looked into.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:—అధ్యక్షా, మా notice లోకి చాలా complaints వచ్చాయి. ఒకే ఆసామీకి రెండు కాలనీలలో రెండు ఇళ్లు యిచ్చినట్టుగానూ పైగా ఈ నగరంలో యిళ్లు ఉన్నవారికి యీ కాలనీలలో యిచ్చినట్టుగానూ. అసలు middle income, rich income groups వారికి ఒకే కాలనీలో యిచ్చినట్టుగానూ మాకు ఫిర్యాదులు వచ్చాయి. Declarations తీసుకుంటున్నారని చెప్పితే declaration కు వ్యతిరేకంగా ఉంటే అటువంటి list ప్రభుత్వానికి పంపితే strict action తీసుకుంటారా ?

శ్రీ పి. వి. నరసింహా రావు :—Strict action తీసుకోవడం జరుగుతుంది. Rules కు వ్యతిరేకంగా యివ్వడం జరిగితే power of cancellation కూడా వుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, మేము విడాకులు యిచ్చుకోబోతున్నామని, wife and husband యిద్దరినుండి application వచ్చినప్పుడు consider చేస్తారా ?

*Sri P. V. Narasimha Rao* :—I do not think the rules specifically provide for such a contingency as reerred to by the hon. Member. In this case it was discovered later on that two houses were allotted separately to wife and husband. When we went further into the matter, they said they were already under agreement for divorce. అది ఏమంటే ఈ పరిస్థితిలో specific rules కావాలని నేను అనుకోను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, నా ప్రశ్న ఏమంటే '2 houses were allotted'. Enquiry చేయడానికి వెళ్లినప్పుడు మేము divorce చేసుకోబోతున్నాం అని అన్నారట. ఇళ్లు యిచ్చిన తరువాత అది జరగలేదు. Single family గానే వుంటున్నట్లు తెలిసింది. ఇది irregular కాబట్టి cancel చెయ్యాలి. అలాగ చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—అదే చేయబోతున్నారు. Under the Christian Divorce Act of 1869, there is a provision for what is called agreement for divorce. It is not a divorce fully ; not accomplished but an agreement for divorce. మేము ఆ divorcing process లో ఉన్నామని చెప్పారట. ఆ mystery ఏమిటో కనుక్కోవాలని ప్రయత్నం చేస్తున్నాం. Divorce మాట నిజం కాదని తెలిస్తే తప్పకుండా cancel చేస్తారు.

*Sri C. Balireddy (Pulivendla)* :—Is there any priority given to Defence persons in allotting houses ?

*Sri P. V. Narasimha Rao* :—I do not think so.

శ్రీ జి. సి. కొండయ్య (నెల్లూరు) :—అధ్యక్షా, యీ ఇండ్ల allotment విషయంలో రకరకాల కథలు వింటున్నాం. నాకు తెలిసినంతవరకు ప్రభుత్వం యీ విషయమై ఒక list ను టేబిలుమీద వుంచడం అవసరం అనుకుంటాను. M. L. As ఎవరికైనా ఇళ్లు యిచ్చారా ? యిచ్చినట్లయితే, వారి భార్యలకుకూడా యిచ్చారా ? అటువంటి applications వచ్చాయా ? యిదివరకు ఎవరెవరికి యిచ్చారు? వారి ఆస్తులు ఏమిటి ? Middle income, Low income groups క్రింద ఎవరెవరికి యిచ్చారో Table పై పెట్టుతారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—వారికి యేయే వివరాలు కావలసివచ్చినా టేబులుమీద వుంచడానికి అభ్యంతరం లేదు. M.L.As కు యిచ్చినప్పటికి 'M.L.A.' అని ఎడ్రసు వ్రాస్తే వుంటుంది. M. L. As భార్యకు యిళ్ళు యిచ్చినట్లయితే వీరు ఆ విధంగా మేము M. L. As భార్యలము అని వ్రాసుకోరు కదా? వారి పేరు, అడ్రసుమాత్రం యిస్తారు. It will have to be enquired into whether the person who has been allotted a house is the wife of a M.L.A. or not. On the face of it అటువంటిది ఏమీ కనుపించదు. ఎంతవరకు భోగట్టా దొరికితే అంతవరకు అందజేయడానికి ఏ మాత్రం అభ్యంతరము లేదు. వారు ఆ list అంతా పెట్టుమని చెప్పారు. I shall see that the list is placed on the table of the House.

శ్రీ జి. సి. కొండయ్య :—నేను Specific గా అడిగాను. M. L. As కాబట్టి యిచ్చారా అని.

Mr. Speaker :—Are the legislators prohibited from applying ?

Sri P. V. Narasimha Rao :—No. The hon. Member wants to know as to how many of them have got houses.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—అధ్యక్షా, యింకొక lacuna ఏమిటంటె ఒక colony లో యిచ్చినవారికి మరొక colony లో యివ్వకూడదని Rule పెట్టారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—అదివుంది. ఒక colony లో తీసుకుంటే యింకొకచోట యివ్వడానికి వీలులేదని Rule వుంది. దీనికి వ్యతిరేకంగా ఏదైనా వుంటే it is a case of fraud clearly. అటువంటిది ఏదైనావుంటే పరిశీలింప చేస్తున్నాను.

Mr. Speaker :—In the matter of allotment of cars some Members of the Legislature wanted some kind of preference being given. That is being given now, I think by the Government. In pursuance of that, every time allotment is received, a percentage of cars is being allotted to the legislators. This stands on a similar footing.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అధ్యక్షా, ఆ implication M. L. As ను ఇవ్వ కూడదని కాదు. బాగా డబ్బువుండి Rich Income group లో వున్నవారికి యిస్తున్నారనే implication తో అడిగినట్లు వుంది. ఇప్పుడు ఒక list యిస్తామంటున్నారు. కాబట్టి అన్ని colonies కు సంబంధించిన list ఒకేసారి యిస్తే మేము తొందరతొందరగా చెప్పివేయగలం ఎక్కడెక్కడ fraud వుందో.

శ్రీ పి. వి. నరసింహారావు :—Allotment ఏయే కాలనీలలో జరిగిందో uptodate list యివ్వడానికి అభ్యంతరంలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, ఇప్పుడు యీ యిళ్ళ విషయంలో enquiry చేసి allot చేస్తారా? లేక allot అయిపోయి వీరు వుంటున్న తర్వాత enquiry ప్రారంభిస్తారా? అసలు దీనికి residential qualification అవసరమా? యిళ్ళు తీసుకున్నవారు అద్దెకు యిచ్చుకోవచ్చా?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇప్పుడు మనం యిచ్చే applications లోనే అన్ని certificates వుంటాయి. Income Certificate వుంటుంది. మరొక చోట యిళ్ళు లేదని declaration యివ్వాలి. దానికి కావలసిన documentary evidence అంతా అందులోనే వుంది. Only the application is accepted when it is complete and it is also accompanied by all evidence that is required under the rules. అప్పుడు కూర్చొని allot చేయడం జరుగుతుంది. ఇక రెండవ ప్రశ్న ఏమిటి ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—Residential qualification అవసరమా ? అద్దెకిచ్చుకోవచ్చునా ?

శ్రీ పి.వి. నరసింహారావు:—ఇప్పుడు ఈ ఉదాహరణకు ఒక Government servant కు యిల్లు యిచ్చారు. అతనికి యింకోచోటికి transfer చేశారు అటువంటప్పుడు — with the permission of the Housing Board యిచ్చుకోడానికి వీలుంటుంది. Rules లో ఆ విధంగావుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, హైదరాబాదులో ఉండకుండా ఎక్కడో గుంటూరులో business చేసుకుంటున్నవారికి allot చేయడం అద్దెకు యిచ్చుకోవడం జరిగింది. యిదేదో stray case కాదు. హైదరాబాదులో లేనివారికి గుంటూరులో వ్యాపారం చేస్తున్నవారికి యీ యిళ్ళు allotment జరిగింది.

శ్రీ పి. వి. నరసింహ రావు:—అది ఏమీలేదండి. హైదరాబాదు వాస్తవ్యులకు మాత్రమే యివ్వాలనీ, హైదరాబాదు వాస్తవ్యులు కానివారికి యివ్వకూడదని కాదు. హైదరాబాదు వాస్తవ్యులు అయితే ఒక గుడిసో ఒక యిల్లో, ఏదో ఒకటి వుండనే వుంటుంది. వారికికూడ యివ్వడం అంటే యింకొక rule అడ్డంవస్తుంది. హైదరాబాదు వాస్తవ్యులు కానివారికి యివ్వరాదని ఎక్కడా లేదనుకుంటాను. యిక అద్దెకు యిచ్చుకోవాలంటే Housing Board permission కావాలి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—Wife and husband అని తెలుసుకోవడానికి అవకాశం వుంటుంది. ఒక వ్యక్తి తండ్రిపేరయినా, భర్తపేరయినా application లో యివ్వడం జరుగుతుంది. ఇంటిపేరు వుంటుంది, ఇంతాచేస్తే అన్ని applications కలిపి 200 కాక 300 వుంటుంది. కాకపోతే 1,000 applications scrutinise చేస్తే husband పేరుతో ఒకచోటవుంటే అదేయింటిపేరుతో యింకెక్కడైనా యిచ్చారేమో తేలికగా enquiry చేయవచ్చును. ఆ విధంగా పరిశీలనచేస్తే fraud detect చేయవచ్చు. యీ చిన్న విషయాలపైనైనా Housing Board ప్రత్యేకంగా పరిశీలిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, ఇది చాలా కష్టం. ఇప్పుడు డి. రామారావు అన్న యింటి పేరుమీద ఎన్నో పేర్లు వుండవచ్చును. ఆ రకంగా చేయడం మొదలుపెట్టితే—there will be no end to it. We cannot start with the assumption that every application is a fradulent application. Whenever it comes to our notice, we can see. ఆ రకంగా చేయటం చాలా కష్టం.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—అధ్యక్షా, ఒక list of allottees Tableమీద ఉంచుతామన్నారు. సంతోషమే. దానితోపాటు a copy of the rules for the allotment of the houses కూడా Table మీద పెడితే—It will enable the members to pursue the matter usefully.

*Sri P. V. Narasimha Rao* :—Yes, Sir. There is already a book, issued by Housing Board. ఇప్పుడు rules, copies, certificates వగైరా ఉన్నాయి. వాటి copies పెట్టుతాను.

### L.I.G. HOUSES IN HYDERABAD

105—

*381 (2932) Q.—*Sri K. Rajamallu (Chinnur)* :—Will hon. the Chief Minister be pleased to state :

(*a*) the number of low income group houses constructed by the Housing Board clearing the City slums during 1963-64 and 1964-65 ; and

(*b*) whether it is a fact that the houses constructed actually for lower income group are allotted to others in twin cities ?

*Sri P.V. Narasimaha Rao* :—(*a*) 1963-64—200.

1964-65 Nil.

(*b*) 88 out of the 452 houses constructed by the Housing Board have been allotted to Government employees on account of acute paucity of accomodation for the Non-Gazetted Officers.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, Lower income group కోసము వుద్దేశింపబడిన buildings officials కు యిచ్చేస్తున్నారు. మరి ....

శ్రీ పి. వి. నరసింహారావు :—Officials కాదండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మరెవరు ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఆ income వారేగాని. వారు slum dwellersకాదు. In all others respects they are from the same కారు-ఎందుకంటే peons కు ఇవ్వడం జరిగింది. అటువంటి category వారికి యివ్వడం జరిగింది. వారు slum dwellers కాదు—Slum clearance కై ఏ scheme క్రింద అయితే యిండ్లు కట్టడం జరుగుతుందో ఆ Scheme Rules క్రింద వారికి యివ్వడం జరుగలేదు—acute shortage ఉంటే 88 యిండ్లు మాత్రం వారికి యివ్వడం జరిగింది.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :—అధ్యక్షా, 1964-65 లో ఏమి లేదన్నారు. మరి 1964-65 Slum Clearance Scheme క్రింద మళ్లీ యిండ్లు కట్టించడానికి ఏమైన ప్రయత్నాలు జరపడం లేదా ? ఆ scheme బొత్తిగా తీసివేయడం జరిగిందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—1964-65 'Nil' అన్నారు—ఏమీ లేదు—కాని ఎందుకు లేదో వివరాలు లేవు.

## D.A. to Local Body Employees

106—

*415 (3710) Q.—*Sri G. Rama Rao(Put by Sri V. Visveswara Rao) :*— Will hon. the Chief Minister be pleased to state :

(*a*) what categories of public servants were allowed to draw the enhanced Dearness Allowance of Rs. 5 recently sanctioned ;

(*b*) whether it is a fact, that the Drainage Workers, park and garden watchers, Avenue workers, Engineering gang coolies working in the muncipalities are not given the benefit of enhanced Dearness Allowance; and

(*c*) if so, the reasons therefor ?

*Sri P.V. Narasimha Rao:*—(*a*) The enhanced D.A. of Rs. 5 p.m. effective from 1-4-1964 was allowed in favour of non-gazetted Government employees, non-gazetted employees working in Local Bodies and Teaching and non-teaching staff of Aided Educational Institutions. In respect of the members of the work charged establishments including Operation Subordinate Services and Construction Subordinate Services in the various branches under the administrative control of Government, the above enhancement took effect from 1-9-1964. With effcet from 1-10-1964, a further increase of D.A. of Rs. 5 to Rs. 6 p.m. was sanctioned to the non-gazetted Government employees and other non-gazetted employees working in Local Bodies and Teaching and non-teaching staff of Aided Educational Institutions. In respect of the work-charged establishment, however, a further enhancement of D.A. by Rs. 3 p.m. only was sanctioned with effect from 1-10-1964.

(*b*) and (*c*) All the non-Public Health workers who come under the category of Work-charged establishments of Municipalities were sanctioned a sum of Rs 5 p.m. as D.A from 1-9-1964 and a further sum of Rs. 3 p.m. from 1-10-1964. Workers falling under N.M.R under various branches of Municipalities were sanctioned an increase of Rs. 5 from 1-9-1964 in their emoluments in the shape of proportionate increase in thier daily wages.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అధ్యక్షా, ఇందులో కొన్ని categories ఇవ్వడం జరిగింది. Garden Watchers, Avenue Workers, ఇంజనీరింగు గాంగు కూలీలు వీరిలో కొంతమంది N.M.R. గా వుంటున్నారు. కొంతమంది Permanent Staff గా వుంటున్నారు. వారందరికి గవర్నమెంటు enhance చేసిన రు. 8/- ల D. A. యిస్తున్నారు ?

*Sri P. V. Narasimha Rao :*—I have not been able to follow the question.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—దీనిలో కొన్ని categories చూపడం జరిగింది. Garden Watchers, Avenue Workers, Engineering Gang Coolies యీ విధంగానే మున్సిపాలిటీలో పనిచేసేవారిలో కొంతమంది NMR గా వుంటున్నారు. కొంతమంది పర్మనెంటుగా వుంటున్నారు.

వారందరికి యీ enhance చేసిన D. A. యిస్తున్నారా ? విచారించి యిచ్చేట్లు చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు:— ఏ ఏ categories కి ఏమేమి యిస్తున్నామో చెప్పాను. ఆ ప్రకారముగా యివ్వడం జరుగుతుంది.

శ్రీ కె. గోవిందరావు:— మీరు చెప్పేటటువంటి categories కాకుండా question లో వ్రాయబడిన categories-lighters మొదలైనవారు చాలా వున్నారు. Municipal Health Staff కు తప్ప మిగతా వారికి యివ్వడంలేదు. దర్యాప్తు చేసి వారికి యిచ్చేట్లు చూస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— తప్పకుండ తెలుసుకుంటాను.

శ్రీ ఎన్. ప్రసాదరావు :— మొన్న యీ మధ్య interim relief-additional గా వచ్చింది. Workers కు అమలు జరుపుతున్నారా ? మొన్న రిపోరు తేమో వారికి అమలు జరుపడము Local Board employees అన్నారు. ఆ categories కూడా వీటి క్రిందకి వస్తాయా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— కొన్ని రోజుల క్రితము యిస్తామను కొన్నాము- వారికీ వస్తుంది.

### Pension Scheme to Municipal Employees

107—

*528 (4843) Q.—*Sri K. Satyanarayana* :—Will hon . the Chief Minister be pleased to state:

(*a*) whether the Government contemplate to apply pension scheme for the municipal employees ; and

(*b*) if so, from what date ?

*Sri P.V. Narasimha Rao* :—(*a*) and (*b*) The question of extending the pensionary benefits to all the categories of Municipal employees is under active consideration of Government.

### Expenditure for Executing the Government Printing Work in Private Presses

108—

*950-A (5751) Q.—*Sri S. Vemayya (Put by Sri V. Visveswara Rao)*:—Will the hon. Minister for Finance be pleased to state :

(*a*) the amount spent on private presses for executing Government Printing work during the 1960-61, 1961-62, 1962-63, 1963-64 and 1964-65 ; and

(*b*) whether it is increasing or decreasing ?

*The Minister for Finance and Industries (Dr. M. Chenna Reddy)*:—

(*a*) A statement is placed on the Table of the House.

(*b*) Decreasing.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

*Answer to Part (a) of L. A. Q. No.* [108 *950-A (3751)].

| Year. | By Printing Department | By other departments and Collectors. | Total |
|---|---|---|---|
| 1960-61 .. | 6,03,913.00 | 6,19,192.00 | 12,23,105.00 |
| 1961-62 .. | 6,19,789.00 | 8,08,724.00 | 14,28,513.00 |
| 1962-63 .. | 3,45,441.00 | 4,51,093.00 | 7,96,534.00 |
| 1963-64 .. | 3,11,936.00 | 1,26,721.00 | 4,38,657.00 |
| 1964-65 (Upto November 1964).. | 9,633.00 | 1,10,713.00 | 1,20,346.00 |

SPECIAL OFFICER TO GOVERNMENT PRESS

109—

*950-B (3752) Q.—*Sri S. Vemayya* [Put by Sri V. Visweswara Rao]:—Will the hon. Minister for Finance be pleased to state:

(*a*) whether it is a fact that Government have recently appointed a Special Officer to the Government Central Press, Hyderabad;

(*b*) what is his scale of pay and nature of duties;

(*c*) the extent to which he has completed the work which has been entrusted to him;

(*d*) the time by which he will complete the work;

(*e*) what were the recommendations of the previous Special Officer in the matter;

(*f*) whether these recommendations have been accepted; and

(*g*) if not, the reasons therefor?

*Dr. M. Chenna Reddy*:—(*a*) Yes, Sir.

(*b*) Statement placed on the Table of the House.

(*c*) So far he has completed the study of the various sections of Government Central Press. He has yet to take up the study of the branch presses and the Government Press at Kurnool.

(*d*) It is expected that he would submit a report on detailed integrated scheme of reorganisation of Government Presses by about the end of August 1965.

(*e*) He has not made any specific recommendations on the reorganisation question.

(*f*) & (*g*) Do not arise.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

*Vide* Item (*b*) in the answer to L.A.Q. No. 104 [*950-B (3752)].

The scale of pay is Rs. 1,500-60-1,800. The Special Officer was appointed to attend to the following items of work pertaining to the Printing Department.

(i) to study the present working and staffing pattern of the various sections in the Government Printing Press and its constitutent units and to suggest improved methods so as to secure maximum output and efficiency taking into consideration the existing men and machinery ;

(ii) to sugg st training schemes for making the staff more technically qualified.

(iii) to suggest methods for valuation of out-turns;

(iv) to suggest a comprehensive scheme for task enforcement;

(v) to devise schemes for provision of incentives to workmen.

శ్రీ ఎన్. ప్రసాదరావు :—Recommendations submit చేసిన తరువాత వారి Job అయిపోతుందా ? వారు యింకా ఆ పదవిలోనే వుంటారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి :— Six months లో ఆ Recommendation implement చేసే సమయములో కూడా వారు వుంటే బాగుంటుందనే ఆలోచన వుంది.

Annual Report of the Nizam Sugar Factory, Ltd, for the year ended 30th September, 1964 together with the Audit Report.

*Sri P.V. Narasimha Rao :* I beg to lay on the Table under section 619-A (3) of the Companies Act, 1956 a copy of the Annual Report of the Nizam Sugar Factory Limited for the year ended 30th September

together with the Audit Report and the comments of the Comptroller and Auditor-General of India.

*Mr. Speaker* :—Papers laid on the Table.

## MOTION

*re: Extension of of time for the presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh Shops and Establishment Bill, 1964.*

*The Minister for Labour and Transport* (*Sri B. V. Gurumurti*) :—Sir, I move:

"That the time for the presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh Shops and Establishment Bill 1964 be extended up to 30th November, 1965".

*Mr. Speaker*:—Motion moved.

(Pause)

*Mr. Speaker*:—The question is :

"That the time for the presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh Shops and Establishment Bill, 1964 be extended up to 30th November, 1965."

The motion was adopted.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ extension ఎందువలన అడగవలసి వచ్చింది.

Mr. Speaker:—By next session will you be able to present the report?

Sri B. V. Gurumurti:—Yes, Sir.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :—అధ్యక్షా, బిజినెస్ అడ్వైజరీ కమిటీలో ఒక విషయం నిర్ణయిస్తామన్నారు. ఈ రిపోర్ట్సు అన్నీ—ఇక్కడ present చేసినవి—రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ గురించిగాని, అటువంటివి ఇంకా ఇతర సంస్థల గురించిగాని, Boards Reports గురించిగాని చర్చించుటకు ఈ House లో అవకాశం దొరకుటలేదనంటే ఆ విషయంగురించి బిజినెస్ అడ్వైజరీ కమిటీలో ఆలోచించి బిజినెస్‌లో చేర్చి ఇక్కడ చర్చించుటకు అవకాశం కల్పిస్తామన్నారు. కనుక ఆ విషయం దృష్టిలో పెట్టుకొని ఇక్కడ చర్చకు ఈ హౌస్ బిజినెస్‌లో చేర్చుటకు తమరు సలహా ఇవ్వాలని కోరుతున్నాను.

*Mr. Speaker*:—We are also considering about it. I think we will allot one day. Any way it is left to the Business Advisory Committee.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ విషయమై మూడు సెషన్సు నుంచి అడ్జరన్ అవుతోంది. మేము స్టాట్యుటరీగా నోటీసు ఇచ్చాము. వచ్చే ఎలెక్షన్సులోగానైనా ఇది తీసుకోవాలి.

*Mr. Speaker*:—We will see.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అవన్నీకలిపి ఒకేదానిలో ఇచ్చాము. I request you to treat them as one.

MOTION OF THANKS TO THE GOVERNOR'S ADDRESS.

*Mr. Speaker :*—Let the amendments to the Motion of Thanks be moved now:

*Sri Pillalamarri Venkateswarlu :*—Sir I beg to move;

Add the following at the end:—

But regret to note the failure of Government to take effective steps to check the rise in prices of food stuffs.

But regret to note to introduce statutory rationing in all big cities.

But regret to note to introduce informal rationing in Panchayats areas.

But regret tonote to effect nationalisation of trade in foodgrains.

Add the following at the end:—

But regret to note its failure to take effective measures to control prices and distribution of kerosine and high speed diesel oil.

Add the following at the end:—

But regret to note its failure to enhance quantum of D.A. paid to Government and Quasi Government employees of our State to that of the D.A. paid to Central Government employees.

Add the following at the end:—

But regret to note its failure to rise the minimum wages fixed by the minimum wages advisory boards to commensurate the rise in the cost of living and set up machinery to implement the recommendations.

Add the following at the end:—

But regret to note its failure to recommend to the Government of India to abrogate the D.I.R. which were only misused till to date by resorting to these provisions to supress the working class and Kisan struggles and indulging in indiscreminate arrests of both Kisan and Trade Uunion Leaders and also using the same to detain Communist (Marxist) party leaders without any trial.

Add the following at the end:—

But regret to note its failure to distribute cultivable banjar lands to the landless poor and assign pattas to siiviajamdar.

*Mr. Speaker :*—Amendments moved.

*Sri P. Rajagopal Naidu :*—Sir I beg to move:

Add the following at the end:—

But regret to note for not solving the problems of V.Os. in the State.

Add the following at the end:—

But regret to note for not giving equal pay for equal work to the N.G.O.s in correlation to the rising prices.

Add the following at the end :—

But regret to note for not minimising about soaring prices and the policy of the Government to reduce these prices

Add the following at the end :—

But regret to note for the failure of the Government in persuading Central Government to take up Nagarjunasagar project in the National Sector.

Add the following at the end :—

But regret to note for the failure of the Cabinet Sub-Committee in finalising the list of backward classes.

Add the following at the end :—

But regret to note for not adopting a policy of leasing out tapping of Neera to the Neera Societies in Andhra area.

Add the following at the end :—

But regret to note for the failure of the Government in supplying adequate Kerosine to the people and thereby causing untold hardships to the poor.

Add the following at the end :

But regret to note for the failure of the Government in supplying manures to the peasants.

Add the following at the end :—

But regret to note for the failure of the Government in distribution Banjaralands.

Add the following at the end :—

But regret to note for the failure of the Government in making the Centre to fix up the date for the inauguration of the new Railway Zone.

Add the following at the end :—

But regret to note for not taking up Vamsadhara Project.

Add the following at the end :—

But regret to note for having a separate Educational Directorate for the Colleges.

Add the following at the end :—

But regret to note for not solving the problem of House sites and housing of Harijans in the State.

Add the following at the end :—

But regret to note for the failure of the Government in starting a factory to manufacture Agricultural implements .

*Mr. Speaker* :–Amendments moved.

*Sri Ramachandra Rao Deshpande* (*Narayankhed*) :—Sir I beg to move :

Add the following at the eng :—

Regret for not making any mention whatsoever regarding the progress and expediation of the work on the only mentionable Project of the Telangana area *i.e.*, Pochampad Project.

Add the following at the end :—

Regret for the failure to mention regarding the educational policy of the State, particularly to free the Administration of the educational affairs from the Panchayat Raj institutions administrative or otherwise.

Add the following at the end :—

Regret about the non-mention of the wholesale inefficiency of the check posts in prevention of smuggling of rice which only go to facilitate more convenient and easy smuggling of rice rather than checking it.

Add the following at the end :—

Regret about the non-mention of the Food policy of the Government in disallowing the producers of paddy to dispose as they like as on hand and not purchase of the stocks with the producers by the Government on the other resulting in unequitable supply and distribution of the commodity.

*Mr. Speaker* :—Amendments moved.

*Sri Poola Subbaiah* :—Sir, I beg to move :

Add the following at the end :—

The non-mention of Godavari Barrage is causing anxiety in the minds of the people of the State.

Add the following at the end :—

In the contexts of the rising prices, the increase of D. A. is quite inadequate and so the State Government has to increase D. A. on a par with Madras and Mysore State and thus alleviate their grievances.

Add the following at the end :—

The rural electrification for agricultural purposes is an essential requirements of enhanced production of the State.

Add the following at the end :—

The non-appointment of additional staff for distribution of banjar lands to the landless poor.

Add the following at the end :—

The chronic areas of famine and draught affected require immediate attention of the Government for upliftments and eternal relief.

Add the following at the end :—

The inadequate and untimely supply of fertilisers to the ryots of the State really impedes the growth of the enhanced food grains in the State and finally our State lags behind in the race of producing food grains in the Country.

Add the following at the end :—

The every-day growing of the prices for the consumer goods due to the the hoarding by big land-lords and the speculatators, Black-marketers and whole-sale dealers.

Add the following at the end :—

The lifting of the D.I.R. Rules and the release of the detenues is not considered by the Government which is causing great anxiety in the minds of the people of the State.

*Mr. Speaker* :—Amendments moved.

*Sri M. Lakshmana Swamy* :—Sir, I beg to move :

Add the following at the end :—

The failure of the Government in solving food problem by not opening fair price shops in the villages and not procuring sufficient paddy for internal consumption in the State.

And the following at the end:—

But regret to note the failure of the Government in providing employment to the Secondary and Higher Grade Teachers.

Add the following at the end :—

But regret to note the failure of the Government in supplying fertilisers to the ryots.

Add the following at the end :—

But regret to note the failure of the Government in supplying kerosene and the diesel oil for the consumers.

Add the following at the end :—

But regret to note the failure of the Government in providing adequate staff to investigate protected water supply schemes in the State.

Add the following at the end :—

But regret to note the failure of the Government in giving sanction to the 197 subsidised dispensaries for which proposals were taken last year.

Add the following at the end :—

But regret to note the failure of the Government in providing 30 bed hospital to Kanikipadu in Krishna district.

Add the following at the end :—

But regret to note the failure of the Government in providing machinery to implement provision of minimum wages act for Agriculture labour and also in revising the rates which were fixed 5-years back.

Add the following at the end :—

But regret to note the failure of the Government in giving earmarked grant for the development of communications in Vijayawada and Poranki firkas of Kanikipadu Samithis in view of the reapid development of town outside the Municipal limits.

Add the following at the end :—

But regret to note the failure of the land acquisition officer in fixing the rates for the proposed Harijan house sits in the following villages of Vijayawada tauk (1) Neppalli (2) Gudavalli (3) Gosala (4) Edupugalli (5) Yenikepadu (6) Prasadampadu and (7) Velpur villages.

Add the following at the end :—

But regret to note the faiure of the Government in taking position of the land for Harijan house sites in (1) Kundem and (2) Uppaluru villages for which awards were passed.

Add the following at the end :—

But regret to note the failure of the Government in passing award for Ganguru village in Vijayawada Taluk.

Add the following at the end :—

But regret to note the failure of the Government in providing funds for Harijan house sites in the following villages of Vijayawada taluk where the land owners have come forward to give their land to the rates to be fixed by the Revenue Divisional Officers.

1. Edupugallu (2) Evikevepadu (3) Prasadampadu and (4) Velpuru villages.

Add the following at the end :—

But regret to note the failure of the Government in declaring Kankipadu Block in Krishna district as "Fisheries Block".

Add the followng at the end:--

But regret to note the failure of the Governmnt in giving protection to the Sugar Cane growers in Vuyyuru and Lakshmipuram Factories areas of Krishna district in 1964-65 season.

Add the following at the end:--

But regret to note the failure of the Government in releasing P. Sundaraih, Member of the Assemby who is seriously ill.

Add the following at the end:—

But regret to note the failure of the Krishna Zilla Parishad to include new roads in Master Plan for Sugar roads under Vuyyuru Sugar Fectory area.

Add the following at the end:—

But regret to note the failure of the Government in introducing Man power utilisation Scheme', in Kankipadu Block.

Add the following at the end:—

But regret to note the failure of the Government in introducing Rural Housing Scheme in Kankipadu Block.

Add the following at the end:--

But regret to note the failure of the Government in giving 6th Class to the following village as requested by Kankipadu Samithi in Krishna District.

(1) Aeverapalli (2) Bhadrigapalem (3) Tenneru (4) Yenamalakuduru (5) Fadigadapa and (6) Gosala. Villages of Kankipadu Samithis

Add the following at the end:—

But regret to note the failure of the Government in taking effective steps for the construction of a Hospital at Gunadala in Vijayawada tauk.

Add the following at the end:—

But regret to note the failure of the Government in enhancing dearness allowance to Government employees equivalent to dearness allowance to Madras and Mysore State Employees.

Add the following at the end:—

But regret to note the failure of the Government in giving recognision to Girls High School at Permaru, Peddava, and Kaikaluru villages in Krishna district as proposed by Zilla Parishad, Krishna.

*Mr. Speaker :* —Amendments moved :

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—తీర్మానమునకు చివరయీ విషయము చేర్చాలి.

గవర్నరు ఉపన్యాసం ప్రజాజీవితంలోని అధిక ధరలు, ఆహార అవసర వస్తువుల కొరత, నిరుద్యోగం, విద్యా విధానాల ప్రమాణం పతనం, అధికారులలో, కార్మికుల్లో, సామాన్య ప్రజల్లో వచ్చిన అసంతృప్తిపై పరిపాలనలో అవినీతి లంచిగొండితనం, బంధుప్రీతి మున్నగు ప్రధాన విషయాలు ప్రతిబింబించకపోవడానికి చింతించుచున్నాను.

*Mr. Speaker :*— Amendment moved :

## PRIVILEGE MOTION ON THE DISCLOSURE OF POLICY DICISION.

*Mr. Speaker :*—Sri Vavilala Gopalakrishnayya has given a notice regarding the statemet made by the Minister for Finance on 30th July 1965.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఇదివరకు ఒక సంప్రదాయంపెట్టారు. అది అధ్యక్షులు uphold కూడ చేశారు. ప్రభుత్వమునకు సంబంధించిన ఏ పాలసీ స్టేటుమెంటు అయినా ఇక్కడ అసెంబ్లీ సమావేశంలో ఉండగా ముందుగా ఈ శాసనసభకు చెప్పాలని, బయట ఎక్కడా చెప్పడం న్యాయంకాదని, అట్లాచేయాలని చెప్పారు. దానికి రెండుమూడుసార్లు భిన్నంగాజరిగితే పొరపాటు జరిగిందనికూడ వారు వప్పుకున్నారు. అయితే మళ్ళీ ఇప్పుడు 31 జూలై పేపర్సులో ఒక స్టేటుమెంటు వచ్చింది :

"A high level meeting of Ministers and top officers of the Finance Corporation and other departments to-day decided to channelise the Taccavi loans through the Land Mortgage Banks. The decision was announced this evening by Dr. M. Chenna Reddy, Minister for Finance and Industries at a function got up in connection with the opening of the new building of the Andhra Pradesh Co-operative Land Mortgage Bank at Barkatpura in which 4 Ministers including the Chief Minister participated. తెలుగు పత్రికలో దీని వివరాలు ప్రభుత్వం నిర్ణయించి రెండు రోజులలో ప్రకటించనున్నట్లు డా॥ చెన్నారెడ్డిగారు తెలియజేశారన్నారు; పాలసీ అనౌన్సుచేశారు; దానికి details నిదానంగా ఇస్తామన్నారు. ఇదివరకు కోఆపరేటివ్సుద్వారా, అఫీషియల్సుద్వారా, పంచాయితీద్వారా అనేకవిధాల తక్కావిలోన్సు distribute అవుతున్నవి. ఇప్పుడు ఆ పద్ధతి తీసేసి direct గా Land Mortgage Banks ద్వారా ఇస్తామనిచెప్పారు. ఇది major policy కి సంబంధించినటువంటిది. ఈ ప్రభుత్వంలోనేగాక బ్రిటిష్ ప్రభుత్వకాలంనుంచి తక్కావీలోన్సు గవర్నమెంటు డిపార్టుమెంటుసుద్వారా యిస్తూ వచ్చారు. ఇప్పుడు ఆ policy నుంచి deviate అయినారు. ఇప్పుడు నేను ఆ పాలసీయొక్క merits లోకి పోవడంలేదు. ఇక్కడ శాసనసభా సమావేశములు లేనప్పుడు

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— అధ్యక్షా, గౌ. శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు చెప్పినటువంటి మూలసూత్రంతో నాకు, ప్రభుత్వానికి ఏమీ అభిప్రాయభేధం లేదని మనవిచేస్తున్నాను. ఏమైనా ముఖ్యమైన విషయాలు ప్రకటన జరగవలసివచ్చినపుడు అసెంబ్లీ సెషన్ ఉన్నప్పుడు అసెంబ్లీలో జరగాలి అన్నదాంట్లో అభిప్రాయభేధం లేదు. కాని పొరపాటు ఎక్కడో జరిగిందని మాత్రము నేను మీముందు సవినయంగా మనవిచేస్తున్నాను. నిజానికి ఆ రోజు లాండ్ మార్టిగేజ్ బ్యాంక్ డైరెక్టర్స్ అంతా ఆ బిల్డింగ్ ప్రారంభోత్సవానికి, ఆ సమావేశానికి వచ్చినపుడు మాతో కలుస్తామని చెబితే, ఆ రోజు ఉదయం ఒక మీటింగ్ ఏర్పాటుచేసుకొని, ఆఫీసర్స్ కో-ఆపరేషన్ మినిష్టర్, మేమంతా చర్చించుకొన్నాము. చర్చించుకొన్నామనేమాట చెప్పాము. నేను అప్పుడే యీ మాటకూడ చెప్పాను. చీఫ్ మినిస్టరుగారికి ఇంకా ఫైల్ సర్క్యులేట్ కావాలి, నిర్ణయాలు కాలేదు. యీ నిర్ణయాలు అయిన తర్వాత ప్రకటిస్తామని చెప్పాము. ముఖ్యమంత్రిగారు అక్కడ ఉండి చెప్పారు కూడ. ఈ విషయాలన్నీ వచ్చినవికనుక చూస్తాము; మేము అప్పుడు నిర్ణయం తీసుకొన్నప్పుడు; మంచి పనులకు నేను అడ్డుపుల్ల వేయను, అనే మాటచెప్పాను. కాబట్టి అది నిర్ణయమనేమాట కాదు. నిర్ణయం ప్రకటించామనేది కాదు. ఆ ఫైలు ఇంకా సర్క్యులేషన్‌లోనే ఉన్నది. పంచాయితీరాజ్య మంత్రిగారు హెడ్ క్వార్టర్స్‌లో లేరు. ముఖ్యమంత్రిగారికి ఫైల్ సర్క్యులేట్ కావాలి. అవసరమైతే మేము కేబినెట్‌లోనికి తీసుకుపోవలసి ఉంటుందేమో. కాబట్టి ఇది డెసిషన్ అన్నది కాదు. ఆనాడు చర్చలు మాత్రము చెప్పబడినవి. ఆ విధంగా ఏదైనా మిస్ అండర్‌స్టాండింగ్ జరిగితే అది పొరపాటు అని నేను మనవిచేస్తూ—యీ సభను ధిక్కరించటము, చిన్నపరచటము అన్నది ఎప్పుడూ జరగదు అని నేను మనవి చేస్తున్నాను.

*Mr. Speaker:*— So the hon. Minister states that the news-item which appeared in the paper is not correct.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— ఇది మేజర్ పాలసీ డెసిషన్‌గా కనబడుతున్నది. గవర్నర్ ఎడ్రస్‌లో ఇది రిఫర్ చేయలేదు. అటువంటప్పుడు యీ మేజర్ డెసిషన్ తీసుకోబోయేముందు అసెంబ్లీయొక్క అభిప్రాయం తెలుసుకోటానికి ప్రయత్నం చేస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— నేను అది చెప్పలేను. ఇప్పుడు నేను మనవి చేసినట్లు అది ముఖ్యమంత్రిగారికి సర్క్యులేట్ అవుతుంది. ఇంకా—మేము దానిని కేబినెట్‌లో డిస్కస్ చేస్తామా, ఏ విధంగా చేస్తామన్నది; ప్రతిపక్షనాయకులు సెలవిచ్చింది ఆ మాటకూడ మేము ఆలోచన చేస్తాము. ముఖ్యమంత్రి గారితో చెబుతాము.

*Mr. Speaker:*— Ruling will be given tomorrow.

*( Mr. Duputy Speaker in the Chair )*

## MOTION OF THANKS TO THE GOVERNOR'S ADDRESS.

శ్రీ జి. సి. కొండయ్య: — అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగంమీద అసెంబ్లీలో జరుగుతున్న చర్చలలో ప్రధానమైన విషయాలు లేకపోయినా, ప్రభుత్వం వరుసగా యీ సంవత్సరం ప్రారంభంనుండి చేసిన కార్యక్రమాలు ఒక లిస్టుగా ప్రవేశపెట్టారు. చాలా ఘనకార్యాలు చేయటానికి చేసిన ప్రయత్నం సాధించిన ఫలితాలను ఒక పట్టీగా ఇచ్చారు; అది బాగానే ఉంది. దీనిలో ఉక్కు కర్మాగారంనుంచి అది దాదాపు పూర్తిఅయినట్లే, ఆంధ్రప్రదేశ్‌కు అది వస్తున్నట్లు చెప్పబడింది. కాని రోజు పత్రికలలో వస్తున్న వార్తలను చూసినట్లయితే అది సరైనది కాదని, కేంద్రప్రభుత్వం ఇంకా నిర్ణయించవలసి ఉన్నదని, ఇది కేవలం కన్‌సోర్టియమ్ అభిప్రాయమేగాని, ప్రభుత్వముయొక్క అభిప్రాయం కాదని తెలుస్తున్నద. ఈ అనుమానానికి అస్కారంలేకుండా, ఆంధ్ర ప్రభుత్వము యీ విషయమై తుదివరకు ప్రయత్నంచేసి, దానిని సాధించటానికి ఏమాత్రం ప్రయత్న లోపంలేకుండా చేస్తుందని నేను అభిప్రాయపడుతున్నాను. ప్రధానమైన విషయాలేమీ ఇందులో పెద్దగా లేకపోయినా, ఆంధ్రదేశంలో ఆందోళనకరంగా ఉన్న సమస్యలను గురించి సూచనప్రాయంగా వదలివేయటం జరిగింది. ప్రధానంగా మొదటిది—ఆహారసమస్య; రెండవది, ధరల పెరుగుదల; మూడవది ఎన్. జి. ఓ.లు జీతాలు పెరుగుదల, డి. ఎ. పెరుగుదలకు చేసిన ఆందోళన దీనిని సూచన ప్రాయంగా పెట్టారు. ఈ సమస్యల పరిష్కార మార్గానికి సూచనలు లేవు. ఈ మూడు ప్రధాన విషయాలను ఇక్కడ చర్చలో అందరూ ప్రస్తావిస్తున్నారు. నేను ఆ విషయాలమీద మాట్లాడేముందు కొన్ని విషయాలు చెప్పకతప్పదు. మూడవ పంచవర్ష ప్రణాళికలో ప్రధాన లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నం జరిగింది. అది పూర్తయ్యేలోపల మనం అనేక విషయాలలో ఫలితాలను సాధించబోతున్నాము అని చెప్పారు. అభివృద్ధిఅంటే—మనం ఎంత డబ్బుఖర్చుపెట్టామో ఆ ఖర్చుయొక్క ఎమౌంట్ యే అభివృద్ధిగా భావించటం అన్నది సరైనది కాదు. ఈ ఐదేండ్లలో ఇన్ని కోట్లు ఖర్చుపెట్టాము. అది అభివృద్ధిఅని చెబుతున్నట్లు కనబడుతున్నది. అది కాకుండా—మనం పెట్టిన ఖర్చుకు వస్తున్న ఫలితాలు ఏమిటి? ఇవాళ కాకపోయినా రేపైనా మనం సాధిస్తామనుకొనే ఫలితాలకు బేసిస్‌లైనా పడుతున్నవా, లేదా? ఖర్చుకు సాధించనున్న ఫలితాలకు అవినాభావ సంబంధం ఉన్నదా, లేదా అన్నది ప్రధానంగా మనం చూడాలి. కేవలం ప్రణాళికలో డబ్బు ఖర్చు అయినంతమాత్రం చేతనే (అవి ఏ విధంగా ఖర్చు అయినా సరే) అదే ఒక అభివృద్ధిని సూచించే మార్గంగా అనుకోవటం సరిఅయినది కాదని నేను అభిప్రాయపడుతున్నాను. తక్కావిలోన్స్, కుటీరపరిశ్రమలు, చిన్నచిన్న స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ వీటన్నింటిమీద చాలా పెద్ద మొత్తాలు ఖర్చుపెడుతున్నాము. ఆ ఖర్చు పెట్టే మొత్తాలు నిజానికి ఎందుకొరకు ఉద్దేశించబడ్డాయో, ఎవరికైతే లాభం చేయదలచుకొంటున్నామో, వారికి పోతున్నాయా? అసలు ఉద్దేశించబడిన ఫలితాలను సాధిస్తున్నాయా? అన్నదే చూసినట్లయితే నిజానికి చాలా ఆశ్చర్యకరమైన ఫలితాలు ఉన్నవని చెప్పవలసిఉన్నది. తక్కావిలోన్స పంప్‌సెట్స్, ఎవరికైతే ఉద్దేశింపబడుతున్నయో వారికి తక్కువ భాగం చెందు

తున్నవి. ఎవరైతే గ్రామాలలో పెత్తనాన్ని, పలుకుబడిని సాధించగలుగుతున్నారో, ఎవరైతే దొంగవేలుముద్రలు, చేవ్రాలు తీసుకువచ్చి అదంతా ప్రజాభిప్రాయమని చెప్పి, అధికారులను వంచిస్తున్నారో వారికే ఎక్కువగా ఇటువంటి గ్రాంట్స్ ముట్టుతున్నాయి అన్నది ఇవాళ నలువైపులనుండి వింటున్న విమర్శలతో మనం చూస్తున్నాము. కేవలం ఖర్చుపెట్టిన మొత్తాలు మాత్రమే అభివృద్ధిఅని, ఆ మొత్తాన్ని చూపించి దేశం అభివృద్ధి అవుతున్నదని అనుకొనే తత్వం పోవాలని, పెట్టిన ఖర్చు సద్వినియోగం అవుతున్నదా లేదా, అనుకొన్న ప్రజలకు చెందుతున్నదా లేదా అన్నది మాత్రం గీటురాయి కావాలని, అటువంటి తత్వం ఉండి ప్రభుత్వం ఆలోచిస్తుందని నా అభిప్రాయం. అలాఆలోచించాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి విషయంలో మద్రాసు, మైసూరులతో పోల్చి, అక్కడి అభివృద్ధి మన రాష్ట్రంలో లేకపోయిందని విచారాన్ని ప్రకటించారు. అట్లా అభివృద్ధి జరగకపోవటం విచారకరమైన విషయమన్నది నిజమైనా—ఇతర రాష్ట్రాలతో పోల్చుకోవటం, ఇతరరాష్ట్రాల యొక్క ఆభివృద్ధితో మనం పోల్చుకొని ఆదేరకంగా మనం కూడా ముందడుగు వేయటానికి మన అవసరాలు తీర్చుకోటానికి సరైన ప్రణాళికలు వేసుకోటానికి, తగినంత డబ్బు ఖర్చు పెట్టటానికి ప్రయత్నం చేస్తున్నారు. కాని పాలసీలో ఉన్నది ఏమిటంటే, ఇవాళ వీథిలైట్స్, సినిమా లైట్స్ డెకరేషన్ వీటికి ప్రధాన్యత ఇవ్వాలా, లేక ఉత్పత్తి పెంచుకోటానికి ఉత్పత్తి రిటరన్స్ కలిగే పద్ధతిలో వాటికి ఎలక్ట్రిసిటీ ఇవ్వటానికి ప్రాధాన్యత ఇవ్వాలా, అన్నది. ఉత్పత్తి పెంచటానికి, ఉత్పత్తి రిటరన్స్ కలిగే పద్ధతిలో ఎలక్ట్రిసిటీ ఉపయోగించాలనే పద్ధతికావాలని నా అభిప్రాయము. మేజర్. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులద్వారా వ్యవసాయభివృద్ధి కాని గ్రామాలలో బావులకు ఎలక్ట్రిసిటీ ఇచ్చినట్లయితే అక్కడ ఎలక్ట్రిసిటీ ఉపయోగించుకొని కొద్దోగొప్పో వ్యవసాయం అభివృద్ధి చేసుకోటానికి అవకాశం ఉంటుంది. అటువంటివాటికి ఇవాళ ఇవ్వటానికి మనకు చాలినంత ఎలక్ట్రిసిటీ లేదని అభిప్రాయపడుతున్నాము. గత నాలుగైదు సంవత్సరాలలో వీథిలైట్స్‌కు, అన్‌ప్రొడక్టివ్ యుటిలిటీకి ఎంతవరకు మనం ఎలక్ట్రిసిటీని ఖర్చు పెట్టాము, ప్రొడక్టివ్‌సైడ్‌కు మనం ఎంతవరకు ఎలక్ట్రిసిటీ ఇచ్చాము, అన్నది గీటురాయిగా పెట్టుకొని వీటిని కంపేరిటివ్‌గా స్టడీచేసి ఆ విధంగా ఏ వైపున ఎలక్ట్రిసిటీ ఖర్చు అవుతున్నదో చూసి, అది ఏదైనా అన్‌ప్రొడక్టివ్‌సైడ్‌న డెకరేషన్‌కు ఎలక్ట్రిసిటీ వృధా అయినట్లయితే అది కట్‌చేసి, ప్రొడక్టివ్‌సైడ్ మాత్రమే, ప్రధానంగా ఎగ్రికల్చర్‌కు ఇండస్ట్రీకు ఎలక్ట్రిసిటీ ఇవ్వాలని, అటువంటి పాలసీని తు. చ తప్పకుండా ప్రభుత్వం అనుసరించి, మనకు కొంచెంగా ఉన్న ఎలక్ట్రిసిటీని ప్రొడక్టివ్ సైడ్‌న ఉపయోగించటానికి ప్రయత్నిస్తే ఉపయోగంగా ఉంటుంది. తరువాత ముందు ముందు ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి ఎక్కువైనపుడు ఇంకా దేనికైనా ఎలక్ట్రిసిటీని ఉపయోగించవచ్చును. ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ పాలసీని మార్చవలసి ఉంటుందని అభిప్రాయ పడుతున్నాను. ఆహారధాన్యాల ధరలు పెరగడం, దేశంలో ఆహార కరువు విస్తృతం కావటం- వీటికంతా కారణం ప్రభుత్వమేనని కేవలం ప్రభుత్వం యొక్క బలహీన పాలసీవల్లనే ఇది జరుగుతున్నట్లు ఆ ధోరణి వచ్చేటట్లు చెప్పారు. భారతదేశం ఆహారంలో తరుగుదేశమన్నది ఇవాళ సమస్యకాదు. చాలా కాలంగా

భారతదేశం తరుగు దేశంగా ఉంది. దీనిని తరుగు దేశంగా కాకుండా మిగులు దేశంగా చేసుకోటానికి సర్వతోముఖమైన అభివృద్ధి సాధించి పెరుగుతున్న జనాభాకు తగినంత తిండి అందించటానికి ప్రయత్నం చేస్తున్నారా లేదా, అన్నది గీటురాయి. కేంద్ర ఆహారమంత్రి యీ సమస్య పరిష్కారానికి ఒక దశాబ్దమో, రెండు దశాబ్దాలో పడుతుందని అన్నారు. ఇంకా దీర్గకాలం పడుతుందేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. ఎందుకంటె మనకు 8, 9 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయితేతప్ప ఇవాళ ఉన్న 45 కోట్ల జనాభాకు సరిపోదని నిపుణులు అంచనాలు వేస్తున్నారు. అంత ధాన్యం ఉత్పత్తికి, విస్తృతంగా భూమిని సాగుకు తీసుకురావలసిఉంది. హెచ్చు పంట పండించవలసిఉంది. మనం గత పదిహేను సంవత్సరాలనుండి యీ ప్రయత్నమునకు పూనుకొన్నామా లేదా అన్నది గీటు రాయిగా చూడవలసిఉంది. ఈ లోపల తాత్కాలికంగా సంభవించే ఆహారంలోటు, దానియొక్క దుష్ఫలితాలను ఎదుర్కోటానికి ప్రణాళికలు వేసుకోవలసివస్తుంది. ఇది ఒక రకంగా దీర్ఘకాలిక ప్రణాళిక. దీర్ఘకాలిక ప్రణాళికలో అప్పుడప్పుడు సంభవించే యీ కొరత దుష్ఫలితాలను ఎదుర్కొనుటకొరకు తాత్కాలిక ఆహార పాలసీని సమన్వయంచేసి చూడవలసిఉన్నది. అపోజిషన్ ఏమైనా చెప్పనివ్వండి, ప్రభుత్వ పార్టీ ఏమైనా చెప్పనివ్వండి— యీ దేశంలో యీ డెవలప్ మెంటల్ పాలసీ కొనసాగుతున్నంతకాలం ధాన్యం ధరలు తగ్గుతాయంటే- అది అబద్ధం ప్రచారం చేయడమని నేను అభిప్రాయపడుతున్నాను. నిన్న ఒక గౌరవసభ్యుడు మాట్లాతూ అభివృద్ధి జరుగుతున్నది కాబట్టి, money market లోకి వస్తున్నది కాబట్టి ధరలు పెరుగుతున్నాయని చెప్పారు. ఒక policy introduce చేయడం కొరకై ప్రభుత్వ సభ్యులు ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరిగాదు అని నా అభిప్రాయం. ఇది సరిగాదా అని ఆత్మ పరీక్ష చేసుకోవాలని వారిని కోరుతున్నాను. మనకు కొన్ని స్పష్టమైన లెక్కలు ఉన్నయి. అమెరికాను West Germany ని, చైనాను, రష్యాను పోల్చారు. ఆయనకు లెక్కలు ఉన్నట్లయితే వారి తరపున ఎవరినైనా చెప్పమంటున్నాను. ఏ దేశంలో అయినా సరే ప్రపంచంలో అభివృద్ధి అయిన దేశాలలో కంటె భారత దేశంలో ధరలు చాల తక్కువస్థాయిలో ఉన్నాయని నా అభిప్రాయం. ఇవి పెరుగుతాయని నేను అనుకుంటున్నాను. మన ప్రణాళిక మోతాదులో యింత ఖర్చు పెట్టుకొన్నా ఏ దేశంతో పోల్చినా సరే — ధరల పెరుగుదల, money market రెంటిని పోల్చి చూసినప్పుడు రెండింటి మధ్య ఉన్న గాప్ (gap) ధరల పెంపకం అవుతుందనేది A,B,C,Ds. ఆర్థిక రాజకీయ సూత్రాలు తెలిసివారు ఒప్పుకుంటూరు. ఇవ్వాళ మనం లెక్కలు తీసుకొని చూసినట్లయితే భారత దేశంలో ఉన్న money supply కి — market లో ఉన్న money కి మనం ఉత్పత్తి చేస్తున్న produce ఈ రెండిటి మధ్య ఉన్న gap ఏమిటి అనేది మనకు స్పష్టం అవుతుంది. 1952 నుంచి మనం చూసుకున్నప్పుడు 1964-65 కు ఎంతడబ్బు భారత దేశంలో సరఫరా అయినదని తీసుకొన్నట్లయితే 1952 లో రెండువేల రూపాయలు మాత్రమే money సరఫరా ఉన్నది. ఆ నాడు మన జాతీయాదాయాన్ని ఉత్పత్తిని-అంటే మొత్తం పరుకును దేశంలో ఖర్చు పెడుతున్న డబ్బు, దానికి వస్తున్న ఆదాయం—చూసినట్లయితే ఈ విషయం మనకు

స్పష్టం అవుతుంది. 1955-56 లో మన జాతీయాదాయం 10 వేల కోట్ల చిల్లర రూపాయలు మాత్రమే. 1964-65 లో దీనిని 14,800 కోట్ల రూపాయలకు పెంచుకున్నాము ఇంకా పెంచుకోవడం కొరకు ప్రయత్నం చేస్తున్నాము. 10 వేల కోట్లనుంచి 14 వేలకోట్ల వరకు పెంచుకోవడంకొరకు పెంచిన పెట్టుబడి ఎంత అనేది ధరలయొక్క స్థిరీకరణ ప్రభావం మీద పనిచేస్తుంది. ఆ basis మీదనే దేశంలో ధరలు పెరిగినాయి అనేది స్పష్టమైన విషయం. 1955-56 లో మనం సగటున 2,200 కోట్ల రూపాయలు మాత్రమే సాలుకు ఖర్చుపెడుతూ వచ్చాము. 1964-65 కు 4,700 చిల్లర కోట్లకు సాలుకు, భారతదేశంలో money supply పెరిగింది. రెండు వేల నుంచి cent per cent కు పెరిగింది. ఈ పెరిగిన దానికి జాతీయాదాయం ఏ శాతంలో పెరిగిందని చూసుకున్నప్పుడు- 88.8 వంతులు money supply పెరిగింది, జాతీయాదాయం 52.3 మాత్రమే పెరిగింది. అంటే-83 % money supply ఉంటే, 52 % జాతీయాదాయం ఉన్నది. ఈ రెండింటిమధ్య 30 % gap ఉన్నదనేది దృష్టిలో పెట్టుకోమని నేను కోరుతున్నాను. ప్రజలకు మనం నిజం చెప్పకుండా దేశానికి నిజం చెప్పకుండా ధరలు తగ్గుతాయని ఆ Act చేస్తున్నామని, ఇది చేస్తున్నామని వెంటనే supply వస్తుందని భ్రమలు కల్పించి ఆ రకంగా దేశాన్ని తప్పుమార్గంలో పెట్టడంకొరకు ప్రయత్నం చేయవద్దని నా విజ్ఞప్తి. 1955-56 నుంచి ధరల పెంపకాన్ని చూసినట్లయితే యివ్వాళ్టికి 49.9 సగటు వ్యాపారధరలు పెరిగినాయని తెలుస్తున్నది. Money supply జాతీయాదాయానికి, productivity కి మధ్య gap దాదాపు 35 % ఉన్నదని ఒప్పుకున్నాము. అది యివ్వాళ సగటు 40 % వరకు టోకు ధరలు పెరిగినాయనేది మనం స్పష్టంగా ఒప్పుకోవలసి ఉంటుంది. అందువల్ల ప్రభుత్వమే దీనిని పెంచింది · అంటే అర్థంలేని విషయం. స్వతంత్రపార్టీ argument నాకు అర్థం అవుతున్నది. Communist party వారి argument నాకు అర్థంకావడంలేదు. స్వతంత్రపార్టీ స్పష్టంగా చెపుతున్నది. Plan ను మీరు scrap చేయండి. ప్లాన్‌ను పెరికిపారేయండి ఎవరి ఖర్మకు వాళ్ళను వదలివేయండి ధరలుపెరిగితే పెరుగుతాయి. తరుగితే తరుగుతాయి అని చెపుతున్నారు. I can understand that point of view. Supply, demand మీద ఆధారపడి పెరుగుతాయి అని, అందుకని Controlled market అక్కరలేదని, free market వదలివేసినట్లయితే water finds its level మాదిరి ధరలు వాటి level కు పెరుగుతాయని వదలివేయమని ఒక point of view ను వారు present చేస్తున్నారు. కమ్యూనిస్టులు మాత్రం planned economy కావాలి అంటారు. State ownership of property కావాలి వీటన్నిటికి కావలసినంత డబ్బుకావాలని వాళ్ళే demand చేస్తారు. అది correct అయినట్లయితే ఆ ఫలితాలు సాధించుకొనే కొరకు time gap ఉంటుందనేది వారికి అర్థంకాదా అని నేను అడుగుతున్నాను. 200 కోట్ల రూపాయలు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పెట్టాము. 200 కోట్ల రూపాయలకు వడ్డీ రాదుగదా! వాటి returns రావడంకొరకు 10 ఏండ్లు పడుతుందని అంచనా వేస్తున్నాము. ఈ లోపల market లో supply అయ్యే money ఎక్కడికి వెడుతుంది అంటారు. Prices రూపంలో అది మార్కెట్‌లో మనకు కనిపించవలసి

ఉంటుందిగదా ! అందువల్ల మన planned economy continue అయి take off stages వచ్చి, జనాభా ఎంత ఉన్నదో ఉత్పత్తిదారుకు ఎంత కావలసి ఉంటుందో ఆ మేరకు మన produce వచ్చినప్పుడు prices low అవుతాయేమోగాని ఈ లోపల money supply, productivity కి మధ్య ఉన్న gap మాత్రం prices రూపంలో కనబడుతుందనేది సత్యం. అది A.B.C.D's ఈ విషయాన్ని ప్రభుత్వ సభ్యులు, వేరెవరూ భయపడకుండా ప్రజలకు present చేయవలసి ఉన్నదని నేను ప్రభుత్వానికి చెపుతున్నాను. ఇది దాచి పెట్టినప్పుడు యింకా దుష్ఫలితం వస్తుంది. Plan scrap చేసుకుంటామా? చేసుకోలేము. చేసుకున్నట్లయితే అసలుకే మోసం వస్తుంది. దేశం అంతా దెబ్బతింటుంది. Plan ను scrap చేసుకోకుండాముందుకు వెడతామా ! ముందుకు వెళ్ళినప్పుడు యిటువంటి ఫలితాలు take of stage వచ్చేంతవరకు భరించవలసిఉంటుంది. N G.Os వారికి సరైనడబ్బు యివ్వడంలేదని సక్రమంగా చేయడంలేదని అంటున్నారు. తప్పకుండా యివ్వాలనే వాళ్ళలో నేను ఒకడిని. ఒక basic wage కూడ కావాలని నేనుకోరుకున్నాను. ప్రభుత్వంచేసిన ప్రకటనలో ఒక విషయం ఉన్నది. 80 రూపాయలు మొదలుకొని 600 రూపాయలు వరకు ఏ విధంగా D. A. Government యిస్తామని అన్నదో ఆ ప్రకటించిన సూత్రాలతో నేను అంగీకరించలేకపోతున్నాను. Oposition వారు యితరులు యింకా పెంచమంటున్నారు. డబ్బువున్నట్లయితే యింకా పెంచవలసిందే. ఎంత అయితే ధర పెరుగుతూ ఉంటుందో ఆ point కు వాళ్ళకు D.A. పెంచి, యివ్వాళ మార్కెట్ పెరుగుదువల్ల వచ్చే నష్టం వాళ్లకు కలుగకుండా చూడడం కొరకు నేను అంగీకరిస్తాను. అది ప్రభుత్వంయొక్క ఆర్థిక స్థోమతు మీద యితర కారణాల మీద ఆధారపడుతుంది. ఆ రకంగా చేయవలసిందే. నేను ఒప్పుకుంటాను కాని మీ సూత్రం ఏమిటి? 80 రూపాయలు సంపాదించేవాడికి 8 రూపాయలు D.A. యిస్తున్నది. 600 రూపాయలు సంపాదించేవాడికి 25 రూపాయలు D.A. వస్తుంది. ఇది సోషలిజమా, ఇది ఆర్థిక వ్యత్యాసాలను సవరించే విధానమా అని నేను అడుగుతున్నాను. ఇదే పద్ధతిని యివ్వాళ N. G. O's Organisation support చేస్తున్నారు. Opposition కూడ support చేయడం నాకు అర్థంకావడలేదు. సోషలిజం మాట్లాడతాము. సమానత్వం మాట్లాడతాము. 80 రూపాయలు లోపల ఉండేవాళ్ళకు 25 రూపాయలు D. A. కావాలని, 300, 400 పైన 600 రూపాయలవరకు ఉండేవారికి 3 నుంచి 5 రూపాయలవరకు పెంచాలని నా సూత్రం. తక్కువ ఉన్నవాడికి ఎక్కువ చేయడం అనే సూత్రం కావాలి గాని ఎక్కువ ఉన్నవాడికి పెంచుకుంటూ పోవడం అనేది ఎక్కడ ఆర్థిక సమానం అవుతుందో నాకు అర్థం కావడం లేదు. Collectors కు 200 రూపాయలు యిచ్చారు. 1,000 రూపాయలు వచ్చే కలెక్టర్లకు, చాలక 200 రూపాయలు పెంచితే 80 రూపాయలు ఉండే వాడికి 5 రూపాయల allowance ఎట్లా చాలుతుందో నాకు అర్థం కాలేదు. Government officials గాని, వ్యవసాయ కూలీలు గాని, shop employees కానివ్వండి, రైతులు కానివ్వండి minimum basis ఒక దానిని పెట్టండి. 200, 300 రూపాయలు యింత minimum ఉంచేతప్ప ఈ దేశంలో బ్రతకడానికి వీలు లేదని, మన జాతీయ ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని, సంపదను దృష్టిలో పెట్టుకొని,

జనాభాను దృష్టిలో పెట్టుకొని basis ను quote చేయండి. పై వాళ్ళకు రెండు వేలు, మూడు వేలు పెంచుకుంటూపోతే క్రింద వాళ్ళకు పెంచాలంటే సాధ్యం కాదు. అందుకని పై వాళ్ళకు ఎక్కడ limit చేయాలో క్రింది వాళ్ళకు ఎక్కడికి దించాలో ఒక basis పెట్టండి. ఆ basis నుంచి అప్పుడప్పుడు ధరలు పెరిగి నట్లయితే తాత్కాలికంగా point కు యింత అని allowance యిచ్చుకుంటా రండి. నాకు అభ్యంతరం లేదు. కాని ఒక సమాన basis లేకుండా దీనిని ఆలోచించవద్దని, ఒక basis పెట్టి చేసినప్పుడే న్యాయం కలుగుతుందని అభిప్రాయ పడుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. బాలకృష్ణయ్య :— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంపైన అభినందన తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు మీ దృష్టికి తేదలిచినాను. మనకు మూడు పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయినప్పటికి కూడ రాయలసీమ జిల్లాలలో మాత్రం కరువు నివారణ పథకాలు గాని, ఎలాంటి ప్రత్యేకమైన చర్య ప్రభుత్వం తీసుకోలేదని, అది రాయలసీమలో ఉన్న ప్రజల యొక్క దురదృష్టం అని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. ఈ సంవత్సరం చిత్తూరు జిల్లాలో వర్షం లేక పైరులే వేయలేదు. ఇంతవరకు విత్తనాలు వేయలేదు. బావులలో నీళ్ళు లేవు. త్రాగడానికి కూడ నీళ్ళు లేవు అని మనవిచేస్తున్నాను. అక్కడ ఉన్న ప్రజలందరు జీవనాధారం లేక neighbouring states కు, యితర రాష్ట్రాలకు వలస వెడుతున్నారని, ప్రజలంతా యిబ్బంది పడుతున్నారని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ విషయాన్ని అనేక పర్యాయములు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికి temporary reliefs యివ్వడమేగాని permanent గా అక్కడ కరువును నివారించడానికి, అక్కడ ఉన్నటువంటిప్రజలకు శాశ్వతమైన ఏర్పాట్లు చేయడానికి ఎలాంటి చర్య కూడ యింతవరకు తీసుకోలేదు. అప్పుడప్పుడు temporary గా remission యిచ్చినంత మాత్రానరాయలసీమ ప్రజలయొక్క కష్టాలను తీర్చగలుగుతారా . ఈ ప్రభుత్వంవారు ?ప్రభుత్వం చేసినటువంటి plan ఏమిటి ? ఈ ప్లానే చాల defective plan అని నేను అంటున్నాను. ఈ ప్లాన్ తయారుచేసే వారికి విచక్షణాశక్తి పూర్తిగాలేదు. ఎక్కడ కరువు ప్రాంతం వున్నది, ఎక్కడలేదు, ఎక్కడ బాగా పండుతుంది ఎక్కడ అసలు పండదు, ఎక్కడ నీళ్లు వున్నవి, ఎక్కడలేవు, ఏ ప్రాంతాలు పూర్తిగా వర్షం పై ఆధారపడవలసి వున్నది, ఏ ప్రాంతం ఆ అవసరం లేకుండా వున్నవి, అనే ముఖ్యమైన విషయాలను వారు గమనించకుండా యీ ప్లాన్స్ తయారు చేస్తున్నారు ఈ ప్లాన్స్ చూస్తుంటే వారికసలు ఆ విచక్షణా శక్తి వున్నట్లుగా కనిపించడంలేదు రాయలసీమ జిల్లాలేగాకుండా, శ్రీకాకుళంవంటి జిల్లాలుకూడా వర్షంపై ఆధార పడి చాలా యిబ్బందులపాలు అవుతున్నవి. ప్రభుత్వం యీ విషయం ప్రత్యే కంగా గమనించవలసి వుంటుందని మీద్వారా మనవిచేస్తున్నాను. చిత్తూరు జిల్లాలో వున్న చిన్న చిన్న ప్రాజెక్టులకు ఒక్కొక్క దానికి 5 లక్షలు అవుతుంది. అంతకంటే ఎక్కువేమీ కాదు. మొత్తం 50 లక్షల రూపాయల ఖర్చుతో చిత్తూరు జిల్లా మొత్తానికి నీటి వసతి కల్పించవచ్చును. కాని, ప్రభుత్వం అటువంటి శ్రద్ధ తీసుకోవడం లేదు ఎస్టిమేట్సు, సర్వేలు మొదలైనవి జరుగుతున్నా అమలు

పెట్టడానికి మాత్రం ప్రభుత్వం పూనుకోవడంలేదు. ఎందువలన ప్రభుత్వం యీ విషయాన్ని పట్టించుకోవడం లేదో నాకు అర్థం కావడంలేదు. అలాగే బావుల ద్వారా నీటి వసతి కల్పించుకోవడానికి విద్యుచ్ఛక్తి యివ్వవలసిన అవసరంవున్నది. రాష్ట్రం మొత్తం మీద యీ విషయంలో ప్రభుత్వం యిస్తున్న సహాయం పొందలేకపోతున్న జిల్లా ఒక్క చిత్తూరుజిల్లా యేనని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. అన్ని జిల్లాలలోను కొద్దో గొప్పో ప్రాజెక్టులు వున్నవి. చిత్తూరు జిల్లాకు మాత్రం అటువంటి అవకాశంలేదు. అందువలన నీటి వసతి విషయంలో అక్కడ చిన్న చిన్న చెరువులు, కుంటలపై ఆధార పడవలసి వస్తున్నది అందువలన, అక్కడ విరివిగా విద్యుచ్ఛక్తి యివ్వవలసినదిగా తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడంవలన అక్కడ ప్రజలు పడుతున్న కష్టాలను నివారించడానికి వెంటనే రిలీఫ్ మెజర్స్ తీసుకోవాలని కూడా నేను ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నాను.

ఈ సందర్భంలో వ్యవసాయదారుల సాధకబాధకాలనుగూర్చి కూడా రెండు మాటలు మీద్వారా ప్రభుత్వానికి మనవిజేయదలచుకున్నాను. జపాన్‌వంటి దేశాలలో కలెక్టివ్ ఆర్గనైజేషన్ వుండడంవలన రైతులు తమ కష్టసుఖాలను ఎప్పటికప్పుడు చెప్పుకోవడానికి వీలువున్నది. ప్రభుత్వంకూడా ముఖ్యమైన పాలసీల విషయంలోను, ధరలు నిర్ణయించే సమయంలోను రైతులను సంప్రదించిచేయడం జరుగుతూ వుంటుంది. కాని, మనదేశంలో, మన రాష్ట్రంలో అటువంటిదేమీలేదు. కలెక్టివ్ ఆర్గనైజేషన్స్ లేకపోవడంవలన రైతులు తమకు కావలసిన సదుపాయాలేమీ పొందలేకపోతున్నారు. యన్.జి.ఒస్ లాగానో, మరొకరిలాగానో రైతు గనుక కాడి కట్టకుండా వూరుకుంటే మన పని ఏమవుతుంతో ఒక్కసారి ఆలోచించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అందువలన, ప్రభుత్వం రైతులకు కావలసిన సదుపాయాలను సక్రమంగా ఏర్పాటుచేయాలి, మనది ముఖ్యంగా వ్యవసాయ రాష్ట్రం. అగ్రికల్చరల్ ఫినాన్షియల్ కార్పొరేషన్ మన రాష్ట్రానికి ఎక్కువ డబ్బు యిచ్చేట్లుగా మన ప్రభుత్వం చూడాలి. మనం మన రాష్ట్రం నుండి 7 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సెంట్రల్ గవర్నమెంటుకు సప్లయ్ చేస్తున్నాం. ఎంతో ఫారిన్ ఎక్స్‌ఛేంజికి కూడా మనం తోడ్పడుతున్నాం. తదనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా మన రాష్ట్రంలో వ్యవసాయ అవసరాలను గుర్తించి, తోడ్పడాలి. కాని, ఆచరణలో ఆ విధమైన దృక్పథమేమీ కనబడడంలేదు. గత సంవత్సరం లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్స్ ద్వారా రైతులకు పంపకం చేయడానికి 6 కోట్ల రూపాయిలు యిస్తే, యీ సంవత్సరం మూడు కోట్లు మాత్రమే యిస్తున్నారు అని తెలుపడానికి నేను విచారిస్తున్నాను. వ్యవసాయంపై ఎక్కువగా ఆధారపడివున్న రాష్ట్రానికి యీ సహాయం మరింతగా అందవలసిన అవసరాన్ని గుర్తించడానికి గాను మన ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తీసుకురావాలని చెబుతున్నాను. లేకపోతే మన రాష్ట్రంలోని రైతులకు సహాయం చేయడం మనకు చేత కాదని కూడా నేను యీ సందర్భంలో మీద్వారా ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను. నాగార్జునసాగర్, శ్రీశైలం వంటివి పెద్ద ప్రాజెక్టులు దేశానికంతటికి ఆహారం సప్లయ్ చేయవలయుననే ఉద్దేశముతో

యిక్కడ వీటి నిర్మాణం జరుగుతున్నది. ఇటువంటి వాటిని కేంద్రమే చేపట్టడానికి ఎందుకు పూనుకోవడం లేదు? కేంద్రం గనుక తీసుకోకపోయినట్లయితే, వెంటనే వాటి పనిని నిలిపివేసి, కేంద్రంపై వత్తిడి తీసుకురావలసి వున్నది. మన రాష్ట్రంలో రైతులకు లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్సునుండి యిస్తున్న అప్పులలో 93 పర్సెంట్ కలెక్ట్ అవుతున్నది. దేశంలో మన రాష్ట్రం యీ విషయంలో మొదటి స్థానం పొందుతుంది. కాని, ఇక్కడ యీ లోన్స్ మాత్రం రెస్ట్రిక్టెడ్ పర్పసెస్ కొరకు మాత్రమే యిస్తున్నారు. అలాగాకుండా, అన్ని పనులకు యీ లోన్స్ దొరికేట్లుగా చేయాలని ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను.

రైల్వేజోన్ ఏర్పడబోతున్నదని గవర్నరుగారి ప్రసంగములో ఉన్నది. అందుకు చాలా సంతోషం. ఇప్పుడు కొన్ని కొత్త లైన్సు వేస్తున్నారు. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పవలసి వున్నది. రేణిగుంటనుండి తిరుపతికి యిప్పుడు మీటర్‌గేజ్ వుంది. దానిని బ్రాడ్‌గేజ్ చేయవలసిన అవసరం ఎంతయినా వున్నది. కేంద్రంవద్ద యీ ప్రతిపాదన వున్నది. కాని, యిప్పుడు ఫైనాన్షియల్ జస్టిఫికేషన్ అనే సాకుతో దానిని తీసుకోము అంటున్నారు. ఆ విధంగా వారుచెప్పడం చాలా అన్యాయం. ఈ రోజున వెంకటేశ్వరుడు లేకపోతే రైల్వే శాఖకు ఎంత ఆదాయం వచ్చి వుండేదో ఒక్కసారి ఆలోచిస్తే తెలుస్తుంది. దేశం మొత్తం మీద యాత్రికులు ప్రతిరోజూ లక్షలకొలది వచ్చి వెడుతూ ఉంటారు. దీనివలన లెక్కలేనంత ఆదాయం రైల్వేశాఖకు వస్తున్నది. కాని, రాష్ట్ర ప్రభుత్వం ఎంత చిన్న విషయాన్ని చెప్పినా కేంద్రం ఎందువలన ఉపేక్ష చేస్తున్నదో నాకు అర్థం కావడంలేదు. మనం ప్రతి విషయంలోను గట్టి ప్రయత్నం చేసి, వత్తిడి తీసుకువచ్చి పనిచేయవలసి వుంటుందని మనవిజేస్తున్నాను. తిరుపతినుండి రేణిగుంటకు బ్రాడ్‌గేజ్ చేసే ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇంక, ఎడ్యుకేషన్ డైరెక్టొరేట్‌ను బైఫర్‌కేట్ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇది చాలా బాగుంది. ఎడ్యుకేషనల్ స్టాండర్డ్సు, పరిపాలన సమర్థవంతంగా నడపడానికి యిది చాలా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను. విద్యార్థులు జ్ఞానార్జనకు, ఉన్నత పరిశోధనకు కూడా యిది దోహదకారి అవుతుందని అనుకుంటున్నాను. సూపర్‌విజన్‌కు కూడా యిది తోడ్పడుతుందనే విషయంతో నేను అంగీకరిస్తున్నాను. అయితే యీ డైరెక్టొరేట్ మూడు విభాగాలుగా —ఎలిమెంటర్, సెకెండరీ విద్య, పరీక్షలకు సంబంధించి ఒకటి, కాలేజి ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఒకటి, టెక్స్ట్‌బుక్స్, లైబ్రరీస్‌కు సంబంధించి ఒకటి— యీ విధంగ మూడు డైరెక్టొరేట్స్ ఏర్పడాలని నేను కోరుతున్నాను. కాలేజి విద్య, టెక్స్ట్‌బుక్స్ లైబ్రరీస్ అన్నీ కలిపి ఒక డైరెక్టొరేట్ ఏర్పాటు చేయాలనుకోవడం బాగాలేదని, టెక్స్ట్‌బుక్స్‌కు, లైబ్రరీస్‌కు ప్రత్యేకమైన డైరెక్టొరేట్ వుండాలని, దానివలన చాలా అనుకూలంగా వుంటుందని, ఎఫెక్టివ్ సూపర్‌విజన్‌కు అవకాశముంటుందని నేను మీ ద్వారా ప్రభుత్వానికి మనవి జేస్తున్నాను.

శ్రీ పి. శ్యామసుందరరావు (ఆచంట):—అధ్యక్షా, మనదేశమును పరిపాలిస్తున్న పార్టీ తాను సోషలిజం కోసం కృషి చేస్తున్నట్లుగా చెబుతోంది. 15-16 సం. ల వారి పరిపాలన తరువాత వారు తెస్తున్న సోషలిజం ఏమిటో యిప్పటికీ ఎవరికీ అర్థంకాని పరిస్థితిలో వుంది. గవర్నరుగారి ఉపన్యాసం గాని, మాకు యిచ్చే ప్రభుత్వ లెక్కలుగాని ప్రణాళికలు వేసి అమలుజరిపిన తరువాత దేశంలోని ప్రజలలో ఆర్థికంగా, సాంఘికంగా— ఇతర అన్ని రంగాలలోను వున్న వ్యత్యాసాలు ఎంతవరకు తొలగినాయో చెప్పడంలేదు. అట్టడుగున్న ప్రజానీకం ఏ పర్సంటేజిలో అభివృద్ధి అవుతున్నారనే లెక్కలు యిస్తే అర్థం చేసుకోగలముగాని ఉక్కు ఫ్యాక్టరీ పెట్టడం కోసం, అడిగాము, వారు యిస్తామని, ఆలోచిస్తామని అన్నారు, ఆ వంతెన కట్టాము, యీ వంతెన కట్టాము అని చెబితే అసలు యిటువంటి పనులు ఏ ప్రభుత్వమైతేమాత్రం చేయదు? ఇటువంటి ఫ్యాక్టరీలవంటివి కట్టని ప్రభుత్వం సవ్యమైన ప్రభుత్వం అవుతుందా? కాబట్టి, అక్కడ అది కట్టాము, ఇక్కడ యిది కట్టాము అని చెప్పడం కాకుండా, సమాజంలో వున్న వ్యత్యాసాలను పోగొట్టడానికి ఎంతవరకు కృషిచేశాము, ఎంతవరకు పోగొట్టగలిగాము అనేదిచెప్పాలి. అందుకు ప్రణాళికలు ఉపయోగపడుతున్నాయా లేదా అనేదికూడ స్పష్టీకరించాలి తప్ప అది కట్టాము, ఇది కట్టాము అని చెబుతుంటే మాకు ఏమీ కట్టలేదని లేని జిల్లాలవారు అడుగుతున్నారు. సోషలిజం స్థాపించడంకోసం యీ చెప్పే విషయాలు ఏమీకూడ తోడ్పడం లేదని, సోషలిజం నిర్మాణానికి ఇవి దోహదం చేయవని మనవిచేస్తున్నాను. తరువాత, గవర్నరుగారి ప్రసంగం కేవలం, ముఖ్యమంత్రిగారు విజయం సాధించి బయటపడిన తరువాత, వారికి అర్పించిన ప్రశంసా పత్రంగా వుంది. కేవలం ప్రచారంకోసం తెచ్చిన ఒక పత్రంగా మాత్రమే కనపడుతోంది. హరిజనులకు- ఏ గ్రామాలకైతే విద్యుచ్ఛక్తి వుందో అక్కడ హరిజనవాడకు కూడ తీగ లాగిస్తాం అన్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చినతరువాత అట్టడగున వున్న ప్రజానీకం అంతా కూడ చాల నికృష్టమైన జీవితాలకు లోనవుతున్నారు. ధరలు పెరగడం, ఆహార ధాన్యాలు, కిరసనాయిలు వంటివి దొరకక పోవడం చూస్తున్నాము. కనీసం, వారు తల దాచుకోడానికి యిళ్లుకూడ యిప్పటికీ మనం కల్పించలేకపోయాము. ప్రభుత్వం జిల్లాకు ఒకటి, ఒకటిన్నర లక్షలు కేటాయిస్తే అది ఒకటి రెండు గ్రామాలకే చాలడంలేదు. ఈ 16 ఏండ్లనుంచి చేసిన కృషివల్ల హరిజనుల ఇండ్లస్థలాల సమస్య ఒక 25 పర్సెంటు తగ్గించామనిగాని, 50 పర్సెంటు తగ్గించామనిగాని చెప్పడానికి ఎక్కడా కనబడదు. అట్టడుగునవున్న హరిజనులకు ఏదో చేశామని చెప్పాలి కాబట్టి యీకరెంటుతీగలాగిస్తామని చెప్పినటుగా కనిపిస్తోంది. కరెంటు కాదు,వారు నిలవడానికి,తలదాచుకోడానికి నీడ,తినడానికితిండి,విజ్ఞానవంతులు కావడానికి చదువుకు తగిన వసతులుముఖ్యంగాకల్పించాలి.అది ఉపన్యాసంలో ఎక్కడాలేదు.కాందిశీకులకు పునరావాసం కల్పించడానికి ఒకపథకంవేశా.ము కేంద్రప్రభుత్వంఒప్పుకుంటే చేస్తాముఅన్నారు.కాందిశీకులు పడుతున్నబాధలగురించి

అనేకమంది శాసనసభ్యులు యిదివరకు కూడ చెప్పడం జరిగింది. ఆ కాందిశీకుల బిడ్డలు చదువుకోవాలంటే వారు వచ్చినచోటనుంచి సర్టిఫికేట్స్ తెచ్చుకున్నా కూడ మన దేశంలో వారిని ఏ క్లాసులో చేర్చుకోడానికి అర్హులు అనే విషయం తేల్చక, ప్రభుత్వం ఇంతవరకు చేర్చలేదు. క్రిందివారు ఇన్‌స్ట్రక్షన్సు లేవని చేర్చు కోడానికి నిరాకరిస్తున్నారు. వారికి, ఇళ్ళు, వాకిళ్లు లేవు. స్కూల్సులో చేరినచోట్ల కూడ స్కాలర్‌షిప్స్ సదుపాయం లేదు. కొంత మంది ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూటులో చేరినవారున్నారు. వారికి 25 రు. ల స్టయి ఫండ్ యిస్తామని ప్రభుత్వ చెబుతోంది. హైదరాబాదులో ఒక స్టూడెంటు వున్నాడు. ఇళ్లు, వాకిళ్ళు లేవు కదా, 25 రు. లు యిస్తే ఎట్లా జీవించాలి, ఎట్లా వుండాలి, ఎట్లా చదవాలి? కాబట్టి, వారికి ప్రత్యేకమైన భృతి కలిగించాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో పనిచేసేవారికి 80 పర్సంటు డి. ఎ. జీతంతో కలపాలని నవంబరు 64 లో ప్రభుత్వం జి. ఒ. అది ఇంతవరకు అమలు జరపలేదు. వారిని రూల్సుకు వ్యతిరేకంగా విపరీతంగా ట్రాన్స్‌ఫర్సు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం ప్రావిడెంటు ఫండు పనిచేసేవారికి పంపించాలని వుంది. ఇదికూడ పంపించడంలేదు. ప్రావిడెంటు ఫండు ఎంత ఉందో వారికి తెలియదు. అవి వారు వినియోగించుకోవాలంటే ఎంతవుందో తెలియకపోతే అవ కాశంలేదు. అది పరిశీలించాలని కోరుతున్నాను. ఎన్.ఎమ్.ఆర్. వర్కర్సు ఎలక్ట్రి సిటీ డిపార్టుమెంటులో వున్నారు. వారికి నిర్ణయించిన రోజు భత్యం యీ నాడు పెరిగిన ధరలదృష్ట్యా చాలదు. 2.75 రు. ల భృతి యిచ్చేటట్లుగా ఆలోచించాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటులో మూడు పండ్ల సర్వీసునున్న పనివారిని పర్మనెంటు చేయాలన్న నిబంధన పెట్టాలని కోరుతున్నాను. ఇంత వరకు ఎంత సర్వీసు వున్నప్పటికీ కూడ పర్మనెంటు చేసే ఆలోచన చేయడంలేదు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం తాలూకా పెన్నాడ అగ్రహారం ఆ అగ్రహారం 1770 లో గ్రాంటు అయింది, 1955 లో హైకోర్టు ఎస్టేటుగా డిక్లేర్ చేసింది. అప్పటినుంచి ప్రభుత్వం దాని మీద పన్నులు, అద్దెలు వసూలు చేస్తోంది. ఆ ఈనాందారులు అన్ని తరహాల కోర్టులకు వెళ్ళి ప్రయత్నం చేసినప్పటికీ కూడ యీనాందారుకు వ్యతిరేకంగానే తీర్పులు వచ్చాయి. అది ఎస్టేటు అని తీర్పు వచ్చినతరువాత యీనాందారు కొంత మంది రౌడీలను తీసుకువెళ్లి రైతులమీద దాడులు చేసి బలవంతంగా భూములనుంచి తొలగించాలని ప్రయత్నం చేస్తున్నాడు. [illegible] నాలుగు మాసాలక్రితం 200 మంది రౌడీలను తీసుకువెళ్ళి-రైతులను తొలగించడానికి ప్రయత్నించడం—వారందరిని హాస్పిటల్సులో చేర్చడం ఇప్పుడు కేసులు నడుస్తున్నాయి. ఇటువంటి పరిస్థితి రాబోతుందని, మాకు రక్షణ కల్పించాలని రైతులు పోలీసువారికి పిటిషనులు పెట్టుకున్నా ఆ వీర వాసరం సబ్ ఇన్‌స్పెక్టరు పూర్తిగా యీనాందారుకు లోబడి ఏ విధమైన రక్షణ యివ్వలేదు. చివరకు రైతులను కొట్టడం జరిగింది. ఇదైన తరువాత తహశీల్దారుకు రిప్రజెంట్ చేస్తే 144 వ సెక్షను ఉపయోగించి, రైతులను భూముల నుంచి తొలగించడానికి వీలులేదని చెప్పడం జరిగింది. 144 సెక్షను ఉండడానికి ఒక నెలమాత్రమే యివ్వడం జరిగింది. ఇప్పటినుంచీ యీనాందారు మళ్లా తన ప్రయత్నాలు—కేంద్రీకరణ చేస్తున్నాడు.

ప్రభుత్వం ఎస్టేటు అని డిక్లేరు చేసినతరువాత—సర్వే చేసి రఫ్ పట్టాలు ఎందుకు యిష్యూ చేయలేదు? జాగు ఎందుకు? వెంటనే సర్వేచేసి, పట్టాలు యిప్పించే కార్యక్రమం త్వరలో పూర్తి చేయాలని కోరుతూ విరమిస్తాను.

(శ్రీ) ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం) అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి—తెచ్చిన అభినందన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. గవర్నరుగారి ఉపన్యాసంలో యీసారి చాల ముఖ్యమైన విషయాలను మన దృష్టికి తెచ్చారు. మిత్రులు, అది బ్రహ్మానందరెడ్డిగారి అభినందన పత్రంగా వుందన్నారు. బ్రహ్మానందరెడ్డిగారు అనేక ముఖ్యమైన కార్యక్రమాలు సాధించారని చెప్పుకోవడంలో మనందరంకూడ గర్వించాలి. మంచి కార్యక్రమాలు చేసినప్పుడు అభినందనలు చెప్పడం ఎంతైనా అవసరం. ఇది కేవలం బ్రహ్మానందరెడ్డిగారిని పొగడడం కాదు, వారు సాధించిన ఘనకార్యాలు ప్రజలకు తెలపాలి. తరువాత, శాసనసభ్యులు వారికి అభినందలు చెప్పవలసిన అవసరం ఎంతైనా వున్నది, ఉక్కు కర్మాగారం విషయంలో ఆ కమిటీ వారు విశాఖపట్టణం రికమెండ్ చేసినందుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. సెంట్రలు గవర్నమెంటుకూడ తప్పకుండా విశాఖపట్టణమునకు యిస్తుందనే ఆశ నాకు వుంది. అదిగాక, రైల్వే మండలిని స్థాపించుకున్నాము. అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ—ధైర్య సాహసాలతో యీనాడు రాష్ట్రంలో తెచ్చింది బ్రహ్మానందరెడ్డిగారే, అది చాల అవసరం. ఈనాడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాగించుకుంటున్నా ఎక్కడో ఒక లోటు వుంటున్నది అంటే దానికి కారణం అడ్మినిస్ట్రేటివ్ మెషినరీ బాగా లేదని గత పదేళ్లనుంచి శాసనసభలో అందరం కూడ చెప్పుకుంటున్నాము. ఈవేళ ఇంత పట్టుదలతో ప్రభుత్వంలోని పెద్దలు పూనుకుంటున్నా ఆచరణలో తప్పుదారిలో పడిపోయే అవకాశం వస్తున్నది. Administrative machinery బాగా లేకపోవడమే కారణము. దానిని reform చేయాలనే ఆలోచనను గత పది సంవత్సరాలుగా శాసనసభలో చెబుతూనే వస్తున్నాము. ఎన్ని reforms తీసుకువచ్చినా దానిని తీసుకురాకపోతే తృప్తి ఉండదనే ఉద్దేశంతో బ్రహ్మానంద రెడ్డిగారు తీసుకువచ్చారు. అందుకు వారికి అభినందనలు అర్పిస్తున్నాను. రైల్వే మండలం వచ్చినందుకుకూడా అభినందించవలసిందే. అయితే అందులో విశాఖపట్నం, గుంతకల్లు డివిజన్లను కలుపలేదు. కొన్నికొన్ని విషయాలు చూస్తూంటే కేంద్ర ప్రభుత్వం ఏవో తగవులు పెట్టాలని ఆలోచిస్తున్నదేమో అనిపిస్తున్నది. రైల్వే జోన్ ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నపుడు, విశాఖపట్నం ఆంధ్రదేశంలో ముఖ్యమైన భాగంగా ఉంటున్నపుడు, విశాఖపట్నం, గుంతకల్లు డివిజన్లను విడిచిపెట్టడంలో ఉద్దేశం ఏమిటి? మరల agitation రావాలనా? గోదావరి బ్రిడ్జి విషయంలోకూడా అదే చేసారు. కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాను. ఈవిధమైన ఆలోచనలు చేస్తూ ప్రజలలో ఆందోళనకు దారి ఎందుకు కలిగిస్తున్నారు? రాష్ట్రప్రభుత్వాలతో ఆలోచనలు చేసుకుని ఒక నిర్ణయానికి వచ్చి ముందుకురండి కాని ఆందోళనకు అవకాశం కల్పించవద్దు అని మనవిచేస్తున్నాను. మాకు పర్లాకిమిడ line ఒకటి ఉంది. అది పర్లాకిమిడి మహారాజా వేసుకున్నది. దానిని ప్రభుత్వము స్వాధీనం చేసుకున్నది. ఇటువంటి చిన్న విషయాలలోకూడా మనం ఈనాడు అభివృద్ది చేసుకోలేకపోతున్నాము. పర్లాకిమిడి జమీందారుగారు నడిపేటప్పుడు

రైల్వే సక్రమంగా నడిచేది. ఇప్పుడు ప్రభుత్వం చేతిలో సక్రమంగా నడవడంలేదు. టెలిఫోన్ ఇన్‌ఫర్మేషన్‌కూడా సరిగా లేదు. నేను ఎస్. కె. పాటిల్‌గారికి ఉత్తరం వ్రాసాను. Administration లో బలం రావాలంటే weaker link ఎక్కడ ఉందో చూడాలన్నారు. దానిని బలం చేసుకోకపోతే లాభంలేదు, క్రొత్తరైళ్ళు వేసాము అనడంకంటే ఉన్నరైళ్ళు సక్రమంగా నడపలేని దుస్థితిలో ఎందుకు ఉన్నారంటే నేను పరిశీలనచేస్తాను అన్నారు. జనరల్ మానేజరుగారిని లైన్‌కు పంపారు. అభివృద్ధి చేస్తారనే ఆశిస్తున్నాను. ప్రభుత్వం దానినిగురించి పూనుకోవాలని కోరుతున్నాను. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు చాలా వెనుకబడినవని అందరికీ తెలుసు. అక్కడ అశ్రద్ధ జరుగుతుండడం అనేది దురదృష్టకరం. ఒకప్పుడు రాయలసీమకు డెవలప్ మెంట్ బోర్డు అనేది ఉండేది. అక్కడ కొంతవరకు అభివృద్ధి చెందారుకూడా, తెలంగాణా వెనుకబడి ఉన్నా రీజినియల్ కమిటీ రక్షణ ఉన్నది. మాకూ అవకాశాలున్నాయి, 45 అంగుళాల వర్షము అక్కడ పడుతుంది. 30, 40 నదులున్నాయి, కొండలనుంచి వచ్చే గడ్డలున్నాయి. వాటిని జాగ్రత్తగా అభివృద్ధి చేసుకుని పొలాలలోనికి పెట్టుకుంటే శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు గోదావరి, కృష్ణా జిల్లాలకంటె హెచ్చు ధాన్యాలు పండించే అవకాశం ఉన్నది. మంచి భూమి; కష్టపడే రైతు. కారణాంతరాలచేత, జమీందారుల చేతులలో ఉండడం, ప్రభుత్వం చేతులలోనికి వచ్చిన తరువాతకూడా అభివృద్ధి చేయడానికి పూనుకోకపోవడం విచారకరం. ఈ సందర్భంలో ప్రభుత్వానికి ఒకటి మనవిచేస్తున్నాను. మాకు కూడా ఒక డెవలప్ మెంటు బోర్డు స్థాపించాలని తద్వారా రెండు జిల్లాల అభివృద్ధికి తోడ్పడాలని ఆ విధంగా మీరు చేస్తే, ఆ నదులనుంచి వచ్చేనీరు, 50 అంగుళాల వర్షాన్ని సక్రమంగా వినియోగించే ఏర్పాటుచేస్తే అభివృద్ధి చెందుతాము, ఆర్థికవిధానంలో ముందుకు పోవడానికి అవకాశం ఉంటుంది. వెంటనే ఇటువంటి బోర్డును స్థాపించాలని కోరుతున్నాను. ఎన్. జి. వోల విషయం తీసుకొంటే--ఢిల్లీ ప్రభుత్వం కూడా తప్పు చేస్తున్నదేమో అనిపిస్తోంది. ఇవన్నీ కాంగ్రెసు ప్రభుత్వాలు. ఇటువంటి అవకాశం ఇతరులకు ఎందుకు ఇవ్వాలి. వెంకటేశ్వర్లుగారు మూడు లక్షల సంతకాలతో ప్రభుత్వానికి, స్పీకర్‌గారికి బ్రహ్మాండంగా ఇచ్చారు. ఇటువంటి అవకాశం ఎందుకు ఇవ్వాలి ? ప్రభుత్వానికి ప్రభుత్వోద్యోగులకు మధ్య ఇతరులు దూరడానికి అవకాశం కల్పించకూడదని మనవిచేస్తున్నాను. ఈ రెండింటికి అవినాభావ సంబంధం ఉన్నది. భార్యాభర్తలు కాపురంలో కలిసివుంటే ఎంత ఉపయోగిస్తుందో ప్రభుత్వానికి ప్రభుత్వోద్యోగులకు మధ్యకూడా అటువంటి సంబంధం ఉండాలి. కష్టాలు లేవనికాదు. ఉన్నాయి, లేబర్ మాదిరిగా విచ్చలవిడిగా వారిని వదలివేయడం న్యాయంకాదు. ఆందోళన చేసిననాడే రెండు రూపాయలు ఇవ్వాలనే ఆలోచన తప్పు అని మనవిచేస్తున్నాను. ఆలోచన చేయాలి. ఢిల్లీ ప్రభుత్వం, ప్రక్కవున్న రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించుకోవాలి. అక్కడ ఉన్న పరిస్థితులు, ఇక్కడ పరిస్థితులు సక్రమంగా ఆలోచించి ఏ విధంగా వారి కష్టాలు తీరుతాయో ఆలోచించాలి. వారు గోలచేస్తే ఒక అయిదురూపాయలు ఇవ్వడం, మరల ఊరుకుంటే ఊరుకోవడం, ఈ విధమైన గోల చాలా బాధాకరంగా ఉంది. ఫ్యాక్టరీలోని లేబరర్సు మాదిరి, మంత్రులకంటే శాసనసభ్యుల కంటే

పర్మనెంటుగా ప్రభుత్వాన్ని నడుపవలసిన ప్రభుత్వోద్యోగులు వీధులలో జెండాలు పట్టుకుని ప్రభుత్వంపై కేకలు వేసుకుంటూ తిరగడం ప్రభుత్వానికి దేశానికి మంచిపని కాదని మనవిచేస్తున్నాను. నేను ఎన్. జి. వోలకు మనవి చేస్తున్నాను. మీ కష్టాలను గురించి ప్రభుత్వం తప్పకుండా గమనిస్తుందని చెబుతున్నాను, ఒక పర్మనెంటు కమిటీని ఏర్పాటుచేసి వారికి కావలసిన సౌకర్యాలు కల్పించడానికి ఎందుకు తయారు కాకూడదు? దానిలో మంచి చెడ్డలు సంప్రదించుకుని చేస్తే బాగుంటుంది. బహిరంగసభలలో నేను విన్నాను. స్కూలు టీచర్లు, ఎన్. జి. వోలు ఉపన్యాసాలు చేస్తూండడం ఆశ్చర్యం. స్కూల్సులో చదువు చెప్పని టీచర్లు కూడా ఉపన్యాసాలు చెబుతున్నారు. ఈ ప్రభుత్వం ఎవరిది—వారిది, మనందరిది కూడా. లేబరు మాదిరి ఫ్యాక్టరీ వర్కర్లమాదిరి ప్రవర్తించడంవల్ల వారిస్థాయి తగ్గిపోతున్నదేమో. ప్రభుత్వం దానిని గురించి, వారి పరిస్థితులను గమనించడానికి, ఒక పర్మనెంటు బాడీ వేస్తే మంచిది. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వాలు ఆలోచన చేయాలి. హైదరాబాదులో ఉండే కేంద్రప్రభుత్వోద్యోగికి రాష్ట్రప్రభుత్వోద్యోగికి జీతాలలో తేడా ఎందుకు ఉండాలని అడుగుతున్నాను. ఇండియా ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం లేదా? అవసరంవస్తే ఢిల్లీ ప్రభుత్వం ఆదుకోవాలి కాని నా ఉద్యోగికి రు 150 లు ఇస్తాను, మీరుమాత్రం రు. 50 లతో కాలక్షేపం చేయండి అంటే ఏ విధంగా నడుస్తుందని అడుగుతున్నాను. దానిని గురించి serious గా తీసుకోవాలి. గ్రామోద్యోగుల విషయం చాలా విచారకరమైన విషయం. ఒక్కొక్కప్పుడు మనకు తెలియకుండానే కోర్టులలో తీర్పులు వస్తూంటాయి. వాటిని ధిక్కరించాలని నా ఉద్దేశం కాదు. కోర్టులకంటె మనం బలవంతులము. ఏమైనా తప్పులు ఉంటే మనం దిద్దుకునే అవకాశం ఉంది. వారికి ఉన్న హెరిడిటరీ హక్కును తీసివేశారు. అటువంటప్పుడు మీ పరిస్థితి ఇది అని పర్మనెంటుగా ఆలోచన చేయకుండా వారిని త్రిశంకు స్వర్గంలో పెట్టి కలెక్షన్ పేరుతో slackness పేరుతో వందలకొద్ది remove చేస్తే అరాజకానికి దారితీస్తుంది. గ్రామోద్యోగులు దేశభక్తులు, ఈ దేశంలో అరాజకానికి తావులేకుండా law and order ను సంరక్షించుకుంటున్నామంటే గ్రామోద్యోగులే కారణమని మనవిచేస్తున్నాను. వారిపట్ల గౌరవం చూపెట్టి శాసనం తయారుచేసి ఇన్ని సంవత్సరాలు తీసివేస్తామంటే సంతోషిస్తారు. ఉన్నథన్ రిపోర్టు అని ఒకటి వచ్చింది. ఈ ఊరిలోని గ్రామోద్యోగిని బళ్లారి ట్రాన్స్ఫర్ చేస్తే అక్కడ రు. 50 లతో ఉద్యోగం చేస్తాడా? గ్రామోద్యోగి బాధ్యత ఏమిటి? అనేక డెవలప్‌మెంటు కార్యక్రమాలు సాగిస్తున్నాము, ఎవరు వెళ్ళినా గ్రామోద్యోగి ఇంట్లో కాఫీలు త్రాగాలి; ఆయన అక్కడ రిసెప్షన్ ఆఫీసరుగా ఉన్నాడు. బళ్లారి బదిలీచేస్తే నడుస్తుంది అనుకోవడం పొరపాటు. Experts Committee అని వేస్తూంటారు. నాకు ఆశ్చర్యం వేస్తుంది. వారికి అర్థంకాదు. ప్రజల ఉద్దేశాలు, మన తత్వం, ఏమి feel అవుతున్నారనేది తెలుసుకోకుండా ఆఫీసులో కూర్చుని కాగితాలమీద వ్రాసి scientific గా చేస్తామంటే కార్యక్రమంకాదు. ప్రజల ఉద్దేశాన్ని తెలుసుకుని గ్రామోద్యోగుల సమస్యలు, ఎన్. జి. వోల సమస్యల కొరకు ప్రత్యేకమైన bodies appoint చేసి వారికి confidence create చేయవలసిన బాధ్యత

మనపై ఉన్నదని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ (సామర్లకోట) :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం గురించి చాల మంది ప్రతిపక్ష సభ్యులు విమర్శచేశారు. గవర్నరు గారి ప్రసంగం ఒక stereotyped speech గా ఉందని దానిలో ప్రధాన విషయా లను గురించి సక్రమంగా వ్రాయలేదని చెబుతున్నారు. నిజంగా మన రాష్ట్రానికి ఈ రోజున గవర్నరుగావున్న శ్రీ పట్టంథాను పిళ్లైగారు కేరళ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగావుండి, hot bed of politics గా వున్న కేరళ రాష్ట్రాన్ని పరిపాలించిన పరి పాలనా దక్షతకలిగి గవర్నరుగా వచ్చినటువంటివారు ఇటువంటి ప్రసంగం చేశారని ఆ విధముగా విమర్శ చేశారు. కాని నిజంగా అంత పరిపాలనా దక్షత కలిగిన గవర్నరుగారు వచ్చి మనకు ఆ రోజున ప్రసంగం యిచ్చారు. ఆ ప్రసంగంలో ప్రభుత్వం చేస్తున్న కృషిని సమీక్షచేసి గత సంవత్సరంలో జరిగినటువంటి విషయా లను గురించి ఈ సంవత్సరం చేయబోతున్న కృషి గురించి ప్రస్తావించడం సంప్ర దాయం. ఆ సంప్రదాయాన్ని పూర్తి చేశారు. ప్రభుత్వం తరఫున, అయితే ఈ అభినందన తీర్మానాన్ని బలపరచడంలో కేవలం గవర్నరుగారినే కాదు. మంత్రి మండలి కృషినికూడా అభినందించవలసిన అవసరముంది. ఎందుచేతనంటే ప్రతి పక్షంవారు అనుమానించిన విషయాలు సంకోచించిన విషయాలు Action Commission వేసుకున్న ప్రతి విషయం నెరవేరుతున్నందుకు సంతోషం. ఒకానొకప్పుడు రైల్-కమ్-రోడ్డు బ్రిడ్జి వస్తుందా రాదా అని అనుమానం గోదావరిపై బ్రిడ్జి అవుతుందా కాదా అని అనుమానం ప్రతిపక్ష సభ్యులు వెలిబుచ్చే వారు. రైల్-కమ్-రోడ్డు బ్రిడ్జి వస్తే ఆంధ్ర రాష్ట్రానికే కాకుండా భారత దేశానికి లింకు ఏర్పడుతుంది. దక్షిణాదినుంచి ఉత్తరాదికి కలుపుకొనడానికి ప్రధాన లింకు అయినది. కాని ఒక doubt మాత్రం ఉంది. అక్కడ రోడ్డు బ్రిడ్జి 24 అడుగులు వెడల్పు మాత్రమే వేస్తారని తెలుస్తున్నది. రాకపోకలు సరిగా జరగాలంటే రెండు కార్లు పట్టడానికి 24 అడుగుల బ్రిడ్జి కట్టడం కంటే ఎక్కువ వెడల్పుతో 30 అడుగులవరకు పెంచితే బాగుంటుంది. దానిని ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చాల సంతోషమైన విషయం. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకమైన రైల్వే మండలం వచ్చింది. శ్రీ లక్ష్మణదాసుగారు చెప్పినట్లు వాల్తేరు, గుంటకల్లు డివిజన్లను కలపడానికి ప్రయత్నం చేయవలసి ఉంటుంది. అంతేకాదు. చిరకాలంగా వస్తున్న విషయం. దానితోపాటు 1942 లో యుద్ధం జరుగుతున్నప్పుడు కోటిపల్లి, కాకినాడ మీటరు గేజిలైను తీసివేశారు. ఇంతవరకు వేయడానికి సావకాశంలేదు. ఇప్పుడు ప్రత్యేకంగా రైల్వే జోను వచ్చింది కాబట్టి కోటిపల్లి, కాకినాడ లైనును మళ్లా నిర్మించవలసినదిగా కోరాలని మనవిచేస్తున్నాను. రాజమండ్రి సామర్లకోటనుంచి ఏజెన్సీ ప్రాంతాల లోపలికి ఒక మీటరుగేజి లైను వేస్తే అక్కడ ఫారెస్టు ఏరియాలో ఉన్న ముడి సరుకును చాల సులభంగా తీసుకొనడానికి అవకాశం ఉంటుంది. సామర్లకోట రాజమండ్రి మీదుగా round line వేస్తే మంచిది. బాలకృష్ణయ్యగారు ఏదో మీటరు గేజితీసేయాలన్నారు. ఆ తీసివేసిన లైన్సులో ఈ లైన్సు వేస్తే, forest area లో మీటరు గేజివల్ల అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుందని

మనవిచేస్తున్నాను. ఎడ్యుకేషన్‌లో బై ఫర్కేషను ప్రొపోజలు ఉంది. అది under consideration అన్నారు. అయితే దీనిని దీర్ఘంగా ఆలోచించవలసిన అవసరముంది. ప్రతిపక్ష సభ్యులు చెప్పిన విషయాలున్నాయి. ఇక్కడ కొందరు సభ్యులుకూడా చెప్పిన చాల విషయాలు దీనిలో ఉన్నాయి. Bifurcation లో చాల చిక్కులున్నాయి. Bifurcation చేయడం అవసరమా, లేదా అనేది పునర్విచారించుకొని educational experts ను పెట్టి కమిటీ వేసుకొని దానివల్ల లాభం ఉందా సిలబసు తయారుచేసి Collegiate education, Secondary education, elementary education ఈ మూడింటిని వేరువేరుచేసి వేరే directorates పెట్టడం మంచిదా ఒకే డైరక్టరేట్ పెట్టడం మంచిదా అనే సమస్యమీద ఆలోచించాం ఒక Educational Experts Committee వేసి నిర్ణయించడం మంచిది అనిపిస్తున్నది. ఇంత విమర్శ జరిగిన తరువాత ప్రభుత్వం ఆ ప్రొపోజల్సును ఫైనలైజు చేసేముందు ఆ పద్ధతి చేస్తే బాగుంటుంది. తరువాత ఉక్కు ఫ్యాక్టరీ గురించి చాల మంది అనుమానంగా చెబుతున్నారు నేను అనుమానించిన విషయాలు నిజమవుతున్నాయి. ఉక్కు మంత్రిగా అక్కడ ఉన్నవారు శ్రీ సంజీవరెడ్డిగారు కేంద్రములో ఉంటూ ఈ పని జరుగుతుందా లేదా అనే అనుమానం అసందర్భం అనుకుంటున్నాను. ఎందుచేతనంటే వారు ఈ పనిని సాధించి తీరుతారు. ముఖ్యమంత్రిగా ఎన్నో పనులు సాధించారు. ఉక్కు మంత్రిగా కేంద్రంలో ఉండి ఇంకొకచోటికి ఉక్కు ఫ్యాక్టరీ వెళుతుందని అనుమానించడం కూడా పొరపాటనిపిస్తున్నది. వారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటారు. ఇక్కడికి ప్రధాని శాస్త్రి గారు వచ్చి ముచ్చటించినప్పుడు "మీరు సంతోషించండి, మీ సంతోషానికి అడ్డం రాను" అన్నారు. మన ఆంధ్ర రాష్ట్రం మీద ఆయనకు అంత వాత్సల్యము, ప్రేమ, ఉంది. అంతేకాదు. Industrial imbalance తీసివేయడం అవసరం. ప్రభుత్వరంగంలో ఇండస్ట్రీస్ ఆంధ్రదేశంలో వస్తున్నాయి. ఆ విధముగా Zinc Smelting Plant కూడా విశాఖపట్నంలో 3 కోట్ల రూపాయల ఖర్చుతో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది చాలా ప్రశంసనీయమైన పని చేస్తున్నారు. Industrial imbalance తీసివేస్తే రాష్ట్రంలో unemployment తొలగించి ఆర్థికంగా క్రిందపడిన ప్రజలను పైకి తీసుకురావడం అవుతుందని నా నమ్మకం. ప్రభుత్వరంగంలో పరిశ్రమలను అభివృద్ధి పరచడమే కాకుండా ప్రయివేటు రంగంలో కూడా అభివృద్ధి పరచాలి. అక్కడ వెనుకపడడానికి కారణాలు చాలా ఉన్నాయి. డిపార్టుమెంటుకి చాలా ఆటంకాలున్నాయి. లైసెన్సుకావాలని ప్లానులు పంపించడంలో ఆలస్యంచేస్తూ సంవత్సరం, 1½ సంవత్సరాలకు ప్లాన్సు అప్రూవు కాని పరిస్థితులు ఉన్నాయి. ప్రయివేటు రంగంలో పారిశ్రామికులకు loans రూపంలోసహాయందొరకడంలేదు. ప్రభుత్వం Finance Corporation Small Scale Industries Corporation, ఖాదిబోర్డు పెట్టినా సరియైన సమయంలో లోన్సు దొరకక పోవడంవల్ల చిక్కులున్నాయి. మదరాసులో ఒక కథ చెబుతారు. అక్కడ ఎవరైనా ఒక పరిశ్రమ పెడతానని బొంబాయి నుంచివచ్చి మంత్రిగారిని కలిస్తే, మంత్రి గారు స్వయముగా కృషిచేసి లైసెన్సు యిప్పించి అవసరమైన పరిస్థితులు కల్పించారట. అందుచేత మదరాసు రాష్ట్రంలో ఉండే పరిశ్రమలు ప్రభుత్వ రంగంలోగాని ప్రయివేటు రంగంలోగాని అభివృద్ధిరుగుతో ంది.

ఆవిధముగా అభివృద్ధి జరపడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని మంత్రిగారు స్వయముగా చేయవలసిన అవసరముంది. ప్రయివేటు రంగంలోకూడా ఈ విధముగా జరగడానికి అవకాశముంది. మెడికల్ కాలేజెస్ ఉన్నాయి. ప్రయివేటు రంగంలో మెడికల్ కాలేజీలను ప్రభుత్వం తీసుకొనడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాల సంతోషకరమైన విషయం. కేంద్రంలో విద్యామంత్రి గారు ఒకపాలసీ నిర్ణయం చెప్పారు. వచ్చే సంవత్సరం నుంచి ప్రయివేటు రంగంలో ఇంజనీరింగు కాలేజి మెడికల్ కాలేజి ఉండడానికి వీలులేదు అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రయివేటు రంగంలో కాలేజీల పేర్లు చెబితే ధనికుల కాలేజీలు అనిపించుకుంటున్నాయి. 7 వేలు తొమ్మిదివేలు యిచ్చుకుని మామూలు బీదవారు రావడానికి అవకాశంలేదు. సముచితమైన నిర్ణయం చేశారు. కాకినాడ కాలేజి వరంగల్లు మెడికల్ కాలేజి తీసుకుని ప్రభుత్వమే నడిపించడానికి ఒక నిర్ణయం త్వరగా చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య:—అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగమంతా చూస్తే కాంగ్రెసు ప్రభుత్వము 1967 ఎన్నికలకు తయారవుతున్నదా అన్నట్లుగా అర్థమవుతోంది. కానివాస్తవాలు చెప్పుకోవలసినదే. చేసినది చెప్పుకోవలసినదే కానిచేయివలసిన ప్రధాన సమస్యలన్నీ పరిష్కారము కాకుండా అపరిష్కృతముగా వున్నప్పుడు ఫలానా,ఫలానా చేసినాముఅనిచెప్పుకొని, తరువాత చేయవలసినసమస్యలకు ఇదిఒక మార్గముగా దాటవేసుకుపోవడానికి దోహదమిస్తుందా అనిపిస్తుంది. ధర అనేది డిమాండు అండ్ సప్లయి మీద ఆధారపడవలసి ఉంటుందని ఒక గౌరవ సభ్యులు చెప్పారు. అంటే మనకు వున్న money market ని బట్టి ధరలన్నీ నిర్ణయించబడుతాయనేది వాస్తవమే. తరువాత productive side నుంచి మనకు ఎంత ఉత్పత్తి అయినది. దానికి, దీనికి relative terms లో చెప్పుకోవలసివుండె. Money market ఉత్పత్తి అంతా కూడ ప్రభుత్వము ఎందుకు స్వాధీనము చేసుకోకూడదు అని అడుగుతున్నాను. Money market ని ప్రభుత్వము స్వాధీనము చేసుకొని నడపవచ్చు. మొత్తము ఉత్పత్తిని ప్రభుత్వము తనస్వాధీనములో పెట్టుకొని ఈ రెండింటికి అవినాభావ సంబంధము కల్పించుకొని prices ఎందుకు constant గా fix చేయలేక fail అయినదని అడుగుతున్నాను. 14 కోట్ల జాతీయ ఆదాయము పెరిగింది. 4 వేల కోట్ల రూపాయలు కరెన్సీలో వున్నవి. ధరలపైన వాటి inpact వుండదా అంటే తప్పకవుంటుంది. దానిని ఒక factor గా తీసుకోవాలి. ఉత్పత్తి అయిన ధాన్యాలను ఒక factor గా తీసుకోవాలి. ఈ రెండింటిని జోడించి ధరలను నిర్ణయించే శక్తి ప్రభుత్వము ఎందుకు కోల్పోయింది. కోల్పోబట్టే ఈ సమస్య వచ్చింది. రోజు రోజుకు ధరలు పెరుగుతున్నవి. ఈ రోజున్న ధరలు రేపు వుండవు. రేపున్న ధరలు 10 రోజుల తరువాత వుండవు దానికి కారణము గమనిస్తే త్వరగా సమస్యలు పరిష్కారము చేయడానికి వీలుంటుంది. అట్లా చేయాలని కోరుతున్నాను. మన రాష్ట్రము తీసుకొందాము. మనది surplus state. ఆహారపదార్థాల ధరలు నిలకడగా వున్నవా ప్రభుత్వము నిర్ణయించిన రేట్ల ప్రకారము ఆహార పదార్థాలు లభిస్తున్నవాఅంటే లేదు. దానిలో ప్రభుత్వము, హోర్డర్సు ఒక షెరిక్ గా వున్నారా అని తప్పనిసరిగా ప్రతి ఒక్కరికి అర్థమవు

తుంది. మనరాష్ట్రములో మనకు కావలసిన దానికంటె ఎక్కువ ఆహారపదార్థాలున్నవి. కాని రేట్లు fix చేసినదానికంటే ఎక్కువగా వున్నవి. Hoarding by black marketeers, hoarding by big landlords and the failure of the Government policy. ఒక చిన్న ఉదాహరణ మనవిచేస్తాను. కె. సి. కెనాల్ బెల్ట్‌లో రైతాంగము దగ్గర బస్తా 25 రూ॥ ప్రకారము ప్రభుత్వము కొని harvest season లో collect చేసినది. అదే రేటుతో whole sale dealers కి ఇచ్చినది. ఇప్పుడు ధర రు. 25 ఉంటే వారికి రు. 25 ల ప్రకారము ఇచ్చినది ఇంకా stock మిగిలిపోయినది. Whole-salers 40 బస్తాల కంటే ఎక్కువ కొనడానికి వీలులేదు. ప్రభుత్వము వెళ్లి కొనదు. ధాన్యమువుండి కూడా మార్కెటులోకి రాకుండా వుంది అంటే మార్కెటులోకి వస్తే ధరలు నిలకడకు రావడమో, తగ్గిపోవడమో జరుగుతుంది. కాబట్టి తగ్గకూడదు. నిలకడ వుండకూడదు. ఎక్కువగా పెరిగితే కాని black marketeers కి hoarders కి లాభము వుండదు. ప్రభుత్వము ఎందుకు చర్య తీసుకొనడములేదో అర్థముకాదు. ఇలాంటి failure of policies వల్లనే ప్రభుత్వము దీనిని అరికట్టలేకుండా వుందని అనుకొంటున్నాను. పెరిగేధరలను, బ్లాక్ మార్కెటును avert చేయడానికి శాసన సభ్యులు పూనుకొంటే చేయవచ్చును అని ఒక కాంగ్రెసు సభ్యులు చెప్పారు. ఏ కాంగ్రెసు మెంబరు ఆ విధంగా చేస్తున్నారు. ఏ కాంగ్రెసు కార్యకర్త ఆ విధంగా చేస్తున్నారో అర్థము కావడము లేదు. మాజిల్లాలో ఈ సమస్య వచ్చినపుడు జిల్లాపరిషత్తులోగాని, కలెక్టరు దగ్గరగాని, Food Committee లోగాని ఎక్కడకూడ కాంగ్రెసు సభ్యులు ఈ విధముగా వుంది. ఈ విధంగా bl ck market చేస్తున్నారు. మనందరము ఐక్యముగా పట్టుకొందాము అని అభిప్రాయం ఎవరైన చేస్తే ప్రతిఫలము మార్కాపురంలోను, గుంతకల్లులోను కాల్చినట్లుగా కాల్పులు తప్ప మరేమీ కాదు. వారు ఎందుకు చేయడములేదో అర్థము కావడములేదు నేను అక్కడే అనుమానపడుతున్నాను. కాంగ్రెసు, black marketeers, hoarders సమైక్యముగా చేతులు కలిపి పోతున్నారా అనే సందేహము కలుగక మానదు ఒక తాలూకా తీసుకొని అక్కడున్న ప్రభుత్వ పక్షమువారు, ప్రతిపక్షము వారు సమావేశమై పట్టుకోవాలని sincere గా ప్రయత్నము చేస్తే అరికట్టగలము. ఆవిధముగా చేయడానికి మేము సిద్ధముగా వున్నాము. అక్కడ నుంచి రావాలని కోరుతున్నాను. అప్పుడు ధరలు ఎందుగు తగ్గవో ఆలోచన చేద్దాము. ధాన్యము ఎందుకు పుష్కలముగా వుండదో ఆలోచన చేద్దాము black marketeers దగ్గర, hoarders దగ్గర ఎట్లా పెట్టుకోగలరో ఆలోచన చేద్దాము ఆ విధముగా పరిష్కార మార్గాలు కనిపెట్టాలని కోరుతున్నాను.

N. G. Os. ఎందుకు demonstration చేయాలి? ఎందుకు బజారులోకి రావాలి అనేది నాకు అర్థము కాలేదు ఇచ్చే జీతాలు చాలక వారు, వారి పిల్లలు అగచాట్లు పడుతున్నపుడు, విధిలేక వారి grievances చెప్పుకోడానికి, అన్నివిషయాలలో f.il అయినపుడు demonstration తప్పని సరిఅయినపుడు చేయకూడదంటారా? వారి grievances ని వ్యక్తము చేసుకోవాలంటె ఇది హెచ్చుస్థాయి

మార్గమే అనుకోండి-పరిస్థితిని చక్కదిద్ద లేక పోయినపుడు వారు demonstration జరపడము తప్పేమో నాకర్థము కావడము లేదు ఒక గౌరవసభ్యులు చెప్పడము చాల విడ్డూరముగా వుంది 30 వేల మంది ఉద్యోగులు ఊరేగింపుగా వచ్చి పబ్లిక్ గార్డెన్‌లో బహిరంగసభ పెట్టుకోవాలన్నపుడు ఆసమయములో లైట్లు లేకుండా తీసివేయడము జరిగింది అంటే ప్రభుత్వ పక్షము నుంచి ఎంతో మంది ఎన్నో విషయాలు చెప్పారు కాని నేను స్వయముగా గార్డెన్సు సూపరింటెండెంటు ఇంటికి పోయాను ఆయన అక్కడ లేరు. ఆఫీసులో చూశాము లేరు. 50 వేల మంది ఉద్యోగులు వచ్చి బహిరంగసభ పెట్టుకోవాలని వస్తున్న సమయములో గార్డెన్సు సూపరింటెండెంటు లేకపోవడము, ఆఫీసు function చేయక పోవడము చూస్తే ప్రభుత్వము సానుభూతితో ఆలోచన చేస్తుందా అనేది కూడ ప్రభుత్వపక్షములో వున్నవారు ఎందుకు ఆలోచన చేయడములేదో అర్థము కావడములేదు.

Rise of prices మద్రాసులో ఒకటి ఆంధ్ర ప్రదేశ్‌లో ఒకటి D. A లో అక్కడి వారికి ఇక్కడి వారికి రూ. 5/- ల నుంచి రూ. 51/- ల వరకు వ్యత్యాసము వుంది. మనము 40 వంతులు ఖర్చుపెడుతున్నాము. వారు 20 వంతులు మాత్రమే ఖర్చుపెడుతున్నారని చెబుతున్నారు మనస్టేటు ఇన్‌కం పెరగడానికి N. G. Os కారకులా? ప్రభుత్వ మనుసరించే విధానాలు కారణము. Income పెంచే కార్యక్రమాలు చేయలేక వారిమీద పడితే లాభములేదు. State income కొద్దిగా వుంది కాబట్టి ఇతర రాష్ట్రాలతో సమానముగా జీతాలను పెంచడము సాధ్యము కాదని చెప్పడము కుంటిసాకు తప్ప మరేమీ కాదు.

వెనుకపడ్డ ప్రాంతాలు కరువుతో శాశ్వతముగా మ్రగ్గవలసినదేనా? కర్నూలు జిల్లాలోని మార్కాపురం, గిద్దలూరు ప్రాంతాలలో ఒక్క అంగుళము వర్షముకూడ పడలేదని వార్తలు వస్తున్నవి. అనంతపురం జిల్లాలోని కొన్ని మెట్ట ప్రాంతాలలో, సర్కారు జిల్లాలలోని కొన్ని up-land areas లో ఇటీవలనే వర్షాలు పడినట్లు చెబుతున్నారు. శాశ్వతంగా కరువుతో బాధపడే ప్రాంతాలకు ఒక బోర్డును పెట్టి కరువు లేకుండా చేయడానికి నీటివనరులు పరిశ్రమల, వారి ఆర్థిక విధానాలను పెంపొందించు కొనే విధానానికి 4 వ ప్లానులో ఏర్పాటుచేసిన 25 కోట్లు చాలదు ఇంకా ఎక్కువ కేటాయింపు చేసి వారి కష్టాలను తీర్చవలసిన అవసరం ఎంతైనా వుంది అని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ (రామతీర్థము):— అధ్యక్షా, గౌరవనీయులైన గవర్నరుగారిప్రసంగముపై ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూకొన్నివిషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకురాదలచుకున్నాను. విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో యింతవరకు వర్షాలు పడకపోవటంవల్ల ఆ జిల్లాలలోని ప్రజలు చాల ఆందోళన చెందుతున్నారు. ప్రజలకు ఆహారపదార్థాలు దొరకటం కష్టంగా వుంటున్నది. రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయి. ఒకప్రక్క పంటలులేక, ఒక ప్రక్క ధరలు పెరగటంవల్ల ప్రజలు ఎన్నో యిబ్బందులు పడుతున్నారు కనుక తక్షణం ప్రభుత్వం ధరలను అదుపులోపెట్టి చౌకడిపోలుపెట్టి ఆ రెండు జిల్లాలలోని హరిజనులకు, వ్యవసాయ కూలీలకు కరువు పనులు కల్పించాలని కోరుతున్నాను. విశాఖపట్టణం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా అని అందరకూ తెలుసు. విశాఖ

పట్టణంలో ఉక్కు కర్మాగారం నెలకొల్పటానికి విదేశ నిపుణులు నిర్ణయించారు. భారీ పరిశ్రమ శాఖామాత్యులు సంజీవరెడ్డిగారు అక్కడి పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని, ఆ జిల్లాకు ప్రాధాన్యం యివ్వటానికి విశాఖపట్టణంలో ఉక్కు కర్మాగారం నెలకొల్పటానికి చర్యలు తీసుకొంటారని ఆశిస్తున్నాను. విశాఖపట్టణం మంచిస్థలం, కానీ పెట్టి కొనవలసిన అవసరం కూడా లేని స్థలం ఎంతో వుంది. అనేక ప్రాంతాలకు అందుబాటులో వుంది కనుక విశాఖపట్టణంకు ప్రాధాన్యం యివ్వాలని కోరుతున్నాను. విజయనగరంను కేంద్రంగా చేసి ఒక జిల్లాను ఏర్పాటు చేయాలనే విషయం ప్రభుత్వ దృష్టిలో వుందని ముఖ్యమంత్రి గారు విజయనగరం వచ్చినప్పుడు తెలిపారు. అది ఎప్పుడు ఏర్పడుతుందా అని ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. పార్వతీపురం, చీపురుపల్లి, బొబ్బిలి, సాలూరు మొదలైన 8 తాలూకాలు వున్నవి. వాటిని కలిపి ప్రత్యేకంగా జిల్లాను తొందరగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇక, విజయనగరంలో మహారాజా కాలేజి విద్యార్థులు, హైస్కూలు విద్యార్థులు నన్ను కలిసి ప్రైవేటు రంగంలో పుస్తకాలు దొరుకుతున్నాయి కాని డిపోలలో దొరకటం లేదని చెప్పారు. పుస్తకాలు లేకపోవటం వల్ల విద్యార్థులు పాఠశాలలకు వెళ్ళలేక పోతున్నారు. 6, 7 ఫారమ్ పుస్తకాలు దొరక చాలా యిబ్బంది పడుతున్నారు కనుక ప్రభుత్వం ఆ విద్యార్థులకు తక్షణం సహాయం చేయాలని కోరుతున్నాను. ఇంతవరకు హరిజనుల అంటరానితనాన్ని నిర్మూలించలేదు. అంటరానితనంతో హరిజనులు ఎంతో బాధపడుతున్నారు. వారి యిండ్ల స్థలాల విషయంలో 53 నుండి తగాదాలు వున్నాయి. వారి సమస్యలు పరిష్కరించటానికి ప్రత్యేకంగా ఒక కమిటివేసి వారి అభివృద్ధి కార్యక్రమాలు ఎంతవరకు అమలు జరిగాయి ఎంతవరకు జరగలేదు అనేది పరిశీలన చేయించి వారి అభ్యుదయానికి కృషి చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం 21 సంవత్సరములు దాటినవారికి ఉద్యోగాలు యివ్వబడవని చేసిన నిర్ణయం మంచిది కాదు. ఇదివరకు ఆంధ్రకు 25 సంవత్సరములు, తెలంగాణాకు 30 సంవత్సరాలని వుంది. ఆ వ్యత్యాసం వుండకూడదు. ఆంధ్ర తెలంగాణాలను కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసుకొన్నప్పుడు అందరకూ కనీసం 25 సంవత్సరాలు వుండాలని, హరిజనులకు 30 సంవత్సరాలు చేయాలని మనవిచేస్తున్నాను. విశాఖపట్టణం జిల్లాలో విజయనగరం వద్దవున్న దాకోడి గ్రామంలో 1953 వ సంవత్సరంలో ఎస్. నెం. 232 భూమికొరకు హరిజనులు ఎస్టేట్ మేనేజరుకు దరఖాస్తు పెట్టుకొన్నారు. ఇప్పుడు భూఖామందులు సాగుచేసుకోవటం ప్రారంభించారు. అప్పటినుండి గ్రామంలో తగాదాలు పెరిగాయి. ముగ్గురు సబ్‌కలెక్టర్లు, 8 మంది తహసిల్దార్లు దానిని పరిశీలించారు. ఖాళీగావున్న స్థలాన్ని ఈనాడు అక్రమంగా కొందరు ఆక్రమించుకొని తగాదా పెట్టకొని కోర్టుకు వెడితే కోర్టువారు యిది పరిశీలించటానికి వీలులేదు, ఇది బంజరు అని చెప్పటం జరిగింది. విశాఖపట్టణం కలెక్టరు రైతుల పక్షాన యిచ్చారు. సర్వే సెటిల్‌మెంట్‌లో బంజరులాగానే వుంది. అది సాగులో వుందని డిక్లేర్ చేయటం అన్యాయం కనుక ప్రభుత్వం వెంటనే కలుగచేయాలని, ఆ హరిజనులు 30 కుటుంబాలువున్నవి కనుక వెంటనే ఎంక్వయిరి

చేయించి హరిజనులకు న్యాయం కలుగచేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. వెంకట్రావు (చెయ్యేరు) :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని అభినందిస్తూ చలపతిరావుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేయదలచుకొన్నాను. ఆంధ్రప్రదేశ్ మొత్తం దేశానికి ధాన్యాగారం అని, అన్నపూర్ణ అని అనిపించుకొంటున్నాము. వాటికి కారణం గోదావరి కృష్ణా నదులుతప్ప మరొకటి కారణం కాదని మనవిచేస్తున్నాను. ఆ నదులపై 100 సంవత్సరాలకు పూర్వం కాటన్ దొర కట్టిన ఆనకట్టలమూలంగా ఈనాడు మిగులు ధాన్యంగల రాష్ట్రంగా వున్నాము. కేంద్రప్రభుత్వం తమ చల్లని చూపులు మన రాష్ట్రం వైపు ప్రసరిస్తే మనం పదున్నర లక్షల టన్నుల ధాన్యాన్నే కాదు యింకా ఎక్కువకూడా వారికి ఇవ్వగలమని హామీ ఇవ్వగలము. ఇనాళ కృష్ణానదిమీద నిర్మిస్తున్న నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టు గోదావరిమీద ఒకటి కట్టవలసివుంది. అటువంటిదానికి మన పూర్వపు ప్రభుత్వాలు కృషిచేసి ఏ కారణం చేతనో వెనుకంజ వేసినాయి.

యింకేమీ లేదుగాని దానికి Centre నుంచి సరైన సహాయం లభించేదేమో అనే భయంవలన వెనుకంజ వేస్తున్నారేమో అని నేను అనుకుంటున్నాను. ఆహార కొరత ఆ విధంగానే వుండడంబట్టి, మేము ఎన్నోరెట్లు ధాన్యం supply చేయగలమని హామీ యిచ్చి అయినా దానిపై డాం నిర్మాణానికి కేంద్రాన్ని అభ్యర్థించమని నేను కోరుతున్నాను. పోతే కాటన్ మహాశయుడు ధవళేశ్వరం ఆనకట్ట యొక్క life 100 సంవత్సరాలని అన్నాడు. ఇప్పుడు ఆకాలపరిమితి అయిపోయే పరిస్థితి వచ్చింది. గత సంవత్సరమే మూడు ఖానాలు దెబ్బ తినడం వాటిని మరమ్మత్తు చేయడం జరిగినది. ఈ బ్యారేజీ నిర్మాణం విషయంలో కొంతమంది నిపుణులు కేంద్రంనుండి వచ్చారు. వారితో మేము చెప్పాము. మిత్రా కమిటీ వచ్చింది—పరిశీలించింది. వారి రిపోర్టుకూడా అందిందని యింతకుముందే మన నీటిపారుదల శాఖామంత్రి శ్రీ సుబ్బారెడ్డిగారు అసెంబ్లీలో చెప్పారు. అలా అందిట్లుగా పేపర్సులోకూడా చూచాను. ఆ నిపుణుల సంఘం యిచ్చిన సిఫార్సులను అనుసరించి అయినా బ్యారేజి నిర్మాణం పూర్తిచేసి యిప్పుడు మూడు డెల్టాలలో నివశిస్తున్న ప్రజలకు ధైర్యం కలుగజేస్తారని తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. దక్షిణాదిలో ఆంధ్రప్రదేశ్ 60 % క్షామప్రాంతమని నిర్ధారణ అయిందని పెద్దలు చెప్పారు. ప్రత్యేకించి ఆంధ్రప్రాంతంలో 40 % క్షామ ప్రాంతంగా నిర్ధారణ చేశారు. ఇది సృష్టివైపరీత్యం తప్ప యింకొకటి కాదు. రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో వర్షపుచినుకు లేక పంటలకు ఎంతోనష్టం కలుగుతుంటే గోదావరివంటి డెల్టా ప్రాంతాలలో అతివృష్టివల్ల వరదలు వచ్చి పంటలు ఎక్కువగా దెబ్బతింటున్నాయి. ముఖ్యంగా గోదావరి, క్రిష్ణా మధ్యనున్న లంకభూములు వేలాది ఎకరాలమేరకు యీ వరదనీటికి గురికావడం, భీభత్సం అయిపోవడం జరుగుతున్నది. ఈవిషయంలో నేను ప్రభుత్వ దృష్టికి కొన్ని విషయాలను తేదలచుకున్నాను. ఈ గోదావరి లంకలలో విద్యుచ్ఛక్తి సరఫరా చేసి filter points ను ఏర్పాటుచేసి వ్యవసాయానికి నీటి supply బాగా అందుతుంది. ప్రభుత్వం lift irrigation schemes కొన్నిచోట్ల ప్రవేశపెట్టింది. అది డెల్టా

ప్రాంతాలలో కాకుండా యీ లంక ప్రాంతాలలో ప్రవేశపెట్టితే గ్యారంటీగా పంట లభించడానికి అవకాశం వుంటుంది. ఇకపోతే యీ క్షామప్రాంతాలకోసం కొన్ని పెద్ద పథకాలు వేసి కేంద్రసహాయంతో యీ రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో క్షామ నివారణకోసం ప్రయత్నించవచ్చును. ఇక విద్యుచ్ఛక్తి విషయంలో మన రాష్ట్రం చాలా వెనుకబడి వున్నది. దానికి కారణం కేంద్రం యొక్క సహాయ నిరాకరణ అని నేను చెప్పలేనుగాని వారు చెప్పిన లెఖ్ఖల ప్రకారం 1969 సం॥ నాటికి మద్రాసువారు cent per cent వారి గ్రామాలన్నీ electrification చేయడం జరుగుతుందని చెప్పారు. పోతే మన ప్రభుత్వం 21 % కంటె ఎక్కువ చేయడం సంభవము కాదేమో అనిపిస్తుంది. పూజ్యులైన మంత్రి గారు యీ విషయమై కృషిచేసి కేంద్రంతో యీ విషయాలన్నీ చర్చించి మన గ్రామాలను ఎక్కువగా విద్యుద్దీకరణ చేయుటకు ప్రయత్నించాలని నేను కోరుతున్నాను. ఇక విద్యా విషయంలో ప్రతి 4 లేక 5 మైళ్ళకు ఒక హైస్కూలు వుండాలని మన ప్రభుత్వం ఆశించింది. అక్కడక్కడ నిర్మాణం జరుగుతున్నది. అయితే యీ open అయిన High Schools కు తగినభవనాలు లేవు. పిల్లలు కూర్చోడానికి furniture లేదు. ఈ విషయాలపై ప్రభుత్వదృష్టి కేంద్రీకరింపబడుతుందని నేను ఆశిస్తున్నాను. ఇక హరిజనవాడలకు తప్పకుండా విద్యుచ్ఛక్తి supply చేయాలని 4 లక్షల రూపాయలవరకు కేటాయించినట్టుగా ప్రభుత్వంవారు చెప్పారు. చాలా సంతోషం. నిజంగా ఎక్కడో పట్టణాలలోతప్ప పల్లెలలో యీ హరిజనవాడలు electrification చాలా తక్కువగా వున్నది. వారికి యీ విద్యుచ్ఛక్తి దీపాలుకంటె ముఖ్యంగా కావలసింది మంచినీటివసతి. మేము మా గ్రామాలలోనికిపోతే యీ హరిజనవాడలకు ఎక్కడకుపోయినా మంచినీటికోసం వారు పడేబాధలు చెప్పవలసినపనిలేదు. సముద్రప్రాంతాలలో యీ హరిజనవాడలలోను గ్రామానికి 4 లేక 5 మైళ్లు దూరముపోయి బిందెలుతో తెచ్చుకొని త్రాగడం జరుగుతున్నది. ఇక అంతదూరం పోలేనివారు కాలవలలో మురికి గుంటలు త్రవ్వకొని అందులో లభించిన నీటిని త్రాగుతున్నారు. అందువలన వారు అనారోగ్యంపాలుకావడం జరుగుతున్నది. ఇప్పుడు protected water supply scheme ను యీ పల్లెలకు విస్తరింపజేసి వారికి మంచినీటివసతి కలుగజేయాలని మనవిచేస్తున్నాను. ఆసుపత్రులుకట్టించి ఆరోగ్యవసతులు సమకూర్చడం ఒకఎత్తు. ముందుగానే మంచినీటిని supply చేసి వారి ఆరోగ్యంకాపాడడం మరొకఎత్తు. ఈవిధంగా చేయడం వ్యయంకూడా కలసివస్తుంది. ఏవిధంగా యీ హరిజనవాడలకు విద్యుచ్ఛక్తిని supply చేయాలని నిశ్చయించారో, దానితో పాటుగా మంచినీటివసతిని కలుగజేయాల్సిన అవసరంకూడ వుంది. ఇకపోతే క్రిష్ణా-గోదావరి డెల్టాప్రాంతాలలో యీ మురికినీటి సమస్య ఒకటివుంది. ఈ మురికికాల్వలు వర్షాకాలంలో పొంగి పంటలకు విపరీతంగా నష్టం సంభవిస్తోంది. వందలాది ఎకరాల సాగుభూమి యీ నీటికి let-out లేకుండా పోవడంచేత దెబ్బతినిపోవడం తద్వారా రైతుకు విపరీతమైన కష్టనష్టాలుకలుగడం జరుగుతోంది. ఈ మురికినీటికోసం ఒక పథకం వేసినట్లు మంత్రి సుబ్బారెడ్డిగారు యిక్కడ చెప్పారు. దానిని త్వరలోనే అమలుజరిపి ముఖ్యంగా యీ మురికి

నీటివల్ల నష్టపడే ప్రాంతాలకు దెబ్బతగులకుండా సహాయం చేస్తారని నేను ఆశిస్తూ యింతటితో ముగిస్తున్నాను.

श्री रामचन्द्रराव देशपांडे:–उपाध्यक्ष महोदय। मेरा भाषण चालू करने से पहले मैं एक छोटी सी विनंती करना चाहता हूं। वह यह कि मंत्रीवर्ग में केवल श्री बलाराम रेड्डी साहब हैं। मुझे संदेह है कि वह हिन्दी को कितना समझ सकेंगे। इसलिये मेरी सूचनाओं को ध्यान में रखने के लिये वे किसी सहायता की व्यवस्था करलें तो अच्छा है।

*Mr. Deputy Speaker:*—The hon. Member feels whether the Minister would like to have some assistance because he is going to speak in Hindi. Mr. Vasudeva Rao could help the Minister.

श्री रामचन्द्रराव देशपांडे:–उपाध्यक्ष महोदय। राज्यपालजी का भाषण देखने के बाद मुझे बडे खेद के साथ कहना पडता है कि इस भाषण में बहुत सी आवश्यक बातें छूट गई हैं जिनको पालिसी मेटर या सिद्धान्त के रूप से यहां आना आवश्यक था। जिनके बारे में सरकार के निर्णय बताना आवश्यक था। इसीलिये राज्यपालजी के भाषण को देखने के बाद अैसा प्रतीत होता है कि हमारी सरकार महत्व के विषयों पर ध्यान देना नहीं चाहती। इनमें से मैं कुछ मुख्य विषय आपके सामने रखूंगा।

पृष्ठ ७ पर मेजर इरिगेशन और अन्य संबंधी उल्लेख है जिनमें नागार्जुनासागर और श्रीसैलम भी है लैकिन खेद की बात है कि तेलंगाना का एक ही प्राजक्ट पोचमपाड का वहीं उल्लेख नहीं जिसका उदघाटन बडी धूम धाम से हुआ जिसका संगबुन्याद स्वर्गीय प्रधान मंत्रीजी ने रखा था। यह कुछ नहीं बतलाया गया कि उसका क्या हाल है उसके काम में कितनी प्रगती हुअी है। गुजश्ता बार जब उसकी चर्चा हुअी थी उससे साफ तौर पर यह मालूम हो रहा था कि सरकार पोचमपाड के लिए कोअी काम नहीं कर रही है न उसके पास इसके लिए पैसा है और न वह कोअी प्रयत्न कर रही है कि उसके साधनों को जुडाया जाय। गुजश्ता बार जब इसपर चर्चा हुअी तो यह कहा गया कि हमारे पास इस काम के लिए पैसा नहीं है। यदि रीजनल कमेटी किसी सोर्स से एकआध करोड रुपया दे तो कुछ काम होसकता है वरना कुछ नहीं। मैं समझता हूं कि तेलंगाना के अैसे महत्व के प्राजक्ट का राज्यपालजीके भाषण में उल्लेख न होना बडे खेद की बात है। इससे सरकार की मनोवृत्ति की कल्पना, हो जाती है जो सरकार की दृष्टि से ठीक नहीं है।

भाषण में पृष्ठ १० पर शिक्षण के विषय पर कहा गया है। इस से आम जनता को कितना लाभ होरहा है मैं इस दृष्टि से इसको देखने का प्रयत्न करता हूं तो केवल इतना ही कह सकता हूं कि इससे जनता को बहुत कम लाभ होगा। पृष्ठ १० पर कहा गया है:

"Government have also introduced a scheme to re-organize the set up of the Education Department at the District and Block levels, whereby there will be a separate machinery exclusively for the inspection of Secondary Schools.."

"I am confident, that it will have a very salutary effect in toning up the standard of tuition in the schools."

मेरी समझ में नहीं आता राज्यपालजी कैसे कानफीडेंट होसकते हैं। उन्हें देहातों की परिस्थिति मालूम करने की आवश्यकता है। वे कहते हैं—

"I am confident, that it will have a very salutary effect in toning up the standard of tution in the schools."

मैं यह कहूं तो अतिशयोक्ति न होगी केवल हैदराबाद और सिकन्द्राबाद नगरों की पाठशालाओं को छोडदें तो जो पाठशालाएं पंचायत समितियों और जिल्हा परिषदों के तहत हैं, जिनमें हमारी आबादी के ९५ प्रतिशत बच्चे पढते हैं उनकी पढाई का यह हाल है कि वह चूं चूं का मुरब्बा है। वहां न तो बच्चों को पढाने की व्यवस्था है न वहां का एडमिनिस्ट्रेट्यू सेट अप (administrative set-up) बराबर है। यह एक पालिसी मेटर है राज्यपालजी के भाषण में बडी बडी योजनाओं के संबंध में उल्लेख हुआ है। शिक्षण के संबंध में बताया गया है कि डाइरेक्टोरेट अलग अलग किये जारहे हैं। सेकंडरी एजूकेशन के लिए अलग और एलिमेंटरी एजूकेशन के लिए अलग अलग डाइरेक्टोरेट रखने की योजना है। डिस्ट्रीक्ट एजूकेशन को अलग करना चाहते हैं। यह सब योजनाऐं हैं लेकिन इनमें कहीं ऐसी व्यवस्था नहीं है कि शिक्षण विभाग से पंचायत राज को अलग रखा जाए। अब शिक्षण में पंचायत राज के तहत होने का परिणाम यह होरहा है कि शिक्षण में शिक्षा के सिवा हर वह चीज होरही है जो पंचायत राज में होती है। वहां सब कुछ है लेकिन शिक्षण नहीं। इससे शिक्षण की परिस्थिति दिन ब दिन गिरती जारही है। परिणाम यह होरहा है कि जब हमारे बच्चे काम्पीटीटीव परिक्षाओं में जाते हैं तो वे वहां नाअहेल समझजाते हैं इसके लिए सरकार की यही पालिसी बाधकारक है। इसीलिए जब तक एजूकेशन डिपार्टमेंट से पंचायतराज को निकाल न दिया जाए यह समस्या हल नहीं होसकती। होता यह है कि शिक्षण विभाग एकेडेमिक साइड देखता है और पंचायतराज एडमिनिस्ट्रेट्यू साइड देखता है। जब एजूकेशन डिपार्टमेंट के डी.ई.ओ. वहां जाकर इंस्पेकशन करते हैं और अपनी रिपोर्ट जिल्हा परिषद में भिजवाते हैं तो अगर वहां किसी स्कूल के हेडमास्टर के विरुद्ध रिपोर्ट हो और उसका वहां कुछ असर हो तो वह वहां कुछ पैरवी करलेता है और उसपर इंस्पेकशन रिपोर्ट का कुछ असर ही नहीं होता और वह बात वैसे ही चलती रहती है। यह आजकल की सर्वसाधारन परिस्थिति है। और केवल पंचायत राज की वजह से हमारे शिक्षण का स्थर गिरता जारहा है। इसलिए जबतक इसको एजुकेशन विभाग से अलग न किया जाय तो परिस्थिति ठीक न होगी। और इसको ऐसा ही रखा जाए तो हमारे बच्चों का केरेक्टर बरबाद होने के सिवा कुछ न होगा। अगर हमारे राज्यपालजी अपने भाषण में यह भी कहदेते कि पंचायतराज को एजूकेशन विभाग से अलग करदिया जायगा तो मुझे और तमाम सुननेवालों को बडाआनंद होता। और देहातों के रहने वाले जो शिक्षण से दिलचस्पी रखते हैं वह इनसे उत्साहित होते। इसपर विचार करने कि आवश्यकता है ताकि हमारे शिक्षण का स्थर और भी न गिरता जायें.

इसके बाद मैं एक और महत्व के विषय पर ध्यान आकर्षित करना चाहता हूं। पृष्ठ ११ पर सिविल सप्लाइज के संबंध में बडी बडी बातें बतलाई गई हैं यह कहा गया है कि

"Yet, I am glad to say, that Government could, by various measures, ensure satisfactory distribution of food grains among the people."

आखिर में यह कहा गया है कि :—

"For effectively preventing smuggling of rice and other food-grains outside the State, 65 stationary check posts have been established, besides 14 mobile checking squads. A Special Police Striking Force, aided by special intelligence units has also been at work supervising the work of the check posts staff."

इन तमाम कोटेशन के साथ मैं एक ही चीज कह सकता हूं। मेरा संबंध अैसे एरिया से है जहां कहा जाता है कि स्मगलिंग अधिक है। मेरा एरिया अैसा है जहां तीन स्टेट्स के बारडर्स मिलते हैं। यानी महाराष्ट्र, मैसूर और आंध्रप्रदेश। वहां चेक पोस्ट्स भी हैं। और मेरा अनुभव तो यह है वहां जो पोलिस रहती है या जो भी चेकपोस्ट है वह कुछ काम करते हैं तो यह करते ह कि

Instead of stopping or preventing the smuggling, they are responsible for direct smuggling.

देखा यह जाता है कि वहां जो तहसीलदार या पोलिस अफीसर्स होते हैं जब उनके सामने केसेस आते हैं तो बजाय स्मगलिंग को रोकने के उसकाम में और सहूलत पैदा करते हैं। और अगर मैं यह भी कहूं तो अतिशयोक्ति न होगी कि अदालतें भी डाइरेक्टली या इनडाइरेक्टली स्मगलिंग को इनकरेज करती है। हाइकोर्ट भी इसपर कोअी स्टेप लेने के लिए तैयार नहीं। यह बड़े खेद की बात है।

अब मैं रांग डिस्पोजल के बारे में कुछ कहना चाहता हूं। हम देखते हैं कि हमारे पास काफी माल. धान पडा हुआ है। सरकार की यह पालिसी है कि वह एक ओर तो यह कहती है कि हमारी इजेंसी के बिना आप किसी को माल बेच नहीं सकते और दूसरी तरफ यह कि वह खुद माल खरीदने के लिए तैयार नहीं होती। अैसे बहुत से केसेस है कि किसानों के पास माल पडा रहता है। मेरी समझमें नहीं आता कि इस प्रकार सरकार के डिसट्रिब्यूशन का काम किस तरह से चलेगा।

यह कहा गया है कि हमारे पास सिविल सप्लाइज से आटा, रवा, गहूं सप्लाई किया जारहा है। लेकिन मैं कहूंगा कि यह दया के तौरपर दिया जारहा है। इसके बाद भी राज्यपाल जी यह कहते हैं कि :—

"We are seeing that there is equitable and proper distribution"

राज्यपालजी के पास प्रापर डिसट्रिब्यूशन की क्या व्याख्या है समझ में नहीं आता। मैं कहूंगा कि डिसट्रिब्यूशन की मशीनरी को दोबारा देखने की जरूरत है। यह देखना चाहिए कि क्या वह लोगों को आवश्यकताओं को पूरा कररही है। जबतक इसपर विचार नहीं किया जायगा यह समस्या हल न होगी।

आपने जो समय दिया है उसके लिये धन्यवाद।

(శ్రీ) పి. పనసరామన్న (అనపర్తి) :—అధ్యక్షా, ఈరోజున గవర్నరుగారి వుపన్యాసము పూరికే ఆత్మసంతృప్తిని వెల్లడించేవిధంగావుంది తప్పితే యీనాడు ప్రజలను ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారమార్గాలేమి చూపించినట్లు

కనిపించడంలేదు. కాంగ్రెస్ ప్రభుత్వము రానున్న ఎన్నికలకు గవర్నరుగారిచేత ప్రారంభోపన్యాసము చేయించారేమోననిపిస్తుంది. ఈరోజున ఆహార సమస్య విషయములోగాని ధరల విషయములోగాని నిత్యావసర వస్తువులు సక్రమంగా ప్రజలకు అందకపోవడంవల్ల వారు పడుతున్న యిబ్బందులగురించిగాని ప్రభుత్వము ఆలోచిస్తున్నట్లు కనబడదు. ఆత్మసంతృప్తిని కనపరుస్తుంది. ఇతరరాష్ట్రాలకు పంపించడానికి 7 లక్షల టన్నులు ఉండాలని 25 లక్షలు బఫర్ స్టాక్ చేయాలని అనుకున్నాం. అందులో 5 లక్షలు యితరరాష్ట్రాలకు పంపించడానికి, రాష్ట్రానికి 97 వేల టన్నులు సేకరించాలనే ఆత్మసంతృప్తి వెల్లడించుకోవడం జరుగుతోంది. 25 లక్షలు నిర్ణయించుకుని 97 వేల టన్నులు మాత్రమే అంటే 4 వ వంతే సేకరించి ఆత్మసంతృప్తి వెల్లడించుకోవడం యే రకంగాను అర్థం కన్పించడంలేదు. ఇతర రాష్ట్రాలకు పంపించడానికి 5 లక్షలు చిక్కింది. రాష్ట్రం విషయంలో రాష్ట్ర ప్రజలవిషయంలో యీ శ్రద్ధ ఎందుకు అర్థంకావడం లేదు. ఈ ప్రభుత్వం భూస్వాములకు పెద్దపెద్ద డబ్బున్నవారికి ప్రాతినిధ్యం వహిస్తుంది కాబట్టి సామాన్యప్రజలయొక్క విషయంలో పట్టించుకోని పరిస్థితిలో వుంది. పట్టించుకొన్నట్లయితే వారికి యెక్కడ కోపం వస్తుందో అని వర్తకులకు ధాన్యవ్యాపారులకు లొంగిపోయే వ్యవహారంగా వుంది. ఆహారసమస్యను సక్రమంగా పరిష్కరించుకోనటువంటి పరిస్థితిలో వున్నది. ఏ సమస్య పరిష్కారం కావాలనుకున్నప్పటికి ప్రజలు ఆందోళన చేస్తేగాని వీధులలో ప్రదర్శనచేస్తేగాని పరిష్కారమయ్యే పరిస్థితి కన్పించడం లేదు. గోదావరి బారేజి అనేది జాతీయ సమస్య. ఆహారంలో మనం లోటు చెప్పుకుంటున్నాం. ఇదివరకే రెండు గోతులు బయటపడ్డాయనే వార్తలు విన్నాం. ఇప్పుడు మూడు గోతులు బయటపడ్డాయని వార్తలు వింటున్నాం. అయినప్పటికీ దీనివిషయం ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. ఈనాడు రైతాంగం మరల వీధులలోనికి వచ్చి తీవ్రమైన ఆందోళన చేస్తేగాని పట్టించుకునే పరిస్థితులలో లేరు. సామాన్య ప్రజానీకానికి పనికివచ్చే సమస్యలను సక్రమంగా తీర్చడానికి ఆలోచించడంలేదనే విషయం స్పష్టంగా కన్పిస్తోంది. ఎందుచేతనంటే మొన్న పెంచినటువంటిది మునిసిపాలిటీలో మురుగు కాలువలవారికి, తరువాత తోటల్లో పని చేసేవారికి వర్తిస్తుందని స్పెసిఫిక్‌గా వుందనుకోండి. అంతకుపూర్వం మీరు, రూ. 3 లు రూ. 5 లు పెంచారు. అది మునిసిపాలిటీల్లో తోటల పెంపకంకారులకుగాని మురుగుకాలువల పనిచేసేవారికిగాని యివ్వడంలేదు. జి.వో. లో వారికి వర్తించేది యేమీ లేదని చెపుతున్నారు. వారికి 50 రూ.లు యిస్తే యీ బలరామిరెడ్డిగారి హయాంలో బియ్యం కొనుక్కోడానికికూడా సరిపోవడం లేదు. కొంతమందికి యిచ్చి కొంతమందికి యివ్వకుండా యీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదంటే, దానినిగురించి పట్టించుకోవడంలేదంటే యేమాలోచించాలో అర్థం కావడం లేదు సామాన్య ప్రజానీకం బ్రతికే ఉద్దేశం యీ ప్రభుత్వానికి వుందో లేదో అర్థంకావడంలేదు.

పంచదారవిషయంలో 800 నుంచి 1,100 టన్నులు సంపాదించుకుంటున్నామని తెలియజేశారు. అది సక్రమంగా వారికి అందుతోందో, లేదో అన్నది మీరు ఆలోచించినట్లు కన్పించడంలేదు. 800 టన్నులు అయినా 1100 టన్నులు

వచ్చినా సామాన్య ప్రజానీకానికి అందే పరిస్థితి వున్నప్పుడు సంతోషించతగ్గ విషయమే. అది అలా అందకుండావుంటే సంతోషించేవిషయమే లేదు. గ్రామాలలోని మున్సిఫ్‌లకు యీ పంపకం విధానం మీరు అప్పగిస్తున్నారు, నోరు వున్నవాడికి దొరుకుతోంది లేకపోతే లేదు. కొంతమంది బ్లాక్‌మార్కెట్ చేసుకుని, మున్సబులు, తహసీల్‌దారులు కైంకర్యం చేసుకుంటున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. 10 బస్తాలు వస్తే 4 బస్తాలు అమ్మి మిగతావి బ్లాక్ మార్కెట్ ద్వారా కైంకర్యం చేసుకోవడం జరుగుతోంది. కోటా వచ్చినప్పుడు రోజంతా పని మానుకుని వెళ్ళినా ఒక పావుకిలో దొరకని పరిస్థితి గ్రామాలలో యీ రోజున వుంది. 800 టన్నులకు 1,100 టన్నులు వచ్చినా వాళ్ళకు సంతృప్తి యెలా వుంటుంది. ఆహారంకాని, పంచదారకాని, జీవితావసర వస్తువులు కాని పంపకవిధానంలో ప్రజలకు అందే మార్గాన్ని మీరు ఆలోచించనంతకాలం మీరు ఏమి చేసినప్పటికి పరిష్కరించలేదనేది గుర్తించాలని మనవిచేస్తున్నాను. 11 వేల టన్నులు పంచదార వస్తుందో ఏ గ్రామానికి పంపకం చేయకుండా వారికి పర్మనెంట్ చీటీలు యిచ్చి అందరికీ అందేటట్లు మీరెందుకు కల్పించడంలేదు. మున్సబుచేతిలో అధికారం పెట్టి వారి దయాదాక్షిణ్యాలపైన ఆధారపడేట్లు మీరెందుకు కల్పించాలి. కొంతమంది జేబులు నింపుకోడానికే తప్ప సామాన్యప్రజానీకానికి సంతృప్తి కల్గించడంలేదని మనవి చేసున్నాను.

ముస్లిమ్ వాక్‌ఫ్‌బోర్డు సక్రమంగా పనిచేస్తోందో లేదో ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మా తాలూకాలో అంగారా, కపిలేశ్వరపురం, చేకి, తునుపల్లి, అనుజూరు మొదలైన గ్రామాల్లో దాదాపు 8 గ్రామాల్లో 20, 30, 40 ఎకరాలు వుంది. నోరున్నవారు కైంకర్యం చేసుకున్నారు. దానివిషయంలో ముస్లిమ్ వాక్‌ఫ్‌బోర్డుకి పిటిషన్స్ పెట్టాం. భూముల వివరాలు, పట్టా పంపడం జరిగింది. గత 5, 6 సంవత్సరాలనుంచి యిది జరుగుతున్నప్పటికీ కూడా, ముస్లిమ్ వాక్ఫ బోర్డు ఎలాపనిచేస్తోందో ప్రభుత్వం చూడడంలేదు. చాలా దారుణమైన విషయం యిది. ఇక్కడినుంచి ఎవరో వచ్చి రైతాంగం దగ్గర రూ. 100–200 లు పుచ్చుకుని జేబులలో వేసుకోవడం జరుగుతోందని చెప్పి ప్రభుత్వం దీని విషయంలో పట్టించుకోవడంలేదనే నా వాదన ఒకటి వుంది. ఈ వాక్ఫబోర్డు ద్రవ్యాన్ని కొద్దిమంది దుర్వినియోగం చేయకుండా చేయవలసినబాధ్యత అని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. నరసయ్య (పొందూరు):—అధ్యక్షా, గౌరవ గవర్నరు, మన ముఖ్యమంత్రి, ఆయన సహచరులు అందరి కృషి మూలంగానూ, గౌరవసభ్యుల అకుంఠిత సహకారం మూలంగానూ మన రాష్ట్రప్రభుత్వం సాధించిన విజయాలు గురించే ప్రతిపాదించినటువంటి తీర్మానం అంటే వారు వెల్లడించిన అభిప్రాయాలను అభినందిస్తూ ప్రవేశపెట్టిన డా॥ చలపతిరావుగారి తీర్మానంను నేను బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో కొన్ని చరిత్రాత్మకమైన విషయాలు మనకు తెలుస్తున్నాయి. అవేమంటే విశాఖపట్టణంలో ముఖ్యమంత్రిగారి కార్యదీక్షవల్ల ఉక్కు కర్మాగార స్థాపన ఏర్పడుటవల్ల కొత్త రైల్వే

మండలం ఏర్పడుటవల్ల, తరువాత గోదావరిపై రోడ్డు రైలు వంతెన, హరిజన వాడలకు విద్యుచ్ఛక్తి సరఫరా, విద్యాసంస్థల్లో విద్యాశాఖ డైరక్టరు ఆధీనంలో ప్రాథమిక, సెకండరీ విద్యకు ఒక డైరక్టరూ ప్రభుత్వ public పరీక్షలకు మరొక డైరెక్టరేటు దీనితోపాటు కళాశాల విద్యకు ఒక ప్రత్యేక డైరెక్టరేటు యేర్పాటు చేయడం చరిత్రాత్మకమైన విషయాలు. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పాలంటే బ్రహ్మానందరెడ్డిగారు ఆంధ్ర బ్రహ్మావలె ఆ కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఆ పేరును ఆయనకు పెట్టవచ్చుని అనుకొంటున్నాను. మనకు తెలుసు పూజ్యులైన పొట్టి శ్రీరాములుగారి త్యాగంవల్ల ఆంధ్రరాష్ట్రం యేర్పడటం 3 కోట్ల ఆంధ్ర ప్రజానీకానికి ఒకే రాష్ట్రం యేర్పరచుకొనడం గౌరవనీయులైన సంజీవరెడ్డిగారు ఆంధ్ర తెలంగాణా రెండూ కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పరచడంలో ఆంధ్రప్రదేశ్ యొక్క అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుపుట ఒక చరిత్ర సృష్టించుటకు అవిరళ కృషి చేసినందులకు ఆయనకు ఆంధ్రబ్రహ్మ అని పేరు యివ్వడంలో తప్పిదం ఏమిలేదని అందులో అతిశయోక్తి ఏమిలేదని అనుకొంటున్నాను. ఇకపోతే రాష్ట్రంలో మొత్తంపైన చక్కగా అన్నివిధాల అభివృద్ధి కార్యక్రమాలు జరిగినప్పటికి విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాల విషయం చూస్తే చాలా విచారకరంగా కనిపిస్తోంది. ఎందుచేతనంటే ఈ రెండు జిల్లాలు చాలా వెనుకబడి వున్నాయని వేరే చెప్పనవసరం లేదు. ఇంతకుముందు లక్ష్మణదాసుగారు చెప్పినట్లు ఈ రెండు జిల్లాలు అభివృద్ధి పొందాలంటే ప్రత్యేక మండలం అవసరం ఏమో. ఎందుకంటే తెలంగాణా ప్రజలువలె విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లా ప్రజలు కూడా సరియైన బట్టకూడా వాళ్లు కట్టుకోలేనిస్థితిలో వున్నారంటే మరి అక్కడ దారిద్ర్యం ఎట్లా వున్నదో మనకు బోధపడుతుంది. అంతేకాక విశాఖపట్టణంలో ఉక్కు కర్మాగారం చాలా అవసరం కూడా. ఎందుచేతనంటే విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలకు 1942 సంవత్సరంలో బర్మాపైన బాంబింగ్ జరిగినప్పుడు లక్షలాది కాందిశీకులు రావడమేకాక ఈవేళ వేలకొలది కాందిశీకులు వస్తున్నారు. వీరియొక్క జీవనభృతిగురించి వెనుకటి గవర్నమెంటుగాని మన గవర్నమెంటుగాని శ్రద్ధవహించలేక పోతున్నదని అనుమానంగా వున్నది. ఎందుకంటే సోంపేట, యిచ్ఛాపురం జనాభాచూస్తే 160 మంది స్త్రీలకు 100 పురుషులు వున్నారు. అంటే 60 మంది ప్రజానీకం యితర రాష్ట్రాలకుపోయి వారి జీవనభృతి గడుపుతున్నారు. వాళ్ళకు అక్కడకూడా permanent post దొరకడం లేదు. వారుకూడా రెండు సంవత్సరాలకు ఒకసారి రావడం 3 సంవత్సరాలు వుండడం తిరిగి పోవడం జరుగుతున్నది. కుటుంబాలను కూడా అక్కడకు తీసుకొని వెళ్ళలేక పోతున్నారు అంటే వారికి సరియైనటువంటి జీతాలు లేకపోవడమేనని అనిపిస్తోంది. ఆ పరిస్థితులలో విశాఖపట్టణంలో steel factory యేర్పడినట్లయితే బర్మా కాందిశీకులకు తప్పనిసరిగా యిక్కడ జీవనభృతి కలుగుతుంది. పాకిస్తాన్ పంపించినటువంటి కాందిశీకులకు కేంద్ర ప్రభుత్వం అనేక అవకాశాలను ఇవ్వడం జరిగింది. ఈవేళ బర్మానుంచి వచ్చిన లక్షలాది కాందిశీకులకు యిక్కడ ఏ విధమైన జీవనోపాధి లేకపోవడంలో ఈ ప్రాజెక్టు యేర్పడినప్పుడు వీళ్ళకు ఒక శాశ్వతమైనటువంటి జీవనోపాధి కలగడమేగాక——

ఆంధ్రలో వున్నటువంటి మరికొంత మందికి ఉద్యోగాలు కల్పించడానికి అవకాశం యిస్తుందని తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం యిది గుర్తించి యిక్కడ ఉక్కు కర్మాగారం కట్టవలసిన అవసరం వున్నదని అందుచేత గౌరవ మంత్రి గారైన సంజీవరెడ్డిగారు కూడ ఆంధ్రప్రదేశ్‌కు వారు న్యాయకత్వం వహించి అనేక ఘనకార్యాలు సాధించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని ఆశిస్తున్నాను. యికపోతే రైల్వే మండలం విషయం ఈ రైల్వేమంశలంలో గుంతకల్లు విశాఖపట్టణం డివిజన్లు కలుపలేదు. ఇప్పటికీ వలాసా ఒక కొత్త రైల్వే జోన్‌లో వున్నది. తెలంగాణాను ఆంధ్ర రాష్ట్రంతో కలిపిన తరువాత ఎంత సంతృప్తి పడ్డారో అదేవిధంగా ఈ రెండు డివిజనులును కలిపి ఫలాస వరకు ఈ మండలాన్ని యేర్పరిస్తే అంత సంతోష పడతారని అందుచేత మన ప్రభుత్వం దీన్ని కేంద్రానికి తెలుపడం దానికి కేంద్రం అంగీకరిస్తారని అనుకొంటున్నాను. అదేవిధంగా శ్రీకాకుళం జిల్లాలో సంకిలి బ్రిడ్జిపోయి ఐదు సంవత్సరాలు అయింది. ప్రజల రాకపోకలకు 100 మైళ్ళ చుట్టు తిరిగి పాలకొండ నుండి రాజాం మీదుగా విజయనగరం పోవడానికి కష్ట పడుతున్నారు. యిప్పటి వరకు ఆ బ్రిడ్జిని కట్టలేదు. యీ విషయం ఆంధ్ర ప్రభుత్వం తప్పసరిగా గుర్తించి వెంటనే దీన్ని కడతారని ఆశిస్తున్నాను. అదే విధంగా 62 లో వనసనంది పాడు ప్రాజెక్టుకు estimates తయారుచేసి 83 లక్షల 78 వేలు అంచనా వేసి దానికి foundation కూడా వేయడం జరిగింది. 3వ ప్రణాళికలో యిది ఒక ప్రాజెక్టు వుంటుదని అనుకొన్నాం కాని అదె కూడా లేకపోయినట్లయితే చాలా విచారకరమైన విషయం, అదిచాలా అవసరం. యికపోతే హరిజన వాడలకు విద్యుచ్ఛక్తి provide చేశారు. చాలా సంతోషం హరిజనులకు electricity పెట్టు కొన్నప్పుడు ½ concession యివ్వడం చాలా మంచిదని తలస్తున్నాను. oldage pensions యిచ్చేటప్పుడు హరిజనులు, షెడ్యూలు ట్రైబ్సు ఎంతమంది వున్నారు. అనేటటువంటి విషయంలో వారికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారా అనే విషయంలో అనుమానస్పదంగా వున్నది. వారివిషయాలలో ఒక ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని old age pensions యిచ్చే యేర్పాట్లు చేస్తారని కోరుతున్నాను.

శ్రీ జె. యల్. యన్. చౌదరి (చీరాల) :— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం His Excellency కాలం నాడు యిస్తునటువంటి పిల్లి గడ్డం పెరిగినటు వంటి ప్రబుద్ధులు యిచ్చినటువంటి వరుసలో వున్నది. మన జనాభాలో దాదాపు 3 వంతులు జనాభా ఎక్కువ ఇబ్బందులతో బాధపడుకున్నారు. వాటికి కనీసం పరిష్కార మార్గములు అందులో stres చేయలేదు. అయితే మూడు వంతులు ప్రజలు ఒక విధంగా jubiliant గా ఉండడానికిమాత్రం తోడ్పడుతుంది. అందువల్ల speech లో కూడా ఒక విధంగా పోనీ bright side కాకుండా ఈ side ఇస్తే, ఏదైనా ప్రతిపక్షములో దీనిని ఆధారంగా తీసుకొని బయట వేస్తాయనే భయమా? నిజంగా అటువంటివి తీసుకు వచ్చేటట్లయితే ఒక విధంగా వీటిని ప్రభుత్వముదృష్టిలో పెట్టుకొని ఉన్నదని మనము అర్థంచేసుకోడానికి అవకాశం వచ్చింది. అలాంటిదిమాత్రం చేయకుండా ప్రతిసారికూడా ఇదేవిధంగా గవర్నరుగారి speechనడుస్తున్నది. తరువాత ఉన్నటువంటి ముఖ్యమైన బాధలలో అవి ఒకవిధంగా పెరుగుతున్నాయి. ఆ పెరగడం ఈ మూడు ప్రణాళికలలోకూడా

ప్రతి సంవత్సరంలో పెరిగినాయి. వ్యవసాయాభివృద్ధి ఖర్చులు పెరిగినాయి. దానితోపాటు అవలక్షణాలు కూడా పెరిగినాయి; ఉద్యోగాలు ఎన్నో స్థాయిలలో పెరిగినాయి, లంచాలు తీసుకోవడం అన్ని స్థాయిలలోను పెరుగుతూ వస్తున్నాయి. సరేఆలస్యం అంటే, departments పెరిగేకొద్దీ ఆలస్యాలుకూడా ఇంకా జాస్తీగా పెరగడం, ఇదివరకు ఒక నెలలో సమాధానంయిస్తే ఇప్పుడు అసలు సంవత్సరం వరకుకూడా లేనటువంటి ఘట్టనలుకూడా ఉన్నాయి. ఇక జీవితంలో వచ్చే టప్పటికి, సినిమాలు పెరిగినాయి, hotels పెరిగినాయి, ఒక విధంగా జీవిత పరిణామముకూడా క్రింది స్థాయిలో పెరిగింది. ఇన్ని పెరిగినా, ధరలు పెరిగినా, భూముల విలువలు పెరిగినా, మరి పన్నులు పెరిగినా, ప్రభుత్వములో administrative functions పెరిగినా, మరి ఇన్ని పెరిగినా, బాధలుకూడా పెరుగుతూనే ఉన్నాయి. ఇన్ని పెరిగినా ప్రభుత్వము ఒకటిమాత్రం పెంచకుండా ఉన్నది. ఇంత cost of production, cost of living పెరిగినా కనీసం దానిని meet out కావడానికి కావలసిన చర్యలు తీసుకోకపోవడంలో అది ప్రతిరూపము ధరిస్తూనే ఉన్నది. ఇందాకా ఒక మిత్రుడు జి. సి. కొండయ్య ఏదో హిందూదేశములో ధరలు తప్పనిసరి అని ఆర్థికసూత్రాన్ని వల్లించాడు. నిజంగా రష్యాలో, అమెరికాలో ఉన్న ఆ disparity తీసుకోవాలి. అక్కడ ఉన్నటువంటి సామాన్య కుటుంబానికి ఆదాయము తీసుకోవాలి, అక్కడ ఉన్నటువంటి ధరలు తీసుకోవాలి, కాని ఆ ధరకు ఇక్కడ పోల్చి, ఇక్కడి ఆదాయము అక్కడ పోల్చుకొంటే అది చెడుపే అవుతుంది. అందుచేత ముఖ్యంగా ఇక్కడ ఉన్నటువంటి ఉద్యోగస్తులు గాని, వ్యవసాయ కూలీలుగాని, నిఖరంగా రూపాయ, రూపాయన్నర అంతకంటె ఎక్కువగా సంపాదించుకోడానికి వీలులేనటువంటి కుటుంబములో కానివ్వండి, తమకు వస్తున్నటువంటి జీతముతప్ప మరొక విధంగా ఆదాయము లేనటువంటి కుటుంబములో కానివ్వండి, పెరిగే ధరలకు ఆ జీతము ఎట్లా సరిపుచ్చుతాడు? కనీసం మీరు అలస్యంగా దానిని పరిష్కరించడానికి పూనుకొన్నా, జరిగేది ఏమిటి? అందువల్ల పెరగళ్ళు మిగిలే ఉంటాయి. ఈ కడగళ్ళు మిగిలి ఉన్నప్పుడు. ఈ కడగళ్ళు పరిష్కారం చేయనప్పుడు, వారియొక్క బాధలకు ప్రతిరూపము కనిపిస్తుంది. వారు అంతా ఈ రకంగా demonstr..tions ఏదో విధంగా చేయవలసి వస్తుంది. తప్పదు. అప్పుడు ఇదేదో ప్రతిపక్షము చేస్తున్నారని అంటారు. లక్ష్మణదాసుగారు అన్నారు ప్రతిదీ ప్రతిపక్షమే ఏదోచేస్తుంది మంచిసేసినా మేము చెప్పుకోలేకుండా ఉన్నాము అనే బలహీనముకూడా వ్యక్తముచేశారు. అటువంటికర్మ ఆయనకు ఏమిపట్టింది? సంజీవరెడ్డిగారు 250 రూపాయలకు మనజీతాలు పెంచారు. 250మంది వారిపక్షమువారు ఉన్నారు. Council లో సంవమంది వున్నారు. ఈ విధంగా మన జీతము 250 రూ.లకు పెంచినప్పుడు, దానిని వారు tour లో ఉపయోగించుకొని ప్రజలలోకి వెళ్ళి ఎందుకు చెప్పుకోకూడదు! వాళ్ళు చేసిన మంచి చెప్పుకోవచ్చు, ప్రజల కడగళ్ళు తెలుసుకోవచ్చు, వాళ్లకు కావలసింది ఏమిటో విచారించవచ్చు. కనుక ప్రజలలోకి వెళ్ళి వాళ్ల బాధలు ఏమిటో విచారించి cabinet ఎదుట పెట్టి చెప్పుకొంటె అవి వీలైనంతవరకు పరిష్కారం అయ్యేటట్లు చూడండి, అంతేగాని, ఆవంద అదనంగా ఇచ్చింది. Savings Bank లో దాచిపెట్టుకోవడంకాదు. అలాంటి అవకాశం వచ్చినప్పుడుకూడా మేము

చెప్పుకోలేకుండాపోతున్నాము, అనేటటువంటి బాధ మాకు ఎందుకుకలగాలి? అందువల్ల మీపై పునుంచి చెప్పుకోలేనంతటి బలహీనం మీరు ఎందుకు పొందాలి! మీరు జనానికి దూరం అయ్యారు, జనుల సమస్యలు పట్టించుకోవడంలేదు, ఎవరో ఒక ఆయన ఇక్కడ హైదరాబాదుకువస్తే ఆయనని తీసుకొని బలరామురెడ్డి దగ్గరికి తీసుకొనడం, చేయించడం జరుగుతుంది. అందుచేత ప్రజల కడగళ్ళకు మీరు ఎప్పుడైతె దూరమైనారో, ప్రభుత్వముకూడా ఇవన్నీ ప్రతిబింబించేటట్లుగా చేయలేకుండా పోతున్నది. రెండవది, ఈ ధరలు పెరగడానికికూడా, సరే ఒక విధంగా ముఖ్యంగా బాధపడేటటువంటి ప్రజలకు ఈ ధాన్యం, ఎరువులు ప్రధానమైనవి మన ఆంధ్రదేశంలో, అవి కనీసం చౌకబడేటట్లుగా ఒక road communication వేసిగాని, దానిని ఉద్దేశించి ధరలు నిలబెట్టాలి. తగ్గించాలి అనే పద్ధతిలో రేవులు, రవాణాలు పెంచడానికి ఏమీ ప్రయత్నించడంలేదు. ఎంతసేపటికి, తిరుపతికి ఎక్కడనుంచి మార్గం వేస్తాము, భద్రాచలానికి వంతెన పూర్తిచేస్తాము, ఈ సంవత్సరంలో, యాదగిరి, మంగళగిరి ఈ విధంగా దేవస్థానాలకు మీరు ఇచ్చినటువంటి prominence, ధాన్యం చౌకగా చేయడానికి, ఎరువులు ఒకమూలనుంచి ఇంకొక మూలకు చౌకగా చేరడానికి మీ దృష్టి ఉన్నదా అని అడుగుతున్నాను. దానిమీద లేదు. కేంద్రప్రభుత్వానికి అసలులేదు. వారుకూడా ఎంతసేపటికి నాడార్ గురుదేవుణ్ణి పూజించడానికి ఆయనకు కావలసింది line మీద line, treble lines వేసి వేయమన్నారు. ఇక్కడ ప్రజలు వస్తువులు చౌకగా చేర్చుకోడానికి కావలసిన రేవులు, రోడ్లు వీటి విషయం వారు పట్టించుకోవడంలేదు. మీకుకూడా ఈరోజున ఏహో పాపపరిహారార్థం దేవుని దగ్గరకు పోయేందుకు దానికి దగ్గర రోడ్లు వేసుకొని పోదామా, దానికిగాను తీగమీద వేసేటటువంటివి. aerial roads మాత్రం plan చేయడానికి ముందుకు పోతున్నారు. అందుచేత ఈ రకమైన communications విషయంలో మీరు చిత్తశుద్ధిగా చేశారా? తరువాత ముఖ్యంగా మంత్రిగారికి ఒకటిచెపుతున్నాను. కేంద్రప్రభుత్వంలో commerce and industries మంత్రిగారు ఇక్కడ బలరామురెడ్డిగారు, మీరు ఈ సంవత్సరం ఎరువులు తక్కువ, 50 percent రావాలి అని open గా statement ఇస్తారా? ఆయన ఏదో Diesel oil రాదని ఒక statement, kerosene oil మనకు తక్కువ అని ఒక statement ఇస్తే, మరి ఈ విధంగా black-marketeers ను encourage చేయడానికి ఇస్తున్నారా అని అడుగుతున్నాను. మీరు ఎప్పుడైతే ఆవిధంగా statement ఇచ్చారో, అప్పుడు Diesel oil అమ్ముకొనేవాడు అది దాచిపెట్టాడు, కిరసనాయిల్ అమ్ముకొనేవాడు కిరసనాయిల్ దాచాడు, ఎరువులు అమ్ముకొనేవాడు అవి దాచేశాడు. ఇప్పుడు మీరు ఇస్తున్న సగము quota కూడా ఏ ప్రసిడెంటుకూడా పంచాలనే కోరిక అతనికి లేదు. తీసుకొన్న చోటనే అమ్ముకొనేటటువంటి ప్రసిడెంట్లు తయారయ్యారు. ఎవరైనా మంచివాడు, బుద్ధిగలవాడు ప్రసిడెంటు ఉండినాగాని, ఏదో మరల నేను ప్రసిడెంటు అవుతానో లేదో, ఈ సమయంలోనే డబ్బు సంపాదించుకొంటాము, బస్తాకు 50 రూపాయల చొప్పున, ఒక 50 వేలు సంపాదించుకొందామునే దుర్బుద్ధిలో అతడుకూడా పడేటట్లుగా, అటువంటివాళ్ళను కూడా ఈ విధంగా encourage చేస్తున్నారని మిమ్ములను మందలిస్తున్నాను. ఏదో State secret గా, దానిని

paper announcement కు ఇవ్వకుండా, మనలో మనము అసెంబ్లీలో రహస్యంగా జిల్లాపరిషత్తులలో కోటాలు వేసుకొనేటప్పుడు ఇంత వచ్చిందని అనుకోవలెను గాని బయటమాత్రం announce చేయకూడదు. అసలు వర్తకులు ఇప్పుడు కాచుకొని ఉన్నారు. వారు పేపర్లు దిట్టంగా చూస్తున్నారు. చిన్నచిన్న details కూడా పేపర్లో తీక్ష్ణంగా చూస్తున్నారు. National crisis ఏమిటి, ఉత్పత్తి ఏమిటి, ఎగుమతి దిగుమతి ఏమిటి, ఏదో వచ్చింది crisis, ఏమిటి, అని detailed గా చూస్తున్నటువంటి రోజులలో మీ statements మాత్రం దౌర్భాగ్యానికే దారితీస్తున్నాయి. అవి black-marketeers ను encourage చేస్తున్నాయి. అది మీకు మనస్సుతో లేకపోతే లేకపోవచ్చుగాని అది పరోక్షంగా ఆరకంగా జరుగుతున్నాయని మనవిచేస్తున్నాను. పోనీ మీరు nationalise చేసి టోకు వ్యాపారం తీసుకొంటారా అంటె machines సరిగా పెట్టరు. గత సంవత్సరం ధరలు పెరిగి బాగా లాభము వచ్చిందని చెప్పి ఈ సంవత్సరం భూస్వాములు నిలువచేశారు. అమ్మడంలేదని అంటున్నారు. మీరు జిల్లాదాటి పోకూడదని, రాష్ట్రందాటి పోకూడదని అని మీరు కొన్ని నిబంధనలు పెట్టినప్పటికీ, వారు దాచిపెడతారు. ధరలు పడిపోతున్న సమయంలోకూడా భూస్వాములు నిలువచేసినందువల్ల మళ్ళీ ధరలు పెరగడానికి అవకాశం వచ్చింది. నిన్న రాజగోపాలనాయుడుగారు చెప్పారు, మేము ఇద్దరము గొంతులుకోసే వాళ్ళమని, వారు కాంగ్రెసు కూడా గొంతులు కోస్తారట, ఇటు కమ్యూనిస్టులు కూడా గొంతులు కోస్తుందట. ఒకరు తొందరగా కోస్తారట, ఇంకొకరు ఆలస్యంగా కోస్తారట. వీరు కోసేది తెలియదు. వారి మిత్రులు నిజంగా ఈ సంవత్సరం నిలవచేయబట్టే, ఆఖరికి అవసరమైంది అలవికాకుండా టసాయించబట్టే నిజంగా ఈ ధరలు పెరగడానికి ఈ సంవత్సరానికి అది ఒక పెద్ద కారణమని మనవిచేస్తున్నాను. ఆ రకంగా మేము కొన్ని ఊళ్ళలో ప్రజలను approach అయితే, ఎన్నాళ్లు ప్రజలను దోచడం, ప్రజలమీద ఎకరానికి బస్తా వేసుకొంటామని సమాధానాలు రావడం. దీనికి కారణం వారి నిలువలు కదలకుండా అట్టిపెట్టాము, పోయిన సంవత్సరం మంచి రేటువచ్చింది, ఈ సంవత్సరం అంతకంటె మంచిరేటు తీస్తామని నిలువలు అట్టిపెట్టుకోవడం జరిగింది. ఈ రకంగా exploit చేసేటటువంటి వాళ్ళ సంగతి చెప్పకుండా, ఈ ఇద్దరిని గొంతులుకోసే వాళ్లుగా తేల్చిపారేశారు. ఎందువల్లనంటె మనము తీవ్రంగా విమర్శించుకొంటున్నాము. వారు మిగులుతారుకాని వారు చిత్తశుద్ధితో చూచినట్లయితే, దేశంలో ప్రజలు ఈ విధంగా బాధపడుతున్నారంటే, దానికి కారణం ఈ వర్తకులు, ఈ నిలవదారు, ఈ exploiters, పెట్టుబడిదారులు, ఈ స్వరాజ్యవాదులు వీరందరు దీనికి కారణమని తెలుస్తుంది. ఇది గుర్తిస్తే మంచిదని. నిజంగా ఇంతమంది ఈవేళ బాధపడుతూ బజార్లలో చెప్పుకొంటున్నారంటే, ఈ అభివృద్ధి ప్రణాళికలు వేసిన తరువాత కూడా ఈ విధంగా చేస్తున్నారంటే, ఆ వర్గాన్ని రద్దుచేయకుండా (exploiters కు) ఇంకా వారిని అట్టిపెట్టబట్టే, ఈ పరిస్థితి వున్నదని ముఖ్యంగా మనవిచేసున్నాను.

శ్రీ జి. వెంకటేశ్వర్లు (జగ్గయ్యపేట్) :— అధ్యక్షా. శ్రీ గవర్నరుగారి ప్రసంగం నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. గ్రామీణ

నీటిపారుదలస్కీముకు ప్రభుత్వంవారు యీమూడవప్రణాళికలో 4సంవత్సరముల వరకు రు. 375.5 లక్షలు కేటాయించడం, యీ సంవత్సరానికి రు. 235.2 లక్షలు —హరిజనులు గిరిజనులు విరాళాలు యివ్వకుండ మంచినీటి స్కీమ్సుకు ఏర్పాటు చేయడం చాల సంతోషకరమైన విషయం. ఇదిగాక హరిజన పేటలకుకూడ ఎలెక్ట్రిక్ కరెంటు అందించి లైట్సు వేయుటకు రు. 40 లక్షలు ప్రభుత్వంవారు కేటాయించుట చాలమంచి విషయమే. కాని ఇటువంటి మంచి విషయాలు ప్రభుత్వం చేస్తున్నప్పుడు మరి ప్రతిపక్షంవారు చెబుతూ 67 సంవత్సరం ఎన్నికలు దాపుకు వస్తున్నవి కాబట్టి వారికి బలము చేకూర్చుకొనుటకు యిటువంటి ప్రసంగాలు చేస్తున్నారు, గవర్నరుగారి ప్రసంగం అందుకు దారితీసింది అన్నారు. కాని ఈ విషయాలన్నీ మధ్యపెట్టి చెప్పడం 67 ఎలెక్షన్సు దాపుకువస్తుంటే వారికి అవకాశం కల్గించడానికి చేసిన ప్రసంగం అని నాకు తోస్తుంది. ఈ రు. 40 లక్షలు హరిజన వాడలకు లైట్సు యివ్వడానికి నిర్ణయించారుగాని ఎక్కడైతే కరెంట్ ఉండి గిరిజన కాలనీలు ఉంటాయో అక్కడ వారి ఉపయోగార్థం వినియోగించునట్లు యీ స్టేటుమెంటులో లేదు.

ఇళ్ల స్థలాలకు హరిజనులకు రు. 30 లక్షలు కేటాయించినందుకు సతోషం. కాని గిరిజనులకు మాత్రం ఎక్కడా ఒక్క సెంటు యిచ్చే ఏర్పాటుమాత్రం మన ప్రణాళికలో లేదు. గిరిజనులు చాల వెనుకబడి ఉన్నారు. వారికి ఉండటానికి ఇల్లు, పండటానికి మంచం, తినడానికి తిండి లేక బాధపడే యీ గిరిజనులకు తప్పకుండ ఇళ్ల స్థలాలు యిచ్చే ఏర్పాటు చేయాలి. పోతే మాకు యిచ్చే అవకాశం ఏమంటే ఇళ్లు కట్టుకునే ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో 17 నియోజక వర్గాలలో 30 ఇళ్లు యివ్వడానికి నిర్ణయించారు. కాని ఒక నియోజక వర్గానికి 2 ఇళ్లు యిచ్చే ఏర్పాటు చేయలేను. ఈ ఇళ్ల స్కీము హరిజనులకు లేను. వారికి కూడ ఇళ్ల స్థలాలతోబాటు ఇళ్లు కట్టించే స్కీము కూడ ఏర్పాటు చేస్తే హరిజనులు ఇళ్లుకట్టుకొని కాపురం ఉండటానికి అవకాశం కలుగుతుంది.

సబ్సిడీ బావుల నిమిత్తం 37,400 బావులకు రు. 458 లక్షలు ఇచ్చారు. ఈ సంవత్సరం యింకా ఎక్కువగా యివ్వడానికి 25 లక్షలు కేటాయించారు. మరో 2500 బావులు ఏర్పాటవుతాయి. వీటివల్ల రైతులు ఎక్కువ పంట పండించడానికి వీలవుతుంది. ఇది ఇంకా పెంచడం అవసరం. ఈ సబ్సిడీ బావులతోబాటు కరెంటు ప్రతి గ్రామానికి అందిస్తే మనకు ఆహార సమస్య తీరడానికి వీలుగా ఉంటుంది. ఇప్పుడు తాలూకాలో అక్కడక్కడ తాలూకాలో అందుతోందిగాని అన్ని గ్రామాలకు కరెంటు లేదు. అన్ని గ్రామాలకు అందించే ఏర్పాటు చేసి రైతులకు అందించాలి.

మ్యునిసిపల్ ఎన్నికలు రాబోతున్నవి. దాదాపు 80 మ్యునిసిపాలిటీసులలో ఎన్నికలు జరపడానికి అవకాశం కల్పించారు. ఆంధ్రలో 46 మ్యునిసిపాలిటీసులో ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ ఎన్నికలలో షెడ్యూల్డు ట్రైబ్సుకు ఒక్క రిజర్వేషను కూడ ఉన్నట్లు లేదు. 1 లక్ష జనాభాగాని, 50 వేల జనాభాగాని, 30 వేల జనాభాగాని, అంతకు పైబడిఉన్న జనాభాగల మ్యునిసిపాలిటీస్‌లో ఒక్క షెడ్యూల్డు ట్రైబు సీటుకైనా రిజర్వేషన్ ఇవ్వకుండ

ఉంటే, ఆ మ్యునిసిపాలిటీల మీటింగులకు వెళ్లి వారికి కావలసిన సౌకర్యములు చెప్పుకొనుటకు వీలులేకుండ ఉంది కాబట్టి రాబోయే ఎన్నికలలో ఆ ప్రకారం షెడ్యూల్డు ట్రైబ్సుకు రిజర్వేషన్ ఇప్పించాలని కోరుతున్నాను.

నాగార్జున సాగరు ప్రాజెక్టు నిర్మాణం ఇప్పటికి 80 శాతం, కాల్వల త్రవ్వకపు పనిలో 45 శాతం పూర్తి అయినదని రూ. 87.6 కోట్ల ఖర్చు అయిందని 1966 జూన్ నాటికి 5.79 లక్షల ఎకరాలకు నీరందించడానికి ప్రభుత్వం చక్కని స్కీము వేసుకొని పూర్తి చేస్తోంది. అందుకు ప్రభుత్వాన్ని అభినందించాలి.

1964 సం. జూలై 1వ తేదీన ప్రారంభించిన హాస్టల్సుకు 65 సం॥ మార్చి ఆఖరుకు రికగ్నిషన్ అయిన హాస్టల్సుకు డబ్బు తప్పకుండ చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. రికగ్నిషన్ దాదాపు 100, 150, హాస్టల్సుకు జరిగింది గాని ఇప్పుడు ఆగస్టు నెల వచ్చినప్పటికి ఇంతవరకు ప్రభుత్వం డబ్బు ఇవ్వలేదు. అక్కడ మేనేజర్సుకు ఇబ్బందిగా యున్నది, విద్యార్థులకుకూడ ఇబ్బందిగా ఉన్నది. ప్రభుత్వం రికగ్నైజుచేసిన హాస్టల్సుకు త్వరలో ప్రభుత్వం డబ్బు పంపవలసినదిగా కోరుతున్నాను.

ఎరువుల గురించి: ఒక రైతు ఎకరానికి 20 కిలోల అమోనియా వేస్తాడు. ఈ రోజు రెండు మూడు కిలోలు సప్లై చేస్తుంటే ఎక్కువ పంట ఎట్లా పండించగలడు? రైతుకు ఎరువులు అందుబాటులో లేకపోవడం వలన పంట తగ్గుతోందనే ఆలోచనలో ఉన్నారు. ఎకరానికి 20 కిలోలైనా ఇచ్చే ఏర్పాటుచేసి అధిక పంట పండించే మార్గం అన్వేషించాలని కోరుతున్నాను.

విశాఖ పట్టణంలో ఉక్కు కార్మాగారం ఏర్పాటుచేయడానికి నాయకులు బ్రహ్మానందరెడ్డిగారి కృషివల్ల, కేంద్రంలో ఉక్కుగనుల మంత్రి సంజీవరెడ్డిగారి కృషివల్ల, అది మనకు లభ్యమైనది కాబట్టి ఇటువంటి అవకాశం ఆంధ్ర ప్రదేశ్‌కు కలిగినందుకు ఆ నాయకులను అభినందిస్తున్నాను. రైల్వేజోన్ ఇచ్చినందుకు కూడ సంతోషం.

నందిగామ తాలూకాలో సత్యవరం గట్టు పోరంబోకులో షెడ్యూల్డు ట్రైబుకు చెందిన కావాటి వెంకమ్మ, కావాటి వీరయ్య ఎ-1-10 సెంట్లు మాగాణి పల్లపు భూమి చేసుకుంటూ 15 సం॥లు అయినది. కావాటి వీరయ్య రెండు కళ్లులేని వ్యక్తి. చిన్నసత్తి వెంకమ్మ వృద్ధురాలు. ఆ భూమికి పట్టాలు ఇవ్వ లేదు. ఇది objectionable భూమి కాదు. తప్పకుండ పట్టాకు ఇచ్చే భూమి దానికి పట్టా ఇవ్వకపోవడంవల్ల అనర్థదాయకంగా ఉంటోంది. పెసరమల్లి కాంతయ్య స్కూలు మాస్టరు; ఆయన భార్యకూడ స్కూలు మాస్టరే. ఆ ఇద్దరికి దాదాపు రు. 200. లు జీతం వస్తుంది. ఇందులో 3 వంతు కాంతయ్య తల్లి కృష్ణవేణమ్మ పేరుతో పట్టా చేయడానికి రాగాపురం గ్రామ అధికారిని పట్టుకొని 'B' form పుట్టించుకోనడం మన గౌ. పిల్లలమర్రి వెం: శేశ్వర్లుగారు వారికి సపోర్టు యివ్వడం జరిగింది. రెవిన్యూ అధికారులు కలుగజేసుకొని అది చిన్నసత్తి వెంకమ్మ, కావాటి వీరయ్యలకు చెందవలసినదని బాలకోటయ్య తాసిల్దారు నిర్ణయించారు. తరువాత పండిన పంటలో కాంతయ్య ప్రతి సంవత్సరం

వరి పైరు కోసుకోనడం జరుగుతోంది. దానికి పోలీసు డిపార్టుమెంటువారికి రిపోర్టు పంపించుకొన్నా ఆచూకి తెలియకపోవడంవల్ల వారికి న్యాయం కలగడంలేదు. ఈ సంవత్సరం జమాబందిలో పెసరమల్లి కాంతయ్యకు అవకాశం కలిగించాలని వారికి ఇబ్బందిపెట్టే కార్యక్రమం అన్వేషిస్తున్నారు కాబట్టి నందిగామతాలూకా రెవిన్యూ అధికారులకు ఆదేశాలుపంపి కావాటి వీరయ్యకు, సత్తెమ్మకు పట్టా ఇచ్చే ఏర్పాటుచేసి ఇకమీదట పెసరమిల్లి కాంతయ్య, చిన్న కృష్ణవేణమ్మ పేర 'B' form పుట్టించకుండ రంగాపురం గ్రామాధికారులకు ఆదేశాలు పంపవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ నాకు యీ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి నమస్కారములు చెబుతున్నాను.

*[Mr. Speaker in the Chair.]*

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, గవర్నర్ గారి ఉపన్యాసం బాగా అచ్చువేశారు. డిఫెన్సు ఆఫ్ ఇండియా యాక్టు ఆంధ్రరాష్ట్రంలో అమలు జరిపి ఆరునెలలు దాటిపోయింది. వారిపైన ప్రత్యక్షమైనటువంటి నేరము ఏమీ రుజువు చేయలేదు. వారిని వెంటనే విడుదల చేయడం అవసరమని కోరుతున్నాను. అందులో ముఖ్యంగా సుందరయ్యగారు జబ్బుతో ఉన్నారు కనుక వారికి పెరోల్ అన్నది లేకుండా మెడికల్ హెల్త్ ఫ్రీగా పొందటానికి వారిని విడుదల చేయమని కోరుతున్నాను. ఎన్. జి. ఓస్, వి. ఓస్ చాలా ఇబ్బందులు పడుతూఉన్నారు. వారు రాష్ట్రమొత్తంలో ఒక భాగంగా ప్రభుత్వ విధానాన్ని నడపలేనీ బలహీనతలో వారి కుటుంబాలు అవస్థలో ఉన్నవి. వారి సంగతి మళ్లీ పునరాలోచించవలసిన అవసరం ఉన్నది. లేకపోతే మొన్నటి మార్చియొక్క ఫలితం ఊరికే పోతుందని మాత్రం ప్రభుత్వం అనుకోవద్దని చెబుతున్నాను. దాని ఫలితాన్ని ఎదురుచూడవలసిన అవసరం ఉంటుంది. ఎట్లాంటి దుస్సంఘటనలు రాకుండా చూడవలసినదిగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. గవర్నర్ గారు తమ ఉపన్యాసంలో ఒక బాంబ్ షెల్ వేశారు. పన్నులు వేయబోతున్నామని ఒక అలారమింగ్ స్టేట్ మెంట్ మాత్రం మనకు ఇచ్చారు. మన ప్రభుత్వం ఫైనాన్స్ కమీషన్‌కు ఇచ్చిన రిపోర్టునుగాని ఇతర విషయాలనుగాని చూసినపుడు "ఇప్పటికే ఓవర్ టాక్సేషన్ అయినది, యీ రాష్ట్రం సాచ్యురేషన్ పాయింట్ కు రీచ్ అయినది. ఇక ఏమాత్రం పన్నులు వేసుకోలేమని" ప్రభుత్వం చెప్పిన స్టేటు మెంట్ ఏమయినది? గవర్నర్ గారు మళ్లీ పన్నులు వేస్తామనే పద్ధతి తీసుకురావటానికి కారణం ఏమిటి? దీనిని తీవ్రంగా ప్రజలు ప్రతిఘటించి తీరతారు. ఇదివరకు జరిగిన ప్రజల ఉద్యమాలన్నీ ఇప్పుడు నిద్రపోయినవని అనుకొంటున్నారేమో. సాచ్యురేషన్ పాయింట్ కు మించి పన్నులు వేసినట్లయితే దానికి ప్రభుత్వం ప్రజలకు జవాబు చెప్పుకోవలసి ఉంటుంది. ఆ బాధ్యత ప్రభుత్వంపైన ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం హెచ్చరికగా వ్యవహరిస్తారా, అని అడుగుతున్నాను. కాబట్టి పన్నులు వేయకుండా మానుకోండి; లేకపోతే రిస్క్ తీసుకోండని చెబుతున్నాను. పన్నులు లేకపోతే మంచిదే. వారు ఎప్పుడు మాట్లాడినా మొట్టమొదట వేస్ అండ్ మీన్స్ అని చూపిస్తారు. మీన్స్ అంటే అప్పులు కావు. అప్పులుచేస్తే వస్తాయోరావో అని వేరే సంగతి. అసలు పన్నులు వేయాలనే ఉద్దేశ్యంతో వారు చెప్పారు. పన్నులు వేయము అంటారా—దానిని గురించి నేను మాట్లాడను,

లేక పన్నులు వేస్తారా—ప్రజలు ఎదురు జవాబు చెబుతారు. అధ్యక్షా, వారి (ప్రభుత్వం) మాటలు ఎప్పుడూ గంభీరంగా ఉండి, చివరకు పన్నులు వేసే తీవ్రతకు వస్తుంది. మీకు గుర్తుఉంది అధ్యక్షా, క్రిందటితడవ ఒకసారి పన్నులు వేస్తామని చెప్పాముగాని, ఫలానా పన్ను అని కాదు అన్నారు. తరువాత పన్నులు వచ్చేటప్పటికి, ఇప్పుడు ఎందుకు రెయిజ్ చేశారని 'మేము హెచ్చరించితే మేము అంతకుముందే చెప్పామని' అన్నారు. కాబట్టి ఇట్లాంటి నర్మగర్భితంగా ఉండే పదాలయొక్క ఫలితం తరువాత ప్రజలు అనుభవించవలసివస్తుంది. కాబట్టి నర్మగర్భితంగా కాకుండా ప్రభుత్వం పన్నులు వేయదలచుకొంటే వేస్తారా, ప్రజలను ఎదుర్కోమని మనవిచేస్తున్నాను. ఉక్కు ఫ్యాక్టరీగురించి వారు చెప్పారు. మనమందరం చాలా సంతోషించాము. మద్రాస్ మెయిల్‌లో సద్ద వార్త చదివితే అది మనకు రాదా అన్న అనుమానం కలుగుతున్నది. మద్రాసు మెయిల్‌లో మళ్లీ మినిస్ట్రీ చర్చిస్తున్నదనీ, వెనుకాముందు ఉన్న పరిస్థితిలో దానిని హాస్పేటకు తీసుకుపోవాలనే ప్రయత్నము జరుగుతున్నదని తెలుస్తున్నది. దీనిబాక్‌గ్రౌండ్ మనకు అనుమానం ఏమి వస్తున్నదంటే — గోవా సమస్యలో మైసూరు ప్రజలు తీసుకొన్న ఆందోళనకు జవాబు చెప్పలేక ఎ. ఐ. సి సి వారిని ముట్టుకోకుండా వెళ్ళిపోయారు. అవతల మహారాష్ట్ర గోవామీద తీవ్రమైన పోరాటం సాగించబోతున్నది. న్యాయంగా గోవా మహారాష్ట్రకు వెడుతుందని అందరికితెలుసు. కనుక గోవా మహారాష్ట్రకు వెడుతుంది గనుక, మైసూరువారిని సంతృప్తిపరచటానికి ప్రభుత్వ లెవెల్‌లో యీ ఉక్కు ఫ్యాక్టరీని వారికి ఇవ్వటానికి ప్రయత్నం జరుగుతున్నట్టు అనుమానం కలుగుతున్నది. అయితే ఒక హామీ వున్నది. సంజీవరెడ్డిగారు ఆంధ్రులుగా అక్కడవుండటంలేదు. ఒకమంత్రిగావున్నారు. వారు మొట్టమొదటనే చెప్పారు. విచారణ దళం వచ్చిన తరవాత వారు ఏమి చెబితే అది మేము అమలు జరుపుతామన్నారు. అది ఇవాళ ఆంధ్రులకు అనుకూలంగా నిర్ణయం ఇచ్చినందువల్ల, సంజీవరెడ్డిగారు ఆంధ్రులుగా దానిని ఇస్తున్నారని ఎవరూ అనుకోటానికి వీలులేదు. అందువల్ల వారు గట్టిగా నిలబడతారని నేను ఆశిస్తున్నాను. అది సాధిస్తారని ఆశిస్తున్నాను. ఇది సాధించటానికి ఆయనకు బలహీనం వచ్చి, చేయలేకపోతే, కేంద్రప్రభుత్వం ఎప్పుడూ ఆంధ్రులను బజారులో పెట్టే పద్ధతి చేస్తుందేమోనని అనుమానం వస్తుంది. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక విధానం సమగ్రంగా సమన్వయపర్చటానికి యీ ఉక్కుఫ్యాక్టరీ కొంత ఆశాజనకంగా వున్నది. వెనక్కుపోతే చాలా ప్రమాదపరిస్థితులు ఎదుర్కోవలసివస్తుంది. ఆంధ్రులు ఏకధాటిగా, ఏక వాక్యంగా ఏక కార్యాచరణగా చేయబోతారు అని మళ్ళీ మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని నేను మనవిచేస్తున్నాను. రైల్వే జోన్ వస్తుందని సంతోషపడుతున్నాము. ఇది ఎట్లా ఉన్నదంటే నాన్నకు పెళ్ళి అవుతుందని సంతోషంగా వుంది, తర్వాత సవతి వస్తుందని భయంగా వున్నదట. అలావుంది ఇది. రైల్వే జోన్ వస్తుందని సంతోషము. కాని కాళ్ళు చేతులు నడుము విరగ్గొట్టి ఇస్తున్నారు. ఇటు రాయలసీమకు మనకు సంబంధంలేదు. అటు విశాఖ శ్రీకాకుళం జిల్లాలకు సంబంధం లేనటువంటిది ఇస్తున్నారు. అయితే జోన్ వద్దంటారా అంటే, వద్దనిఅనముగాని, వాటినికూడా

యీ జోన్‌లో తప్పకుండా చేర్చాలని గట్టిగా కోరుతున్నాము. అసలు అంతా మొత్తం యీ జోన్ క్రిందకు వస్తేగాని మన రాష్ట్ర ఆర్థిక విధానాన్ని సమన్వయపర్చదు. జోన్స్ మేము లింగ్విస్టిక్‌గా చేయటంలేదని చెబుతున్నారు. లింగ్విస్టిక్‌గా చేయటంలేదని చెప్పి, అవకతవకలుగా చేసి, అటు గోదావరకు తీసుకుపోతే, ఇది ఎవరికి వుపయోగించటానికి చేస్తున్నారు? అన్నది తెలియనటువంటి పరిస్థితిలో వున్నది. కాబట్టి యీ విషయంలో మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని మరొకసారి హెచ్చరించవలసివున్నది. మన గవర్నరుగారికి తెలుగుభాష అన్నా, మన ప్రాంతంలో రెండవ ప్రాంతీయ భాషఅయిన ఉర్దూ అన్నా ఎంత గౌరవం వున్నదంటే — రాష్ట్రపతి ఇక్కడకు వచ్చినప్పుడు గవర్నరుగారు విందుకు అందర్నీ పిలుస్తూ, హైదరాబాదులో వున్నటువంటి తెలుగు పత్రికలవారిని, ఉర్దూ పత్రికలవారిని పిలవకుండా, ఇంగ్లీషు పత్రికలవారినిమాత్రమే పిలిచారంటే, ఇది ఆంధ్రభాషను, ఆంధ్ర పత్రికలను అగౌరవపర్చటమేనని గవర్నర్‌గారికి చెప్పవలసిన అవసరంవుంది. ఈ పద్ధతి చేసినట్లయితే ఆంధ్రులకు సరైన జవాబు చెప్పే స్థితివస్తుంది. గవర్నర్‌గారికి యీ విషయం చెప్పి, ఇట్లాంటి పొరపాట్లు ఇకముందు జరగకుండా ఉండేటట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. ఆంధ్ర పత్రికలను గౌరవించకపోతే, పత్రికల మీద గౌరవం అభిమానం ఎక్కడనుండి వస్తుందని అడుగుతున్నాను. ఆహార సమస్య వుంది. 1863 కోట్ల రూపాయలతో ప్రారంభించిన కరెన్సీ 1965 కు 4000 కోట్లకు పెరిగింది. బ్లాక్‌మార్కెట్‌కు పోయింది 5000 కోట్ల రూపాయలు. ఇది ఇన్‌ఫ్లేషన్ కాదా అని అడుగుతున్నాను. వానలు లేక, నాట్లు వేయటం ఆలస్యం అవుతున్నదని చెప్పాము. మన ప్రభుత్వంయొక్క తెలివితక్కువవల్ల, అలసత్వంవల్ల, ఆలోచన లేని పనివల్ల ఎప్పుడైతే నాగార్జునసాగర్ వద్ద నీరు 10 రోజులు ఆపారో దాని ఫలితంగా........

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— అటువంటి భాష వారు ఉపయోగించటం అక్రమం.

మిస్టర్ స్పీకర్:— తెలివి తక్కువ అని అంటున్నారు, దూరదృష్టి లేదు అని అంటే సరిపోతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అసలు వున్నది అర్థంచేసుకోకపోతే ఫలితం ఏమిటి? వారు తెలివి ఉపయోగించనపుడు తెలివితక్కువ అనకుండా దూరదృష్టి లేదు అనమంటే అంటాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— అది వారి మనస్తత్వమునుగూర్చి తెలుపుతుంది.

Mr. Speaker :—That is another counter-allegation.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— వారు అన్నారని మేము భయపడటంలేదు. వారు అన్నారని నేను ఉలికిపడటంలేదు. కృష్ణలో నీరు మనకు తక్కువ వచ్చింది. ఆ నీరు వస్తేగాని వారం పది రోజులు ముందుగా ట్రాన్స్‌ప్లాంటెషన్‌కు కావలసిన నారునుళ్ళు వేయటానికి వీలులేదు. ఆ వారం పది రోజుల క్రిందకు నీరు రాకుండా, సొరంగం లెవెల్‌కు నీరు రావాలనే అభిప్రాయంతో అది ఆపేశారు. ఆ నీరు క్రిందకు వెళ్ళకపోతే పంటలు ఏమవుతా

యన్నది ఆలోచించలేదు. గవర్నర్‌గారు తమ ఉపన్యాసంలో చెప్పారు. చాలా రోజులు డిలే అయినది. అలారమింగ్ స్థితి క్రియేట్ చేయలేదుగాని యాంగ్జైటీ క్రియేట్ చేసింది అన్నారు. అది అలారమింగ్‌గా ఉన్నదని మనవిచేస్తున్నాను. నీరు రావటం నెల రోజులు ఆలస్యం అయితే 8 బస్తాలు పండే పంట 6 బస్తాలే పండుతుంది. 20 బస్తాలు పండే పంట 10 బస్తాలే పండుతుంది. చివరకు పురుగు పడుతుంది. నెల రోజులు దాటేటప్పటికి మొత్తము పురుగు - బాంబూ పురుగు వచ్చి మొత్తం పంట దెబ్బతినే పరిస్థితి ఉంది. నీళ్ళు ఆలస్యంగా యిచ్చి ఆ ప్రమాదాన్ని మనమే తెచ్చుకొంటున్నాము. అసలు ఈ సంవత్సరం వర్షాలు లేవు. రాయలసీమలో కరువు పరిస్థితులు ఏర్పడుతున్నవి. సర్‌ప్లస్ జిల్లాలలో కూడా మెట్ట తాలూకాలలో వర్షాలు లేక వేసిన పంటలు ఎండిపోతున్నవి. పంటలు లేకుండా వున్నవి. ప్రభుత్వమే ఆహారం పంచటం ఆరంభిస్తున్నారు. ఫుడ్ కార్పొరేషన్ వచ్చింది. ఫుడ్ కార్పొరేషన్ మన సివిల్ సప్లయీస్‌మీద ఆధారపడి మీరు మాకు ధాన్యం ఇవ్వలేదు అంటారు. వారు ఫుడ్ కార్పొరేషన్‌కొరకు బియ్యం కొనుక్కువచ్చి పెడతారా? వారు నిర్ణయించింది వీరు ఒప్పుకోరు. వీరు నిర్ణయించింది వారు ఒప్పుకోరు. ఈ క్రెయిసెస్‌లో ఫుడ్ ఎక్కడ వుంటున్నదో తెలియనటువంటి పరిస్థితి వున్నది. ఫుడ్ కార్పొరేషన్ యీ రాష్ట్రంనుండి బియ్యం ఎత్తుకుపోవటానికే బాధ్యత తీసుకొంటున్నదేగాని, యీ రాష్ట్రంలో ఫుడ్ పంచటానికి బాధ్యత తీసుకోకపోవటంవల్ల పెద్ద తగాదా వస్తున్నది. దానివల్ల ప్రభుత్వ అధికారులు ఇబ్బంది పడుతున్నారు. దానిని మనం సమన్వయంచేసి చూసుకోకపోతే ఇక్కడ పరిస్థితి తలక్రిందులు అవుతుంది. గోదావరిబారేజి నీరు ఏమి అవుతుందో తెలియనటువంటి స్థితి ఉన్నది. కృష్ణకు యిప్పుడు నీరు వచ్చినది. ముందు సంవత్సరానికి మేము యిస్తాము అంటున్నారు. అది ఎంతవరకు తయారు చేస్తున్నారు? ఎరువుల సంగతి ఉన్నది. గుంటూరుజిల్లా సంగతి చెపుతాను గుంటూరు జిల్లాలో ప్రతి సంవత్సరం ఎరువులు 1,20,000 టన్నులు వాడతారు. ఇది గవర్నమెంటు లెక్క. దానికిగాను గవర్నమెంటు supply చేసినది. 50 వేల టన్నులు. 50 వేల టన్నులకు యివ్వాళ 19 వేలు మాత్రమే supply చేశారు. ఇవి నేను చెప్పే లెక్కలు కావు జిల్లా నుంచి తీసుకువచ్చాను. ఇంక పంట ఏమి పండుతుంది? Later transplantation చేసినా ఎరువులు లేవు. ఈ పరిస్థితులలో దానికి తగ్గటువంటిది చేయకపోయినట్లయితే ఏమి అవుతుందో ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. విద్యాశాఖ గురించి చెప్పారు. ఏవో reforms తీసుకువస్తాము అంటున్నారు. విశ్వవిద్యాలయాలలో కొన్ని పొరపాట్లు జరిగినాయి అనే అభిప్రాయంతో మొత్తం ఏకచ్ఛత్రాధిపత్యం తీసుకువచ్చే పద్ధతి మాత్రం సహించడానికి వీలులేదు. విద్యావిధానంలో మూడు sections గా ఉండేదానిని ఒకటిగా చేయబోతున్నారు. ఇది ప్రమాదం తెస్తుందని చెపుతున్నాను. తరువాత, ఉద్యోగుల గురించి జనవరి 5వ తారీఖున ఒక G.O. యిచ్చారు. S.S.L.C. చదువుకొన్న వాళ్ళు 21 సంవత్సరములు వాళ్ళు ఎవరైతే రెండు సంవత్సరాల క్రిందట appoint అయినారో వాళ్ళ ఉద్యోగాలన్నీ తీసివేస్తాము అని. అందరి ఉద్యోగాలు తీసివేశారు. దానిమీద మేము representation యిచ్చాము, దయ తలిచారు.

మార్చారు. G.O. ను restore చేశారు. 22-6-65 చేశారు. చాల సంతోషం. ఇది Secretariat లో జరిగింది. ప్రాజెక్టులలో జరిగింది. Mufissil లో జరిగింది. అన్ని చోట్ల ఉద్యోగాలలో తీసివేశారు. ముఖ్యమంత్రి గారికికూడ తెలుసు. ఎప్పుడైతే పాత G.O. రద్దుచేశారో అప్పుడు వాళ్ళందరు తిరిగి ఉద్యోగాలలోకిరావాలి. S.S.L.C. చదువుకొన్నవాళ్ళ fourth grade లో ఉన్న వాళ్ళందరు పోయారు. ఈ అన్యాయం జరుగుతున్నది. ప్రభుత్వం ఒప్పుకున్నదేగాని అది అమలు జరపడంలేదు. ఉద్యోగాలు పోయిన వారికంతా ఉద్యోగాలు యిప్పించాలని కోరుతున్నాను. వరదలనివారణ కోసం మిత్రా కమిటివేసినది, మిత్రాకమిటి సూచనలు మంత్రిగారు ప్రకటనచేశారు. కాని శాసనసభకు వచ్చిన తరువాత యింతవరకు ఆ రిపోర్టు మాకు అందించలేదు, దానిలో ఏమి ఉన్నదో తెలియనటువంటి పరిస్థితి ఉన్నది. గోదావరి బారేజి మీద వేసినది ఆ మిత్రాకమిటీనే, Members వేరు అనుకోండి. ఆయనే President. ఆ కమిటి report వచ్చినదని చెప్పారు. శాసనసభకు వచ్చిన తరువాత దానిలో contents ఏమైన చెపుతారా అంటే చెప్పలేదు. ఆహార పరిస్థితి అట్లా ఉన్నది. నిరుద్యోగ సమస్య చూద్దామా తీవ్రమైన పరిస్థితులు ఉన్నాయి. వాళ్ళేమో all is well అని చెపుతున్నారు. నేను ఒక్కమాట చెప్పి ముగిస్తాను.

All is hell గా lead చేస్తున్నది. అందువల్ల హెచ్చరికగా ఉండమని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం విషయంలో ప్రతిపాదిస్తూ చేసినటువంటి తీర్మానంపైన చర్చలు రెండు వైపులనుండి వింటూ ఉంటే రెండు మాత్రం రెండు వైపుల ఒకటిగానే కనబడుతున్నది. ఈ నాడు ఉండేటటువంటి విషమ సమస్యలను, విపత్కర పరిస్థితులను వ్యక్తపరచేటువంటి ధోరణిలో గవర్నరు ప్రసంగం లేకపోవడం విచారకరం అని అన్ని వర్గాలవారు భావిస్తూ ఉండేటటువంటిది. ఆహార సమస్య గురించి, మొన్ననే అనధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు కొంతవరకు చర్చసాగినది. ఆ విషయంలో ఒక మాట నేను ప్రభుత్వానికి విన్నవించుకోవాలి.ఇవాళ పత్రికలో ఉన్నతాధికారంగల కమిటి కేంద్రంలో ఒక నిర్ణయం చేసినట్లు మనం చూస్తూన్నాం. నిర్ణయం కేంద్రంలో ముఖ్యమంత్రులందరు కూర్చున్న తరువాత దానికి ఒకస్వరూపం యిస్తారని తెలుస్తున్నది.దాని ముఖ్య అంశాలు ఏమిటంటే —5 వేల జనాభాకు మించిన పట్టణాలలో అంతా అనధికార రేషనింగ్ పెట్టటము, లక్ష జనాభా ఉండే పట్టణానికి అంతకుమించి జనాభా ఉండే నగరాలలో అంతా statutory rationing పెట్టడము ఈ విధంగా సక్రమంగా బాధ్యత ప్రభుత్వం వహించగలిగేటటువంటి పరిస్థితి ఉన్నట్లయితే కొంతవరకు దేశవ్యాపితంగా ఈ నాడు ఉండే ఆహారసమస్యను పరిష్కరించడానికి వీలు అవుతుందనే సూచన ఏదైతే ఉన్నదో దానిని గురించి ఆంధ్ర ప్రభుత్వం త్వరలో చర్య తీసుకోగలిగితే సంతోషించగలుగుతాము అని మనవిచేస్తున్నాను. ఎప్పుడు ఆహారసమస్య గురించి మాట్లాడినా బియ్యాన్ని గురించి మాట్లాడడం తప్ప మెట్టధాన్యాలను గురించి మాట్లాడడం చాల అరుదుగా కనబడుతూ ఉంటుంది. తమకు తెలియనిది కాదు. రాయలసీమ

జిల్లాలలో, తెలంగాణాలో ఉండేటటువంటి మెట్ట ప్రాంతాలలో అంతా staple food crop గా ఉండేటటువంటి మెట్టధాన్యాలు ఏవైతే ఉన్నాయో అవి ఈ నాడు బజారులో లేకుండా పోతున్నవి. వీటికి ఒక ధర అంటూ నిర్ణయంలేకుండా పోతున్నది. వీటియొక్క రవాణాలపైన ఎలాంటి నిషేధము లేకుండా పోతున్నది. వీటి పర్యవసానంగా ఈనాడు సర్వసాధారణంగా శ్రమించే పేదవర్గం వారికి, వారి ఆహారానికై మెట్టధాన్యాలపై ఆధారపడి ఉండేవాళ్లకు అందుబాటులో లేని పరిస్థితులు, తిండిలేక మలమలమాడిపోయే పరిస్థితులు ఈ రాష్ట్రంలో ఏర్పడుతూ ఉండేటటువంటిది మనం చూస్తున్నాము. ఈ సందర్భంలో నాకు శ్రీరంగం శ్రీనివాసరావుగారు 1943-44 సంవత్సరంలో వ్రాసిన ఒక చిన్న పద్యం జ్ఞాపకం వస్తున్నది.

తెలుగురాజ్యం ఏర్పడితే తొలి వజీరు రెడ్డి
త్రాగేందుకు కుళ్ళునీళ్లు, తినడానికి గడ్డి.

ఇది ఎంత prophetic గా వ్రాశారో దానిని గురించి నేను హెచ్చుగా చెప్ప వలసిన అవసరంలేదు. ఈనాడు అనంతపురం జిల్లానుండి వస్తూ ఉండే వార్తలు చూసినట్లయితే ఆకులు, అలములు తిని బ్రతుకుతూ ఉండే పరిస్థితులు ఈ నాడు రాష్ట్రంలో ఉన్నాయని మనకు తెలుస్తున్నది. Monsoon rains చాల వెనక బడడంతో విత్తనాలు వేసుకోడానికికూడ వీలులేనటువంటి పరిస్థితులు కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలలో ఉండే విషయం దీనిలో ప్రస్తావించకపోవడం ప్రభుత్వంయొక్క నిర్లక్ష్యాన్ని చాటుతుందని తమకు మనవి చేస్తున్నాను. ఇదిగాక ఆహార ఉత్పత్తి గురించి మాట్లాడినా ఎరువులు ఉండడం, ఎరువులు లేక పోవడంగురించి, బయటకు దేశంనుంచి, కేంద్రంనుంచి వచ్చే allotment లేదనే ధోరణి, ప్రభుత్వం తన నిస్సహాయతను వ్యక్తపరచే దుఃస్థితి మనకు ఈ రాష్ట్రంలో ఏర్పడుతున్నది. అన్నిటికంటె ముఖ్యంగా దృష్టిలో ఉంచుకోవలసింది బంజరు భూముల విషయం. ప్రతిసారి ఈ వైపునుంచి మేము చెపుతూ ఉంటాము. బంజరు పొలాలు సాగుకుల్లాయకీగా ఉండే వాటిని, నిరుద్యోగులుగా ఉన్న వ్యవసాయ కూలీలకు. కోఆపరేటివ్ సొసైటీలు పెట్టించి వారందరికి ఉద్యోగాలు కల్పించడమేగాక, అధికంగా ఉత్పత్తి చేయడానికి అవకాశం కల్పించే పద్ధతిన ఒక పథకంగాని ఒక ఆలోచనగాని చేసేటందుకు, ఆ వైపుకు మన దృష్టిని ఎందుకు మరల్చలేకుండా పోతున్నామో ఊహించ రానటువంటి విషయం. జీతభత్యాల విషయంలో మొన్ననే చూశాము. Non-gazetted officers కొన్ని వేలమంది నగరంలో ఏ విధంగా వారి అవసరాలను, కోరికలను వ్యక్తపరుస్తూ ఉండేది చూశాము. కాంగ్రెసు వైపునుంచి మాట్లాడిన మిత్రులుకూడ చాలమంది ఈ తారతమ్యాలను తొలగించాలని చెప్పడంతో దీని పైన ప్రభుత్వం ఒక నిశ్చితమైన నికరమైన అభిప్రాయానికి రాగలిగి తప్పకుండా వారి విషయాన్ని ఆలోచిస్తారనే విశ్వాసం నాకు కూడ ఉన్నది. రాయలసీమలో village officers అందరు రాజీనామాలు పెట్టే పరిస్థితి ఏర్పడడం, గౌరవ అధ్యక్షులైన తమకు, ఇక్కడ ఉండే మిత్రులు ప్రభుత్వ దృష్టికి ఈ విషయాలన్నీ తీసుకుపోయి ఒక విధంగా వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సహృదయతను చూపడం జరిగింది. దానికి నేను వారందరి తరఫున కృతజ్ఞత తెలియ

పరుస్తున్నాను. దానిలో ముఖ్యంగా ఆలోచించవలసిన విషయం ఒకటి ఉన్నది. 1951 వ సంవత్సరంలో రాజ్యాంగ చట్టం అమలులోకి వచ్చిన తరువాత మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు గ్రామాధికారులంతా మద్రాసు ప్రభుత్వాన్ని అడిగారు. మాది ఏమైపోతుంది, చట్టరీతిగా మా hereditory principle కొట్టివేయబడుతుందా అని అడిగితే—అదేమి పోవడం లేదు. మీకు యిప్పుడు ఉండే వ్యవస్థ ఆ విధంగానే ఖాయంగా ఉంచుతాము అని ఆనాడు మద్రాసు ప్రభుత్వము హామీ యిచ్చినది. అది అట్లాగే జరిగిపోతూ వుండేదినాలలో 60 వ సంవత్సరంలో వచ్చిన సుప్రీంకోర్టు తీర్పుఫలితం వారి ఉనికికే గొడ్డలిపెట్టు పెట్టినట్లుగా తయారయినది. దానికి ప్రత్యామ్నాయ పరిస్థితులను ఏర్పాటు చేస్తామన్నారు. ఉన్నితన్ కమిటీ రిపోర్టువచ్చింది. 62 లో ఉన్నితన్ కమిటీ రిపోర్టు వచ్చినప్పటికి, 64 లో గాని దానిపై ప్రభుత్వము ఏమీ ప్రకటించడానికి సాహసించలేదు. అప్పటికికూడా ప్రభుత్వం ఏవిధమైన నిర్ణయం తీసుకోకపోవడంవలన ఒక అనిశ్చితమైన వాతావరణం ఏర్పడినది. ఈ గ్రామోద్యోగులు పూర్తి కాలం పనిచేసే ఉద్యోగులా; కొంతసమయం మాత్రమే పని చేసే ఉద్యోగులా? వారిని ఏవిధంగా ట్రీట్ చేయాలి? వారికి సెక్యూరిటీ అఫ్ సర్వీస్ లేక, కండిషన్ అఫ్ ది సర్వీసెస్ డిఫైన్ చేయకపోవడంవలన యీ రకమైన ఆందోళన రావడం జరిగింది. వీరి సర్వీస్ కండిషన్‌ను ఏ రకంగా ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నది? గ్రామంలోని పరిపాలన వ్యవస్థను సుస్థిరంచేయాలి, ఏరకమైన డిస్టర్‌బెన్స్ లేకుండా చేయాలి, స్టాట్యుటరీగా చట్టంద్వారా రూపొందించాలనే దానిలో ఎవరికీ అభిప్రాయ భేదం వుండవలసిన అవసరంలేదు. ఎందుకంటే, ఉన్నితన్ కమిటీ రిపోర్టులోనేగాక, యితరత్రాకూడా ప్రభుత్వానికి ఆ విషయంలో అనేక సూచనలు వున్నవి. హెరిడిటరీ విలేజ్ ఆఫ్‌సర్స్ ఆక్టును సవరించ వలసిన అవసరం ఏర్పడినది. ఇంతకాలం అయినప్పటికి ఆ విధంగా సవరించడానికి ప్రభుత్వం ఎందుకు పూనుకోవడంలేదో తెలియడం లేదు. ఇంకొక విషయం. మన మీనాడు ఒక ప్రమాదకరమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నాం. అది ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టుగా తయారవుతున్నది. అధికారంలో వుండే పక్షం యీనాడు మెల్లమెల్లగా దేశంలోవున్న పరిపాలనా యంత్రాంగాన్ని స్వాధీన పరచుకొని వారి పాక్షికమైన పరిపాలనను సాగించడానికి ప్రయత్నించడం గమనిస్తున్నాం. అధికార వికేంద్రీకరణం అని ఒకవైపున చెబుతున్నప్పటికి, ఏకపక్షం పరిపాలనను సాగించడానికి దారితీసే పద్ధతులను అవలంబించడం జరుగుతున్నది. ఈనాడు జిల్లాలలో రాజకీయ మహాసభలు జరుగుతున్నవి. రాజకీయ మహాసభలను తప్పకుండా కాంగ్రెసు పార్టీ జరుపుకోవచ్చు, కమ్యూనిస్టుపార్టీ జరుపుకోవచ్చు, ఏ పార్టీ అయినా జరుపుకోవచ్చు, అయితే యీనాడు పరిపాలన జరుపుతున్న అధికార పక్షంవారు అవలంబిస్తున్న పద్ధతులేమిటి? 7 వ తేదీన పంచాయతీరాజ్ సమ్మేళనం అంటారు. 8 వ తేదీన కాంగ్రెస్ రాజకీయమహాసభలు అంటారు. 9వ తేదీన పంచాయతీరాజ్ సమ్మేళనం అంటారు, 10 వ తేదీన కాంగ్రెస్ రాజకీయ మహాసభలు జరుపుతున్నారు. ఈ రకంగా ఒకదినం పంచాయతీరాజ్ సమ్మేళనం, దాని తరువాత దినమే రాజకీయ మహాసభలు జరుపుతున్నారు. దానికి డెలిగేట్

ఫీజ్ వసూలు చేస్తారు బయట యింకా దీనికోసం ఏమేమీ వసూలు చేస్తారో తెలియదు. కాని, సమ్మేళనం ఏర్పాటుచేసిన పెండాల్‌లోని ఆ ఏర్పాట్లను అన్నింటిని వుపయోగించుకుని వెనువెంటనే రాజకీయ మహాసభలు జరుపుతూ వుంటే అది ప్రజలలో ఏ విధమైన అభిప్రాయాన్ని కలుగజేస్తుంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని కాంగ్రెసు పక్షం వారియొక్క స్వార్థానికి, వారి పాక్షిక రాజకీయ పాలనకు వినియోగించుకొనడం అవుతుందా, కాదా ? ఆలోచించవలసినదిగా కోరుతున్నాను.

ఇంకొక్క రెండు విషయాలు చెప్పి ముగిస్తాను. శ్రీశైలం ప్రాజెక్టు గూర్చి గవర్నరుగారి అడ్రసులో ఎక్కడో ఒకచోట ఒక లైనులో మాత్రం వినబడింది. దీనిగూర్చి ఏ విధంగా ప్రభుత్వం యోచిస్తున్నదో ఏమీ తెలియదు. శ్రీశైలంప్రాజెక్టు అసలు కడతారా? కట్టరా! కడితే; ఏవిధంగా కడతారు? ఎప్పుడు పూర్తి చేస్తారు? దానిస్వరూపం ఏమిటి? అనేది యీనాడు ఒక డోలాయమానమైన పరిస్థితిలో వున్నది. గత సమావేశానంతరం మన పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రిగారు ఢిల్లీకి వెళ్లి ఒక సమావేశంలో పాల్గొని వచ్చి ఇక్కడ ఒక ప్రకటన చేశారు. మనకు సిమెంటు దొరకడంలేదు కాబట్టి సున్నంతో కడతాం అన్నారు అందులో. అందుకుగాను కావలసిన యంత్రసామగ్రికి విదేశీ మారకంలేదు అంటూవచ్చారు. ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమిటి? సున్నంతో కడుతున్నారా? లేక సిమెంటుతో కడుతున్నారా? మెషినరీ తెప్పించడానికి విదేశీ మారకంకోసం ఎటువంటి ప్రయత్నాలు జరిగాయి ? కేంద్ర ప్రభుత్వంనుంచి వినబడుతున్న మరొక ధోరణి ఏమిటంటే—"మీరు హైడ్రో ఎలక్ట్రికల్ స్కీమ్సుకు బదులు, థర్మల్ స్కీమ్సు పెట్టుకోండి, దానికి కావలసిన విదేశీ మారకం మేము ఏర్పాటుచేస్తాము'' అని పత్రికలలో చూశాము. ఫ్రెంచి ఎక్స్‌పర్ట్సువచ్చి చూసి వెళ్లారు. రష్యానుంచికూడా వస్తున్నారనుకుంటాను. విదేశీమారకం సంపాదించడానికిగాను చేస్తున్న ప్రయత్నాలు ఏ దశలోవున్నాయి? ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుంది? అనే ముఖ్యమైన విషయాలగూర్చి యీ ఉపన్యాసంలో బొత్తిగా ఏమీలేకపోవడం చాలా విచారకరమైన విషయంఅని మనవిచేస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలియజేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

*Dr. B. V. L. Narayana* (*Ongole*) :–Mr. Speaker, Sir, in this debate of thanks-giving motion to the Governor's speech, I would like to speak on a few points raised by the hon. Members.

The first and foremost, Sir, is the point raised by Sri Vavilala Gopalakrishnayya on the treatment metted out to the political prisoners now in jail. I just want to stress one point, namely, that the medical treatment given to the political prisoners is very very vague—not only vague but not very definite either. In this respect, I must say that the present treatment that the Government is giving to Mr. Sundarayya is going to land them into lot of troubles. The Government will get into troubles if they still keep him in jail. Why I am saying this is this ; he has already had two operations. While in jail, he was vomitting blood and if you continue to keep him in jail and if he vomits blood you will be killing him in the jail. If not, you

keep him in parole and treat him in the hospital for his condition. Then the only thing is you will have to operate him. But the operation which you want to give you will have to give at your choice only. That is, you are asking him to be in jail and asking him to take the operation. If he takes the operation, certainly you are risking his life because this is going to be the third major operation. So, under these circumstances, there is no other go for the Government except to release him. Why I say is this : he is a single person ; he is very unhealthy. I don't think a watch cannot be kept on him. There is so much police force available with the Government. This is the thing which I want to bring to the notice of the Government at this moment.

On the Governor's speech many members have raised many points and every one including the ruling party members accepted the defects referred to by the Opposition members. The only thing is, every individual member of the Congress Party raised one point while the Opposition being very small every individual began to speak on all the points. The only difference is that. As such I hope the ruling party will agree with the points which the Opposition is raising.

Regarding food shortage, everybody knows there is food shortage and it is time for us to think of ways and means of getting over it. As the hon. member, Mr. Sharma, said just now, we are talking of rice only. That is the greatest mistake we are committing. We are not thinking of other cereals. We are only concentrating on rice, rice movement, rice production and all that. What is happening now in the villages and the moffusil is that the prices of cereals are also going up with the rice, so much so most of the workers are taking to rice. It is very easy for them to cook rice than to prepare cereals so much so they are taking to rice and therefore the shortage of rice is becoming more and more evident. In addition to that, we are not having any control over cereals. Our cereals are going away. The result is the prices are going up. It is our duty to restrict the movement of the cereals and at the same time to see that every individual takes both rice as well as cereals. This way at least we can for the present solve the shortage of food.

The second thing is, there is acute shortage of oil and other things. Unless we use sufficient manures or oils in time, we cannot expect the same production as usual. In my own taluk which is a dry area where there are so many wells people are using not even current but pump sets and they are finding it difficult to get oil. If the Government is not able to supply oil, certainly the production will go down. This diesel oil is becoming a scarce commodity now. So, I would request the Government to immediately issue orders to the concerned authorities and to see that the local R.D.Os. or somebody else to take charge of the distribution of this oil. At least this should be supplied on priority basis to people having pump sets or tractors so that they may not be affected by the shortage of this oil. Unless that is done immediately, they are going to have lot of trouble.

I am only sorry the Governor in his speech has not raised a very important point over which the whole country is now bothered. Some people are talking of bombs and other things but there has been talk

that there is going to be population explosion. In that respect, the Government is spending crores of rupees. But on that point the Governor has not raised even a single point as to what the methods the Government are going to take. We know that in another 27 years we are going to have double the population but we are sure whether in another 27 years our production will be double. It is important to see that family planning methods are adopted by the us the implementation of the plan is not correct. Whenever you want loans, you ask the Revenue Department or the Police Department or other departments to float loans but when you want this you ask only the Health Department to conduct it. It is very difficult. As it is, the medical people are heavily burdened with treating the patients. So, what I would like to suggest is that this family planning must be given to the Revenue Department or Police Department or Panchayat Raj Department. The duty of the medical personnel is only to conduct the opratcions and finish it off. Then, propaganda work, bringing the patients, going about and other work must be entrusted to either of these departments.

*Mr. Speaker :—* Particularly the police for family planning. (Laughter).

*Dr. B. V. L. Narayana:—*Unless we do these things and make it a combined effort, I don't think we will be able to succeed in this line. So, I just wanted to make that suggestion.

Another thing which I want to refer to is about the Nagarjunasagar Project. Everybody feels that it is a burden. It is a mistake that we have taken it as a State project. The only thing is we have got everything but we are not having the courage to face it. That is what I feel. When the Mysore Government came to know about the Centre's decision on Goa, they all unanimously said they are going to resign. Why don't you say that when you are not going to get Nagarjunasagar project being taken over by Centre? I am sure that even the Opposition will join you on this issue. You may resign and tell them as such. We are all here. You tell the Centre that they should take it, it has become a burden for the State and because of that we are not able to proceed further in our matters.

Another thing I would like to request at this time is this. It has been decided long ago that Ongole should be the headquarters of the new district but now of course there are people, who are in power, slowly trying to defeat it and trying to take it to Narasaraopet. Iam giving facts and figures. You have divided the Veterinary Department and taken the headquarters to Narasaraopet. Similarly, you have divided the Ecucation Department and shifted the headquarters to Narasaraopet. Similarly, you have divided the Registration Department and taken the headquarters to Narasaraopet. I understand that you are going to do likewise in the case of the Semen bank also. So, you are just preparing the ground to have Narasaraopet as the headquarters. What I would like to say is now Ongole is going to be a division and it has got in all respects a coast, a trunk road and other things. Narasaraopet is only 20 miles away from Guntur and Ongole is justified in claiming the headquarters. Before it is

decided to have the headquarters at Narasaraopet, I hope the concerned Ministers will take interest in this matter and see that justice is done to Ongole.

Yesterday only, some of the hon. members were referring to the water supply schemes. Now, we are going to waste money for side by side villages if you have to get water source from separate places. Now, when a big town like municipality is being supplied with big pipes for about 10 miles along the road side, why should villages have a separate water supply system. If they want a water source, they don't have any other system except to go in for the same mullakamariva. So, I request the Government to consider this aspect and to give to the villages water supply from the same source and charge them. Now, they are saying that this system the municipality is running and so we can't take it. I discussed this matter also. If they can't take it from the municipality at least the Government must take permission from the municipality and distribute water. That will economize the whole matter.

Thank you.

శ్రీ ఎస్. సుబ్బారెడ్డి (బద్వేల్) :—అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసముపై చలపతిరావుగారు ప్రవేశపెట్టిన అభినందన తీర్మానమును హృదయపూర్వకముగా బలపరుస్తూ కొన్ని విషయాలు మీద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. మహాశయా, ప్రస్తుతం బద్వేలు, సిద్ధవటం తాలూకాలలో క్షామపరిస్థితులు వున్నవి. కడప జిల్లాలో కొద్ది భాగం తప్ప అంతా మెట్ట ప్రాంతముగానే వుంటున్నది. ఆ నాలుగు జిల్లాలుకూడ అట్లాగే వుంటున్నవి. లక్ష్మణదాసుగారు ఇటీవల రాయలసీమ అభివృద్ధి కమిటీ ఒకటి వున్నది. దానివలన బాగుపడగలదని, తమకుకూడ ఒక కమిటీ కావాలని కోరినారు. వారికి అటువంటి కమిటీ కావలసినదే కాని మాకు యింకా అభివృద్ధి కాలేదు, ఇకముందు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని నేను ఆశిస్తున్నాను. జలాధారాలు, విద్యుచ్ఛక్తి చాలముఖ్యావసరములు. చిన్న చిన్న కుంటలు, వంకలు, సగిలేరు వంటి నదులు, పెన్నానది ఇటువంటివి వున్నాయి. చాలకాలంనుంచి ఇన్వెస్టిగేషన్సు చేయడం, ఎస్టిమేట్సు వేయడం—చీఫ్ ఇంజనీర్సు నుంచి క్రిందకు పైకి తిరుగుతూ విలంబన అవుతోంది. కొంత పర్సెంటు రిటరన్ కావాలని, అంతకంటె కొద్దిగా తక్కువ వచ్చినా తీసుకోకపోవడం జరుగుతోంది. దేశానికి ముఖ్యావసరం కానటువంటివాటికి ఎంతో డబ్బు ఖర్చు అవుతుంటే ఆహారోత్పత్తి చేయడానికి అవసరమైన చిన్న చిన్న ప్రాజెక్టులకు పర్సంటేజ్ తక్కువ అయిందని ఖర్చు పెట్టకపోవడం బాగాలేదు. దానిని కొంచెం సడలించడం చాలా మంచిదని నా అభిప్రాయం. బద్వేలు తాలూకాలో సగిలేరు ప్రాజెక్టు వుంది. దానివల్ల కొంత మేలు అవుతోంది, అది జీవనది కాకపోయినా. తక్కిన ప్రాంతమంతా మెట్ట చెరువులు వున్నాయి. సగిలేరు పడమట ఒక కాలవ తీయడం, కె. సి. కెనాల్ నీటిని ఒక్క 20 రోజులు వదిలితే చెరువులన్నీ పుష్కలంగా నిండుతాయి. ముఖ్యమంత్రిగారు అక్కడ రైతుల సమావేశంలో పరిశీలిస్తామని చెప్పారు, ప్రభుత్వం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఇటీవల మా తాలూకాలో

జమాబంది సమయంలో రెడ్లు కరణాలు కొంతమంది రాజీనామా ఇవ్వడం మొదలైనవి జరిగాయి. కలెక్టరు సావధానంగానే ఉన్నారు. ప్రభుత్వ దృష్టికి తెచ్చారు, దయతో వారికి సదవకాశం ఇచ్చారు. మహాశయులారా, అందుకు సంతోషం; అభినందనలు గ్రామాధికారుల విషయంలో అందరి ఎన్. జి. వోల మాదిరి కాకుండా ప్రత్యేకమైన దృష్టితో చూసుకోవాలని నామనవి. వారు స్వరాజ్య పోరాటంలో మనకు సహాయకారిగా ఉన్నారు, నాటికి నేటికి కూడా గౌరవాధికారులని పదే పదే తెలియ జేస్తూ వచ్చాము, ఒక శాసనం అమలు లోనికి రావాలంటే వారికి ఉండే గౌరవం, శక్తి బట్టి మొదటి ప్రాధాన్యం వారికి ఉంటూ వచ్చింది, వారిని అందరి ఎన్. జి. వోల మాదిరి కాకుండా ప్రత్యేక దృష్టితో చూడవలసి ఉంటుంది. వీలయితే వారి వంశ పారంపర్యా హక్కులు కూడా నిలబెడితే చాలా మంచిదని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. చట్టబద్ధం అవుతుందో, లేదో! చట్టం కూడా మనుష్యులు చేసే పనే, మనమే సర్దుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం, వారి బదులు క్రొత్తవారిని తెచ్చి పెడితే వారికంటే ఎక్కువ జీతం ఇవ్వవలసి వస్తుంది. పని సాగేది కూడా కష్టం, రైతులనే వారికి చదువులేదు; ఒక సంఘం లేదు, సమైక్యంగా ఉండి ప్రభుత్వానికి తెలియచేయడానికి వీలులేదు. రైతు ఎంతో కష్టపడి ఉత్పత్తి చేస్తాడు, నన్నే ఎత్తుకుంటే, స్వంతంగా భూమి ఉండి, కష్టము చేసి పండించే రైతుకు నెలకు రు 30 లు కూలి గిట్టింపు కాలేదు. రైతులకు గిట్టింపు అయ్యే ధరలు కావాలి. విద్యావంతులైన అధికారులు ఒక కమిటీగా ఏర్పడి రైతులకు ఎంత కూలి ఇవ్వాలనే విషయం వారు యోచిస్తే బాగుంటుంది. వారికి వచ్చేది ప్రపంచంలో జీవించడానికి వాస్తవంగా చాలదు. దానిని ఇంకా ఇప్పించడానికి ప్రభుత్వం ఆలోచిస్తే బాగుంటుందని నామనవి. హరిజనుల ఇండ్ల స్థలాల విషయంలో 10, 15 సంవత్సరాలుగా విలంబన జరుగుతోంది. హరిజన వాడకు ఎంత స్థలం కావాలనేది ముందుగా ప్రభుత్వమే నిర్ణయించి ఏర్పాటు చేసి ఒక లిస్టు తయారు చేసి పెడితే అవకాశాన్ని బట్టి ఎప్పటి కపుడు చేస్తే బాగుంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. వి. రమణ (కొండకర్ల) :—అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసము విన్నాము, చదివి చూసాము. మన ప్రభుత్వం సాధించినదానికంటె చెప్పుకున్నది ఎక్కువగా ఉన్నదేమో అనిపిస్తున్నది. గవర్నరుగారి ఉపన్యాసములో law and order గురించి ఎక్కడా ఒక్కమాట కనిపించడం లేదు. రాష్ట్రంలో law and order విషయంలో అరాజకం పెరుగుతున్నదేమో అనిపిస్తున్నది. మనకు 1961—62 రిపోర్టులు మాత్రమే available గా ఉన్నాయనుకోండి. దానిని బట్టి చూచినా మన రాష్ట్రంలో మర్డరు కేసులు 2.6 % పెరిగినాయని dacoits 20.93 % పెరిగిందని లెక్కలు చెబుతున్నాయి. మర్డరు కేసులకు సంబంధించి మన ప్రభుత్వం land ceiling సక్రమంగా అమలుచేయక పోవడంవల్ల సర్వే సెటిల్మెంటు తప్పులు వల్ల పేపర్లలో అనేక విషయాలు చూస్తునే ఉన్నాము. Land disputes కారణంగా firings, murders జరుగుతున్నాయి.

ఇది శ్రీకాకుళం D.S.O. గారు స్పష్టంగా చెప్పడం జరిగింది. 13 వ తారీఖున విశాఖపట్నం Food Committee లో Revenue Divisional Officer, D.S.O కూడా చెప్పారు. గత్యంతరం లేక కోఆపరేటివ్ బియ్యం యివ్వను అని చెప్పిన వారి మీద ఏ చర్య కూడా తీసుకోనేస్థితిలో మన గవర్నమెంటు లేదు కాబట్టి డెప్యూటేషన్ పోయి మరి కొంత మందికి లైసెన్సు యిప్పించుకోవలసి వచ్చింది దీనికి కారణం ఏమిటి ? ఏ price ను ప్రభుత్వం fix చేసినారో ఆ price కి యివ్వడం లేదు. అదనపురేటు సాహుకార్లు యిస్తారు కోఆపరేటివు సొసైటీవారు యివ్వరు అందుచేత refuse చేయడం జరిగింది. ఈproblem solve కావాలంటే నాకు ఒకటి జ్ఞాపకం వస్తున్నది. Purchasers-cum-producers co-operative societies ను start చేశారు. Function కాకుండా abolish చేయడం జరిగింది. ఆ రకమైనవి ఏర్పాటు చేసి ఆహార ధాన్యాల monopoly తీసుకుంటే తప్ప ఏ విధముగాను కంట్రోలు చేయలేరు. విశాఖపట్నం జిల్లాలో ఉన్నటువంటి నీటి వనరుల గురించి వివరాలలోకి పోవడంలేదు. అక్కడ ప్రతి సంవత్సరం కూడా ఇంచుమించు రెండు సంవత్సరాలకొకసారి వరదలువచ్చి సుమారు పదిహేనువేల ఎకరాలు ముంపు అయి ఆహారం పండించేవి నష్టపోతున్నాయి. సానికాలువ డ్రెయినేజి స్కీము గురించి మంత్రిగారువచ్చి సభ చేశారు. ఆ ప్రదేశం అంతా పరిశీలన చేసి శాంక్షను చేస్తాం అన్నారు. ఈ నాటికి కూడా టెక్నికల్ శాంక్షన్ కాలేదు. కాబట్టి సానికాలువను అధమపక్షం యిప్పుడైనా take up చేయాలని కోరుతున్నాను. సర్వేసెటిల్మెంటుచేసి splitting of pattas కాలేదు. staff నియమించలేదు. శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లాలలో సుమారు 11 లక్షల జాయింటు పట్టాలున్నాయి. వాటిని sub-division చేయడానికి కావలసిన staff ను ప్రభుత్వం శాంక్షను చేయాలి. విజయనగరం కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకులో శ్రీకాకుళం జిల్లాకు చెందిన కొన్ని గ్రామాలున్నాయి. ఈనాడు విజయనగరం కోఆపరేటివ్ బ్యాంకుని శ్రీకాకుళం జిల్లా నుంచి గ్రామాలకు ఎందుకు జ్యూరిస్డిక్షన్ పెంచారని show cause notice యిచ్చారు. జిల్లాకు ఒక సెంట్రల్ బ్యాంకి ఉండాలనే దృష్టి అయితే రాజమండ్రి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకిలో వెస్టుగోదావరి, ఖమ్మం జిల్లాలలో చాలా గ్రామాలున్నాయి. కృష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకిలో వెస్టు గోదావరికి చెందిన గ్రామాలున్నాయి. ఆ కోఆపరేటివ్ సొసైటీలకు show cause notice యివ్వకుండా కేవలం విజయనగరం సొసైటీకి ఎందుకు యివ్వవలసివచ్చింది, discriminate ఎందుకు చేయవలసివచ్చిందో అర్థం కావడం లేదు. జిల్లాకు ఒకటి ఉండాలంటే అన్నింటికి ఆ సూత్రాన్ని వర్తింపచేయాలని విజయనగరం కోఆపరేటివు సొసైటీకి జారీ చేసిన show cause notice ఉపసంహరణ చేసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— శ్రీ జి. సి. వెంకన్నగారు.

శ్రీ జి. సి. వెంకన్న :— ఇప్పుడు అయిదు నిముషాలు మాత్రమే ఉన్నది, అధ్యక్షా. ఆ వ్యవధి నాకు చాలదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇప్పుడు కొంతసేపు మాట్లాడండి. మిగిలినది రేపు కంటిన్యూ చేయవచ్చును.

శ్రీ జి. సి. వెంకన్న :— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని సంప్రీతితో సమర్థించడానికి వీలులేనందుకు విచారం తెలుపుతున్నాను. అయితే శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగారి కాలంలో గోదావరి రైల్వే-కం-రోడ్డు బ్రిడ్జి సాధించిన విషయంలోనూ, స్టీల్ ప్లాంట్ విశాఖపట్నంలో స్థాపించడానికి ఆంగ్లో-అమెరికన్ నిపుణులద్వారా సిఫార్సు చేయించే విషయంలోనూ చాల సంతోషం. అయితే మనకు స్టీలుప్లాంటు వచ్చేసిందని ఉబ్బి తబ్బిబ్బులు పడకుండా చాల జాగ్రత్తగా ప్రయత్నం చేసి వచ్చేవరకు గట్టిగా ప్రయత్నించి సాధించాలి. అసెంబ్లీలోకూడా రాయలసీమ సభ్యులే కాకుండా తదితర సభ్యులుకూడా క్షామప్రాంతాల గురించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం క్షామం వస్తూనేఉంది. అయితే క్షామం ఎప్పుడు పోతుందనేది ఎవరికీ అర్థంకాకుండా పోయింది. 17 సంవత్సరాల పరిపాలనలో మూడవ ప్రణాళిక అంతం కావస్తోంది. ప్రణాళిక చదివితే బ్రహ్మాండముగా అన్ని రంగాలలో అభివృద్ధి అయినట్లు కనిపిస్తుంది. ప్రణాళికవల్ల మంచి రిజల్ట్సు వచ్చాయా ? ఏమి పెరిగింది అని చూస్తే ప్రజల ఆర్థిక సంక్షోభం పెరిగింది. ప్రజల జీవితావసర వస్తువుల ధరలు, ధాన్యం ధరలు విపరీతంగా పెరిగాయి. Black market పెరిగింది. లంచగొండితనం పెరిగింది. అవినీతి పెరిగింది. దౌర్జన్యం, దోపిడి పెరుగుతూ వచ్చాయి. 17 సంవత్సరాల పరిపాలనలో పెరిగింది ఏమిటంటే, కరువు. ఆంధ్రరాష్ట్రంలో కరువును శాశ్వతంగా నివారణ చేయడానికి పథకం ఉన్నదా అంటే బడ్జెటు సమావేశంలో ముఖ్యమంత్రిగారు ప్రశ్నోత్తరాల సందర్భంలో ఈ స్టేటులోగాని సెంట్రల్ గవర్నమెంటువద్దగాని శాశ్వత కరువు నివారణ పథకం తయారుచేయడానికి ప్రయత్నం చేయలేదు, అటువంటిది లేదని చెప్పారు. అయితే కరువును శాశ్వతంగా నివారణ కావాలని అనుకోకపోతే ప్రణాళికలవల్ల ప్రయోజనం లేదు. మహాలనోబిస్ కమిటీవారు ప్రణాళికలవల్ల లాభంలేదని చెబుతూవచ్చారు. జనాభాలో నూటికి 5 మందిగా ఉన్న capitalists లాభపడుతున్నట్లు తెలుస్తున్నది, కాబట్టి ప్రణాళికయొక్క ప్రయోజనం ఆచరణలో implementation లో కనిపించకపోతే ఏమీ లాభంలేదు. కరువు కాటకాలకు గురియైన రాయలసీమ, నెల్లూరులో కొన్ని paris, గుంటూరుజిల్లా, శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లాలు, తెలంగాణాలో కొన్ని ప్రాంతాలు కరువుకు గురి అవుతున్నాయి. కనీసం ఆంధ్రప్రభుత్వం యిప్పుడైనా కన్నుతెరచి శాశ్వత కరువు నివారణకు 250 కోట్ల పథకంకోసం నిపుణుల సంఘం ఏర్పాటు చేయించి ఆ ప్రణాళిక రూపొందించి స్టేటుగవర్నమెంటు రికమెండు చేసి సెంట్రల్ గవర్నమెంటుతో పర్మిషనుతెచ్చి దానికి కావలసిన డబ్బు కేటాయింపు సాధించుకుని అమలుపరచడానికి ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను. అధ్యక్షా, మనకు పబ్లికువర్క్సు డిపార్టుమెంటు ఏమి చెబుతున్నారు ? 31.5 అంగుళాలు, 800 మిల్లిమీటర్లు వర్షం కురిస్తేగాని పంటలు పండవని చెబుతున్నారు. ఆ విధముగా మన జిల్లాలు చూస్తే అన్నింటికంటె రాయలసీమ జిల్లాలలో అనంతపురం జిల్లా చాలా worst గా ఉంది. 42 సంవత్సరంనుంచి 62 సంవత్సరంవరకు పబ్లికువర్క్సు డిపార్టుమెంటు చెప్పినట్లు 31.5" వర్షాలు రాని సంవత్సరాలు ఏవి అని అనంతపురం జిల్లాలో తాలూకావైస్‌గా చెబుతున్నాను. అనంతపురం తాలూకాలో 21 సం

వత్సరాలకుగాను 19 సంవత్సరాలు వర్షం తగ్గింది. Average ఎంత తగ్గిందిఅంటే 10.33 అంగుళాలు. రెండు సంవత్సరాలు మాత్రం సరియైన వర్షాలు పడ్డాయి. తాడ్పత్రిలో 21 సంవత్సరాలకు 19 సంవత్సరాలు తగ్గింది. 13.4 అంగుళాలు average rainfall. ధర్మవరంలో 21 సంవత్సరాలకు గాను 19 సంవత్సరాలు తగ్గింది. కళ్యాణదుర్గంలో 21 సంవత్సరాలకు 20 సంవత్సరాలు తగ్గింది. Average rainfall 10.33 అంగుళాలు తగ్గింది. రాయదుర్గంలో—

*Mr. Deputy Speaker:*—The House now stands adjourned to 8–30 A.M.tomorrow.

The House then adjourned till Half-past-Eight of the Clock on Tuesday, the 3rd August, 1965.